
రామదాసు

ఇది

రామనారాయణకవిచే

రచియింపఁబడినది.



ప్రకాశకుఁడు:

కురుకూరి సుబ్బారావు

బుక్ సెల్లర్ అండ్ పబ్లిషర్,

భీమవోలు, (పశ్చిమ గోదావరిజిల్లా.)

ప్రథమముద్రణ 2000 ప్రతులు.

కాకినాడ:

స్కేప్ అండ్ కో., ముద్రాశాలలో

టి. సుబ్బారాయసోదరులచే ముద్రింపఁబడినది.

1927.



వెల రు **1-0-0.**

ఆంధ్రనాటకములు

పేరు	రూ	అ	పేరు	రూ	అ
[illegible]నాటకము [illegible]	1	4	గయోపాఖ్యానము [illegible]	0	8
కృష్ణలీల బళ్ళారి [illegible]	1	8	ప్రసన్నయాదవము డిటో	0	8
[illegible] బళ్ళారిది డిటో	1	8	పారిజాతాపహరణము	0	8
కన్యాశుల్కము గు॥అ॥	1	0	[illegible] డిటో	0	8
[illegible]	1	4	పార్వతీపరిణయము డిటో	0	8
[illegible]	1	0	స్వప్నవాసవదత్త డిటో	0	6
[illegible]	1	0	పాండవ జననము [illegible]	0	10
[illegible]	1	0	పాండవప్రవాసము డిటో	0	12
రాణాప్రతాపసింగ్ డిటో	1	0	పాండవోద్యోగము డిటో	0	12
భక్త రామదాసు [illegible]	1	0	పాండవ విజయము డిటో	0	12
రామదాసు బళ్ళారి డి॥గో॥	1	0	పాండవాశ్వమేధము డిటో	0	12
రామదాసు రా॥వా॥	1	0	అహల్యా [illegible]	0	12
చింతామణి [illegible]	1	2	ద్రౌపదీ వస్త్రాపహరణము	1	0
చింతామణి [illegible]	1	0	సంపూర్ణ రామాయణము [illegible]	1	4
చింతామణి రా॥నా॥	1	0	సంపూర్ణ మహాభారతము బళ్ళారి	1	4
వైరాగ్యచింతామణి [illegible]	1	0	సంపూర్ణ భాగవతము [illegible]	1	4
[illegible]	1	0	మహాభారతము [illegible]	1	4
రాధాకృష్ణ డిటో	0	10	సంగీతకృష్ణలీల డిటో	1	0
[illegible]	1	2	అర్జునప్రతిజ్ఞ [illegible]	0	12
[illegible]			భీమప్రతిజ్ఞ [illegible]	0	12
సత్యహరిశ్చంద్రీయము [illegible]	1	2	భీష్మప్రతిజ్ఞ [illegible]	0	12
బుద్ధిమతీవిలాసము డిటో	1	0	[illegible] డిటో	0	12
ఉత్తరరాఘవము డిటో	1	4	[illegible] డిటో	0	8
[illegible]	0	14	భక్త[illegible] [illegible]	1	0
మహానంద [illegible]	1	0	పాదుకాపట్టాభిషేకము [illegible]	0	12
[illegible]	0	12	[illegible]	0	10
[illegible]	1	0	[illegible] డిటో	1	0
శకుంతల [illegible]	1	0	[illegible] భా I	1	0
శకుంతల [illegible]	1	0	డిటో భా II	0	12
[illegible]నాటకము [illegible]	0	12	డిటో భా III	0	8
శ్రీరామపట్టాభిషేకము [illegible]	1	0	[illegible]	0	8

వెలయువారు:— కురుకూరి సుబ్బారావు,

బుక్ సెల్లరు అండ్ పబ్లిషర్, భీమడోలు, పశ్చిమగోదావరిజిల్లా.

శ్రీ

రామదాసు.

[illegible]

[illegible]

రామనారాయణకవులచే

రచింపఁబడినది.

ప్రకాశకుఁడు:

కురుకూరి సుబ్బారావు

బుక్‌సెల్లర్ అండ్ పబ్లిషర్,

భీమడోలు, (పశ్చిమగోదావరిజిల్లా.

రెండవకూర్పు 2000 ప్రతులు

కాకినాడ:

కె. సుబ్బారాయసోదరులచే స్కేప్ అండు కో., లో

ముద్రితము.

1927

[వెల 1-0-0

పీఠిక.

భద్రాచలరామదాసుచరిత్రము ననేక గ్రంథకర్తలు నాటకరూపమున రచించిరి. కాని యీ నాటకమునందలి విశేష మేమనిన; భద్రాచలమునకే జనించి భద్రాచలమే వాసస్థానముగాఁగల శ్రీయుత సోమరాజు రామానుజరావుపంతులుగారీనాటకమును పరిష్కరించి తానీషా రామదాసుల పూర్వజన్మవృత్తాంతములు గలరంగమును, రామదాసునకు శ్రీరామచంద్రుఁడు పురుషాకారమున దర్శనమిచ్చిన రంగమును వ్రాసియిచ్చి తుదకు తాము రచించిన కీర్తనలం జేర్చి నాటకమునకు వన్నె దెచ్చిరి. గుణాగుణవిమర్శనము పాఠకులకు వదలివేయుచున్నాము.

ప్రకాశకుఁడు.



ఇందలి పాత్రలు

ఇన్ని పాత్రములున్నను 12 మందితో ప్రదర్శింపవచ్చును.

పురుషులు.

గోపన్న — అను నామాంతరముగల రామదాసు.

తానీషా — గోలకొండ నవాబు.

అక్కన్న, మాదన్న } తానీషాగారి బ్రాహ్మణమంత్రులు. గోపన్న మేనమామలు.

కబీరు — ఒక సుప్రసిద్ధ భాగవతుడు.

శివానందుడు — కబీరు పూర్వజన్మము.

కేవలుడు — గోపన్న పూర్వజన్మము.

శంకరుడు.

ఒక వృద్ధబ్రాహ్మణుడు — (విష్ణువు)

రాముడు, లక్ష్మణుడు } [illegible]

గోపాలరావు, మాధవరావు } గోపన్న బాల్యమిత్రులు.

సోమరాజులు, నికీసులు } [illegible]

ముకుందరావు — తహశీల్ శిరస్తా.

భద్రరెడ్డి, బాపినీడు } రెడ్లు.

పరమానందుడు — గోపన్న [illegible]

యాకూబ్, హుస్సేన్, జాఫర్ } తానీషా భటులు.

భటుడు — [illegible] భటుడు.

హాస్యకీలు — రామదాసును బాధించినవారు.

స్త్రీలు

సీతాదేవి — శ్రీరాముని సతి.

కమల — గోపన్నగారి భార్య.

తానీషా భార్య.



శ్రీ

రామదాసు



ప్రథమాంకము.

పూర్వరంగము.

ప్రవేశము:— సహ్యాద్రియందొక శివాలయము

ప్రవేశము:— [శివానందుఁ డను మహర్షియు ప్రక్కన దేవలుఁ డను శిష్యుఁడు]

(శివానందుఁడు శివపూజ చేయుచుండ శిష్యుఁడు నివేదన మమర్చుచుండును)

శివా— నాయకి— త్రిశ్రగతి.

హరహర గంగాధర । పురహర భవహర హర శంభో। హ।
గిరినిలయా పరమేశ్వర । గిరిజార్ధాంగానుషంగ। హ।
నిను ననేక హాయనములు। మౌనమున మననము చేసితి।
ఘనముగ బూజించితి ని । కరుణ గలుగదా శశిధర। హ।

శంకరా! భక్తవశంకరా! సమస్తభువనశుభంకరా! దుష్టదానవానీకభయంకర! ఎన్నిదినము లింక నీపూజలు గావింతును! ఎంతని వేడుకొందును! నీహృదయంబు ద్రవింపఁ జేయ నాకేది మార్గము? అగ్నిమధ్యమున, జలమధ్యమున; వాయుభక్షకుం

దగ్గ కాలంబు గడుపుచు హృదయపీఠమున భక్తిసూత్రములచే
నిన్ను బంధించి—స్మరించి, పూజించి, ధ్యానించి, పాదంబు
లంబడి,—జాలిగనుర వేడి పాడి కొనియాడినను శిలామయుం
డవై చలింపకున్నావే :

సీ. ధనము లిమ్మని నిన్నడిగి వేడుకొనన్న
వాదిమహిమకుం దగుగా నీవు
కంఠాభరణములం గాంక్షింతునన్నం గా
లాహిడే నీ సువర్ణాభరణము
నన్ను చల్లనిచూపునం జూతు వనుకొన్న
దగ్గంబు జేయ నేర్తింబు నిది
నిలువ నాకించుక నిడ నిచ్చెదవన్న
కలికితన్మయానంబు కాపురంబు
ఏమికోరెదనని దాంగి తిన్ని నాథ్యి
శంకరా ! కోర నట్టిసౌఖ్యములు నిన్ను
వలచినాండను నీపాదపద్మసేవ!
వేగం గాన్పింపవే! నాకు విశ్వనాథ !

ఓ యాశ్రితవత్సల! నీవు భక్తులలభ్యుండ వని మునులు వేమాఱు విను
టంక వాలకించి నిజమని నమ్మి నీపాదసేవ కాంక్షించి పూజిం
చితి ! నీమదిని రంజింపంగోరి యిప్పటి కొకటివినా సహస్ర
ఘటంబుల క్షీరాభిషేకం బొనరించితిని. నేం డాఘటం బొక్క
టియు నీవు దర్శనం బిచ్చెదవని యానందంబున నభిషేకింతు.
ఇంక నీ క్షీరరూపం బగు నీశిలాంగంబును బూజింపలేను.
నీ నిజరూపంబు నభిషేకింపం దలంచితి. దేవా ! తీవ్రంబగు
భక్తి నీయందు నాహృదయంబున లగ్నంబుం జేసి ఘోరతపం
బాచరింతును—రక్షించెదవా ! నీవు భగవంతుండవు. కాదేని
నీవు కేవల మృషాభిమానంబున మునులుసృష్టించినవనిర్మాణ

శాంభవి— నీ భక్తవాత్సల్యంబు నేఁడు ప్రదర్శింతుము.
నేనిదె ధ్యానసమాధిం దవిలెద (లోపమునం దుండును)

దేవ—అయ్యారే! ఈమహాత్ముఁడగు శివానందమహర్షి యెట్టితపం బుగావించినాఁడు! శివబ్రహ్మం బీయన కింకనుఁ బ్రసన్నుండు గాఁడయ్యెనే? నేఁటితో సహస్రఘటాభిషేకంబు పూర్తినం గును. ఈయన ధ్యానసమాధినుండి లేచునప్పటికి భగవన్నివే దనమును సిద్ధపఱచెదను

[విష్ణుమూర్తి కుష్ఠురోగుఁ డగువృద్ధుని రూపముఁ బ్రవేశించును]
(అనుబంధము 1)

వృద్ధు—(కంపితస్వరముతో) అయ్యా! ఎవరు వారు? మహాత్ములవలె నున్నవారు. ఒక్కకబళ మన్నము నిడి నాప్రాణములు నిలుప వేఁడుచున్నాను.

దేవ—ఓయీ! ఇది శివాలయము. ఇది ధర్మసత్రముగాదు. ఇంకొక చోటికిఁ బొమ్ము.

వృద్ధు—అయ్యో! దిగుల వృద్ధుఁడగదా! ఆకలిచే మూఁడునాళ్ళ నుండియు బడలియున్నాను. ప్రాణములు శోషిల్లుచున్నవి.

దేవ—ఓవృద్ధబ్రాహ్మణుఁడా! అట్లయిన కొంచెము తాళుము— భగవన్నివేదన మొనరించి నిన్ను సత్కరించెదను.

వృద్ధు—అయ్యయ్యో! ఈలోపల నాప్రాణములు పోవునట్లున్నవే!

దేవ—ఇక నేనేమిచేయుదును. భగవంతునికన్న నీ వధికమా యేమి?

వృద్ధు—నాయనా! కడుపార నాకొక్కముద్దఁ బెట్టిన భగవంతుఁడు సంతసించును గదా?

దేవ—నీ వున్మత్తునివలె నున్నావే!—భగవన్నివేదనము కాలేదనిన మరల మాటాడవేమి? ఇన్నిదినము లన్నము లేక బ్రదికిన వాఁడ వింతలో చచ్చెదవా?

వృద్ధు—(క్రిందఁబడి) అయ్యయ్యో! నాకు శోష వొడముచున్నది నాప్రాణము లిఁక నిలుచునట్లు లేదు. ఓ బ్రాహ్మణుఁడా! రాత్రి దన్నమైన ముందుంచుకొని, ఆకలిచేఁ బ్రాణములు విడువ సిద్ధముగ నున్న బ్రాహ్మణునకుఁ బిడికెడన్న మిడక, నూరక కాలయాపనము చేయుచుంటివా? శివార్చనము చేయుచుఁ బెద్దఋషివలె నున్నావే! నీ కింతమాత్రమైన జ్ఞానము నీశ్వరుఁడు ప్రసాదింపకపోయెనా? అయ్యయ్యో! క్రొటియాకుల మంటవలె నాగర్భగోళము నాఁకలికార్చిచ్చయి మంట బెట్టుచున్నది! ఈశ్వరా! కమగోభియగు నీపాయనికడ నన్ను బాలుపరచి—కంటి కింపగు కడివెడన్నము నెదుటనుంచియు, నన్నాఁకలిలోఁ జంపనెంచితివా! అయ్యో! నీకుఁ గను పున్న ముంచును. నా యాకలిఁ దీర్పుము. నాకింతయన్నముఁ బెట్టుము. అబ్బబ్బ! క్షుద్బాధ—క్షుద్బాధ—ఉస్! ఏమి చేయుదును. నాప్రాణములు పోవుచున్నవి.

జీవ—(తనలో) అయ్యయ్యో! ఏమిది? నిష్కారణముగ బ్రాహ్మణుఁడు ప్రాణములు విడుచుచున్నాఁడే! ఈశ్వరనివేదనంబు గాక నేనెట్లేతని కాహార మీయనేర్తును? ఓ పాఱుఁడా! నీవు నన్ను కారణముగ నిందించుచున్నావు.

గీ. ఈమహాక్షితి నానందు డీశ్వరునకు
సేవఁజేసి కైవల్యంబుఁ జెందఁగోర
నాతఁ గలిగిన ఘోరకోపాగ్నికీల
లందు మనకుద్ధఱము భస్మమాదుమయ్యా.

కావున నీశ్వరనివేదనం బగునంతదనుక నీవు శాంతింపుము; భగవత్ప్రసాదంబు లభింపఁగలదు.

వృద్ధు—(కోపముతో) ఓరి దుష్టుఁడా! ఏమంటివిరా! నీ యాశ్వర

నివేదనంబగు నంతదనుక నే నాఁగవలయునా! ఈలోన నే
ఇచ్చిన నాశివమునోట నీయన్నంబుఁ గూర నెంచితివా! నీజ్ఞాన
మేల కాల్పవా! నాకడుపుమంట నీమాటలచేఁ జల్లారునా?
ఛీ! నిన్నుఁ బ్రార్థించుటకన్న మౌర్ఖ్యము వేఱులేదు. నేనే
నాయాకలి జల్లార్చుకొందును. నాప్రాణములు పోవు నవస్థ
వచ్చినప్పుడింకను నీయానతికై వేచియుందునా?

(అనుబంధము ౩)

బలవంతముగ భుజింపఁబోవును.)

దేవ—ఆ! ఆ! ఓరి కృతఘ్న బ్రాహ్మణాధమా! భగవద్దూషణంబు
పల్కిన నోర్చితిఁగాక, నీ యత్యాచారమును సైరింతునా! ఆ
ప్రసాదమును ముట్టితివా చచ్చెదవు.

వృద్ధ—పో! పో! ఆఁకలితో నున్నప్పు డన్నము తినినఁ జచ్చెదనా!
ఎంత వెఱ్ఱివాఁడవు. (తినుచుండును)

దేవ—(కోపముతో)

ఉ. పాపపుబుద్ధి నోరిఖలుఁడా! ధన మేశ్వరదత్త దేవసే
నా పరతంత్రమైన యుపహారమునందు దురాశ నంది, నా
పాపరిభావలాడి యశనంబు కళంకము సేయుచున్నము
కొట్టెసి సుప్రహారములకుం గురిగా నొనరింపఁ జేసెదన్.

(బెత్తమునఁ గొట్టుచున్నాఁడు.)

వృద్ధు—(బాధనొంది) హా! దుష్టా! దురాత్మా! నన్నిట్లు ప్రహరించి
తివిరా పాపీ! సాధువులం దీశ్వరుఁ డుండునని యెఱుంగనిమంద
మతీ! నన్ను బ్రహరించినందుల కీజన్మమునఁ గాకున్నను పైజ
న్మమునైన నీ వీశిక్ష ననుభవింపకపోవుదువా? నాక్రోధ
మిన్నింతటితో విడుచునా! నాశరీరమునందలి దద్దులు నీశరీరమునఁ
దోఁప నేనఱచిన ట్లనుభవింపకపోవుదువా?

ఉ. సాధులదారిఁ గానక నసాధుగతిం జపాలకప్రమత్తకో
పాధికవృత్తిఁ గూటికొఱకైనను గాటికిఁ జేరనైన, ఘో
ద్వ్యాధితునిం బ్రహారముల పాలొనరించితివే దురాత్మ! నా
బాధ భవిష్యజన్మమునఁ బాయక నిన్నలయించుఁ గావుతన్.

(నిష్క్రమించును.)

దేవ—(తెల్లబోయి) హా! హా! ఏమి యీదురాలాపములు! నాకి
వణము తెట్టిశాపవాక్యముల నాలకించినవి! కటకటా! నాకెట్టి
దుర్గతులు కలుగనున్నవో కదా! ఆమహాత్ముఁ డెవ్వఁడో న
న్నరిష్టచేయ నేతెంచిన పరమేశ్వరుఁడై యుండును. వేగంబుగ
నరిగి యాతనిం బ్రసన్నునిఁ జేసికొని మరలఁగొని తెచ్చెదఁగాక.

(నిష్క్రమించును.)

శివా—(కన్నులు తెఱచి) హరహరా! నీకింకనుఁ గృపరాలేదా!

ఉ. ఎంతతపంబుఁ జేసితి ఫలించితిఁ బూవులపూజచేసి నా
స్వాంతమునందు భక్తి ననిశంబు నిలుపుఁ జేసినాను నీ
వెంతయు భక్తవత్సలుఁడ వీశుఁడవే యనుకొంటిఁ గాని నీ
వింతశిలామయుండ వని యే నెఱుఁగన్; గను మోసపోయితిన్

ఎన్నిదినంబు లెంతవాఁగలిన్నై దురాపనంది నిరాశఁ జెందితిని! ఛీ! నీవా
భగవంతుఁడవు! నీవు భగవంతుఁడవే యైన నాయాశలు
వీసరఁజెందునా! ప్రయత్నము భగ్నమగునా! నాపూజలు
వ్యాజములగునా? నాభక్తి దురుక్తియగునా? ఈశ్వరుఁడు లేఁడు
లేఁడు. ఇది సిద్ధాంతము.

గీ. శవమునకు వందనంబులు సలిపినట్లు
శిలను శివుఁ డంచు దిగులఁ బూజించినాఁడ
ఈశ్వరుఁ డొకండు లేఁడు మహీతలమున
వెకలులై భక్తులగువారు వెఱ్ఱివారు.

శిలలు-విగ్రహములు-దేవాలయములు-జపములు-తపములు-పూజలు
పునస్కారములు—అన్నియు నసంబద్ధములు. జగద్వంచకులచే
నివి నిర్మింపఁబడియె. దేవుఁడు లేఁడు—దయ్యము లేఁడు—ఓరీ!
ఈశ్వరా! నీవుమాయావులచే కల్పితమైన పాపపూరిత
వ్యక్తివి! కానిచో-నిన్ను నాకన్నఁ గొలిచి సేవించినవాఁ
డెవ్వఁడు? నాభక్తి వశముగాని నీవు దేవుఁడవై నిజముగ
నున్నను నాకు నీలెక్కయేమి?

సీ. అతిభక్తి పారవశ్యమున నీపై దండ
కములు పాడిన మది గఱఁగదయ్యొ
శ్రీయఁజెంది వివిధపుష్పములు గడించి నిన్
బూజింప నవియెల్ల బుగ్గియయ్యొ
క్షీరాభిషేకంబు చేసి సేవించిన
బూదిసి దన్నిటివోలె నయ్యొ
మహితోపహార సమర్పణంబున నైన
నీదర్శనంబు గాన్పింపదయ్యొ

గీ. సాంబుఁడవు గావు నిర్వాకదాంబికుఁడవు
బంధుఁడవు గావురా పాపసంభవుఁడవు
ఈశ్వరుఁడ వీవుగావు భూతేశ్వరుఁడవు
శంకరుండవు గావు నాశంకరుఁడవు.

ఛీ! ఇంక నిన్నుఁ దలంపఁగూడదు. నీతోడ నాకేమిపని?

[దేవలుఁడు ప్రవేశించును.]

దేవ—(తనలో) కటకటా!

గీ. తనకు నుపహారములను సిద్ధంబుసేయ
నను బరీక్షింప నేతెంచినాఁ డతండు

కరుణజూచిన జగదీశుఁ గాంచలేక
బాధనల్పితి నాబుద్ధి పాడుగాను.

గురునితో మనవిఁజేసెదను. (దగ్గరకుఁ బోయి) మహాత్మా! శివానంద మునీంద్రా! ఎంతయూ మోసము పుట్టినది. నేను భగవదపచారంబు నల్పి పాపం బొడిగట్టుకొంటిని.

శివా—దేవలా! నీకింకను భగవంతునియెడ భక్తి వదలలేదా? ఏఁ నీకేమైనది?

దేవ—అయ్యా! ఏమని మనవి చేయుదును! నేనీశ్వరునివేదనంబునకై నేఁ డీయుపహారంబులను సిద్ధము చేయుచున్నంతలో క్షుద్బాధచే నలసిన వృద్ధవిప్రాకారంబున పరమేశ్వరుఁ డిగివచ్చె; నే నాతనిం బ్రార్థించి పాక నివేదిత పవిత్రాన్నంబున నగునని గ్రహించి యదృశ్యుఁడయ్యె.

శివా—(నవ్వి) వెఱ్ఱివాఁడా! ఇదియా నీచింతకు హేతువు? బాలు-నిపరమేశ్వర భ్రమ నాపైఁగొట్టి నాపెదవి చేసితివి! కొట్టుట తోఁ బోనిచ్చితివా? తల దిమ్ముగ వలసియుండెను.

దేవ—(తెల్లబోయి) మహాత్మా! ఏమిది? విపరీతముగ సెలవిచ్చితిరి.

శివా—విపరీతమేమి? పరమేశ్వరుండనువాఁ డొకండు గలఁడని నీవింకను వెఱ్ఱిభ్రాంతిఁ బెట్టుకొనియుంటివా? ఈశ్వరుఁ డెందును లేఁడు.

శా. ఏమీ? కన్పడఁడేమి కన్నులకు నాయాహారముం గొన్న వాఁ
డేఁడీ యెంత దాఁగెనో? భక్తులకుఁ గాఁడే వాఁడు ప్రత్యక్షముల్
లేఁడా కల్పితపూరుషుండు మొఱలాలింపంగ రక్షింపఁడే
యేడాగోడవు రాతిబొమ్మకయి కాదే! వెఱ్ఱిమం జెందితిన్.

ఈయుపహారంబు నాపైకై సిద్ధము చేసితివా! ఛీ, ఛీ! నాకన్నులకిది కలుషపదార్థంబుగఁ గన్పించుచున్నది. (కాలితోఁ దన్నును.)

దేవ—అయ్యయ్యో! ఏమిది మహాత్మా! మిగుల నపచారంబునల్పు చున్నారు. ఇం కొక్క ఘటంబు క్షీరంబుతో నభిషేకించిన నాదేవుఁడు ప్రసన్నుఁడగును గదా? ఎందుల కింతొందఱపాటు.

శివా—ఏమీ! ఇంకను తొందఱపాటనుచుంటివా?

సీ. ఉదకభాగముల మోసి యుపవాసములు చేసి
 చిక్కంది నేను నిన్ మెప్పించలేదె?
కందమూలంబులు దీపశిఖంబు గావించి
 భీమగావ్రతము గావించలేదె?
ధృతినహోరాత్రంబు లిన్నాల్ల రాత్రి
 చేతులారంగఁ బూజ సేయలేదె?
బలవంతమునఁ గొంత మొఱగురాచిన జగ
 దీశా! యటుమను నుతింపలేదె?

గీ. ఎన్ని ఘోరంబుఁ జేసితి నిన్ని సేవ
లిట్టి జపములకైనాను నేఁడు
నాకు గాన్పించక ప్రయుద్దిఁ బోయిన వే
వేదియున్నాఁడ నీ కిది వెట్టిగాక.

ఈఘటంబుతోఁ గూడ నభిషేకింపఁ గేనేల? నీవి సలింగముపైఁ బగులఁగొట్టి నాదారి నేను జూచుకొందును.

[ఆ ఘటంబును శివలింగముపైఁ బగులఁగొట్ట లింగము బ్రద్దలై శంకరుఁడు ప్రత్యక్షమగును.]

శంక—ఓరిమూఢా! శివానంద! తాలిమితేని మరణాంతకాని వగు నిన్నుఁ బరీక్షింపఁదలంచిన నేనే యపార్థ్యుఁడను!—ఇంక నీ కిజన్మంబున ముక్తి దొరకదు. ఈపాపంబునకై నీవు మ్లేచ్ఛజన్మము గాంతువుగాక!— నీశిష్యుండగు దేవలుండును నిన్నుఁ

పరీక్షింప వచ్చిన శ్రీమహావిష్ణువు నెఱుంగలేక పరిహరించెదరు. అందులకై పునర్జన్మంబునఁ దీవ్రంబుగ పరిహరింప బడఁగలదు.

శివా—(విభ్రాంతినంది) అకటకటా! ఎంతమూఢుండనై పరమేశ్వరు నెఱుంగలేకపోయితిని ! (చేతులు జోడించి)

దండకము.

ఓ దేవదేవా ! మహాదేవ ! కైలాసవాసా !—యజాండాధీశా !—సమస్తారినాశా ! భవద్దివ్యమాహాత్మ్యము న్నీమహాత్మత్వవిజ్ఞానముం బొందఁగా నెంతవాఁడం గృపాపూర్ణ భావంబునన్ గాచి రక్షింపుమా ! నిన్ను హాయుండ దీనుండ నజ్ఞాన ఘోరాంధకారంబునం గన్ను గానంగలేకిట్లు దూషించి నాశంబు నేఁగంటి నివంటి యీశుం దధీశుండు నావంటి పాపాత్ము దోషంబులన్ సైచి కాపాడఁగా నెవ్వార దె యయానాథ ! పాపాత్ముఁడన్ గోప్తుఁడన్, దుష్టుఁ డంగష్టుఁ డన్నను, నాయందునం డిందుమూఢత్వముం గాచి నిరాకరముం జూచినా వింక నే ధన్యుఁడైతిన్ మహాత్మా! దయం గావరమ్మా! భవచ్ఛాపముం గాచి కారుణ్యముం జూచి రక్షింపుమయ్యా! సురహ్రీదినియుత్తమాంగా యమూర్ధామలాంగా !—యహాంగా! శుభాంగా ! నమస్తే నమస్తేనమః దేవ—దేవా ! కృపాభావా!.—

గీ. ఇంతవఱకును జన్మ లనేకములుగఁ
గాంచి యిఁకముందు నాకిట్లు గలుగదంచు
సంతసించిన నిది యిట్లు సంభవించె
నెట్టులో మమ్ముల ననుగ్రహింపు మయ్య.

శంక—శివానంద దేవులులారా! మహాభక్తుల రగుమీకుఁ గల్గిన యీ ప్రాప్తికి నాకు మిగుల విచారముగ నున్నది. భావిజన్మంబు మీకుఁ దప్పనేరదు. అప్పుడు మీకు భగవత్కటాక్షముగలు

గును. శివానందుఁడే తానీపాగను, దేవలుఁడు గోపన్న యను రామదాసుగను జన్మింతురు. ఇంక మీ రరుగుఁడు.

(శంకరుఁడు తిరోహితుఁడగును.)

(తెర వ్రాలును.)

రంగము.

(కొండపల్లియందు రామభజనమందిరసమీపమున, గోపాలదాసు, మాధవశర్మ ప్రవేశించుచున్నారు.)

గోపా—మిత్రమా! మా గోపన్న భక్తి నానాటికి హెచ్చుచున్నది. లోకమంతయు రామమయము యని భావించుచు సర్వమును మఱచియున్నాఁడు. ఈ భక్తి యాతనిని సంసారకార్యములను గూడ మఱపించుచున్నది.

మాధ—గోవిందశాస్త్రీ! అద్వితీయమైన శ్రీరామచింతనామృత పానంబున నానందమందు పరమభక్తులకు సంసారచింత యేల?

తే. గీ. పాపభీకరారణ్యదావానలంబు
భయదసంసారవారాశిభవ్యనౌక
రమ్యమైనట్టి రామమూర్తిం దలంచు
చాటఁడే నేఁడు గోపన్న సఖుఁడ! మనకు.

ఈతనిభక్తి చూడఁగా గ్రంథములయందు మనము చదివిన ప్రహ్లాదుని కంటె మించియున్నది.

గోపా—ఏమో! నీ వట్లు చెప్పుచుంటివిగాని నాకు మాత్ర మీతనిభక్తి యందంత విశ్వాసములేదు, ఏమందువా? ఇప్పు డీతనికి భక్తి యేల? ఇట్టిభక్తుఁడు వివాహము చేసికొననేల? ఈతని తాత తండ్రులు హైదరాబాదుసంస్థానమున గౌరవమైనపదవుల యందుండి మిగుల ఖ్యాతిగడించిరికదా? ఈతఁడుగూడ నట్టి

దానికై యేల ప్రయత్నింపఁడు. ఒకవేళ పూర్వు లార్జించిన ధనమున్నదికదా యని పలుకుదువేమో—అగుఁగాక! ఏదియేని యున్న సౌభాగ్యమునకై యాతఁడు ప్రయత్నించినచో గోల్కొండయందు గాకుందునా? చూడు వీరలని మేనమామలగు నక్కన్న మాదన్నలు. తానీషాకు ముఖ్యమంత్రులై యెట్టిసంపదలతోఁ దూఁగుచున్నారో! ఈమధ్య నేనొకసారి గోల్కొండ కేగినప్పుడు వారి వైభవముఁజూచి యద్భుతమందినాను. ఆహా! ఏమిభాగ్యము! ఏమి యేనుఁగులు! ఏమిగుఱ్ఱములు! వారిమందిరములం దెందఱుకవిభటులు! విద్యావంతుఁడగు మన గోపన్నకూడ వారిప్రాపును బొంది యేదియైన నున్నతోద్యోగముఁ జూచుకొనరాదా!

రాధ—వెఱ్ఱివాఁడా!

మ. తురగస్యందనమత్తసామజభటస్త్రీమాదివిన్యాసంబరా
భరణామూల్యసువస్తుసంచయముపై భ్రాంతుల్ దలంపన్ రఘు
శ్వరపాదాంబుజచింతనాకరమహాభాగ్యప్రభాశ్రీకరం
పరచే నెప్పుడు పుణ్యశాలికిఁ దృణప్రాయంబు గాదే సఖా.

గోపా—నీకుఁగూడ గోపన్నస్పర్శ తగిలినది. సంసారమునందు నీకుఁగూడ విరక్తి పుట్టునుగాఁబోలు!

రాధ—గోపన్న కిప్పుడు సంసారముపై విరక్తి యున్నదా?

గోపా—ఇప్పుడు లేదు. ఈవెఱ్ఱిభక్తి యిట్లే మనంబునఁ గట్టిగ నాటుకొన్నచో నట్లే యగును. కాకున్నచో రాముఁడు భగవంతుఁడని నమ్మి యాతఁ డిట్టిభక్తిని బూనినాఁడు. సామాన్యమానవుఁడగునాతఁడు నారాయణుండని యెట్లు స్థిరపఱుపఁగలము.

గోపన్న—(తొందరగాఁ బ్రవేశించి) గోపాలశాస్త్రీ! ఏమంటివి

శ్రీరాముఁ డాదినారాయణుఁ డగుట యెట్లనియా? ఇంతకు
ని వీయజ్ఞానమును విడువలేదా కదా!

సీ. హరుని కోదండంబు నవలీలగాఁ ద్రుంచి
యవనిజఁ బెండ్లాడినందువలన
క్షాత్రకాంతారంబు ఖండించుభూసురు
నాజిలో నోడించినందువలన
ఖరదూషణాదిరక్కసుల నొక్కండె శౌ
ర్యమును బేర్చి దున్మాడినందువలన
బలశాలియైనట్టి వాలిని నొకకోల
నద్భుతంబుగఁ ద్రుంచినందువలన

తే. గీ. నబ్ధిపై సేతు నిర్మించినందువలన
నసురవైరి రావణుఁ గూల్చినందువలన
నాదినారాయణస్వామి యగుటఁ దెలిసె
రమ్యగుణమూర్తి శ్రీరఘురామమూర్తి.

అమ్మహాత్ముని ప్రభావము మనవంటి యల్పజ్ఞానమనస్కు లెఱుంగఁ
జాలరు. కావున నీచిత్తమునను్న శంకలఁ బాఱఁదోలి, భగవం
తుఁడు; శరణాగతత్రాణబిరుదాంకితుఁడు; భక్తజనసంరక్షణ
దీక్షాబద్ధకంకణుఁడు—అగు; ఆశ్రీరాముని మనసార మన
మందఱమును గలిసి యొకసారి కీర్తింతము. (ఎదుటఁజూచి).
అదిగో! భజనపరులగు మన సంగడికాండ్రు వచ్చుచున్నారు.

[కొందఱు బాలకులు వత్తురు.]

గోవ—

నాదనామక్రియ—చాపుతాళము.

శ్రీరామనామం మఱువాం మఱువాం।
సిద్ధము యమునకు వెఱువాం వెఱువాం॥ శ్రీ॥

గోవిందునివేళ గొలుతాం గొలుతాం ।
దేవునిగుణములు దలుతాం ఎలుతాం॥ శ్రీ॥
విష్ణుకథలు చెవుల విందాం విందాం।
వేరేకథలు చెవుల మూందాం మూందాం॥ శ్రీ॥
రామాదాసులుమాకు సారాం సారాం ।
కామాదాసులుమాకు దూరాం దూరాం ॥ శ్రీ॥
నారాయణుని మేము నమ్మాం నమ్మాం ।
నరుల నికను మేమునమ్మాం నమ్మాం॥ శ్రీ॥
మాధవనామము మరువాం మరువాం ।
మరియము బాధకు వెఱవాం వెఱవాం ॥ శ్రీ॥
అవనిజపతిసేవ మానాం మానాం ।
మఱియొకజోలంటే మానాం మానాం ॥ శ్రీ॥
భద్రగిరీశుని కందాం కందాం ।
భద్రముతో మన ముందా నుందా । శ్రీ॥

(అందఱును గలిసి పాడినపిమ్మట)

గోవ—శ్రీమద్రమారమణ గోవిందోహరి (అందఱునునట్లేయందురు.)

[కబీరు ప్రవేశము.]

కబీ—(తనలో) ఆహా! ఈప్రదేశమున శ్రీరామనామామృతము ప్రవహించుచున్నదే. (ఎదుటఁజూచి) ఇదుగో! వీరందఱును శ్రీరామభజన సేయుచున్నారు. నేనుగూడ వీరితోడ నీయానందమును బొందెదను.

నవరోజు—ఆటతాళము.

భజరేమానసరామం। భజ। భజరేజగదభిరామం। భజ।
కరధృత శరకోదండమ్ । కరితుండాయత భుజదండమ్। భజ।
దాశరథే నరసింహం। భజ। దాశరథేనురసింహం। భజ।

కౌసల్యా జనుభాగ్యం। భజ। మైథిల్యాలోచనసౌభాగ్యం।భ।
అవనతజలజభవేంద్రం। అగణిత గుణగణసాంద్రం। భజ।
మాయామానవదేహం। మునిమానస రుచికరగేహం। భజ।
రూపమదనశత కోటిం-నతభూపమదనశతకోటిం। భజ।
శ్యామజలధరశ్యామం। సాంబశివాశ్రిత నామం॥ భజ।

(గోపన్న మొదలగువారిని నమస్కరించుచున్నాఁడు.)

గోప—(కబీరునిఁ జూచి) ఆహా! ఈమహానీయుఁ డెవ్వరో కదా? ఈతనితేజ మద్వితీయమై యున్నది. ఆకారముఁజూడఁ దురుష్కునివలె నున్నాఁడు రామనామచింతనగానంబున మహాప్రదకుంబుల కరిడింకాహ్లాదంబు గొలిపినాఁడు. ఇట్టిమహాత్ముఁడు మ్లేచ్ఛుఁ డైననేమి!

గోపా—ఈత డెవరో మ్లేచ్ఛుఁడుగా నున్నాఁడు. (కబీరునిఁ జూచి) ఎవరయ్యా స్వామీ! నీవు?

కబీరు—నాయనా! శ్రీరామభజనానందపరులకుఁ గులముతో నేమి పనియున్నది?

గోపా—అదియంతా యిప్పుడెందుకు? నీ వెవ్వరవో చెప్పుము. నిన్ను చూచిన నా కనుమానముగ నున్నది.

కబీ—ఏమని యనుమానముగ నున్నది?

గోపా—మ్లేచ్ఛుఁడవని.

కబీ—నిజమునే కనిపెట్టినారు. ఇఁక సందియ మేమున్నది.

గోపా—అనుకొన్నమాట నిజమే! కొంపతీసినావు. తురకవు నీవు. బ్రాహ్మణులము మేము. ఏదోకొంచెం రామస్మరణ చేసికొనుచుండఁగా నిక్కడకుఁ జేరినావే. చాలుచాలు; దూరముగనుండుము.

గోప—మిత్రమా! గోపాలశాస్త్రీ! మహాత్ములతో నిట్టి యనవసరప్రసంగ మేల చేసెదవు.

చ. అతఁడు తురుష్కుఁ డైయగును నైనను నేమి గొంత; జాతి
పతిని మనంబునన్ నిలిపి భక్తిమెయిన్ భజియించు వీనినిన్
మతివిదళింపుమయ్య యొకమాన్యునిగా; నటుగాకయున్న నీ
గతిఁ దనరారునే! యిది జగన్నుతతేజము జాను మానునన్.

గోపా—గోపన్నా! నీవిప్పుడును గాషాయగుడ్డలు కట్టుకొని గడ్డము పెంచుకొనినవారు వచ్చినప్పుడెల్ల దిక్కే దలంచుచుందువు. (కబీరును జూచి) సాహెబు సన్యాసిగారూ! దయచేయండి. మీరు మా సమీపమునకు వచ్చుటచే స్నానముగూడ చేయవలసివచ్చినది.

కబీ—నాయనా! నేను తురుష్కుఁడను; నీవు బ్రాహ్మణుఁడవు. నేను రామభజనసేయుట కర్హుఁడనుగానా! నీవపూనిన యీ మడివే షపుభక్తియందు ముక్తియున్నదనియేనా నీయభిప్రాయము?

శా. ఆశేషాచలవాసు గొల్చినను విద్యాబుద్ధులన్ జెప్పినన్
గాశీసేతుగయాప్రయాగముల నుత్కంఠామతిం జేరినన్
రాశీభూతకళాత్మమైన పరమార్థజ్ఞానము లేనిచో
నీశుం డెట్టులొసంగు మోక్షమును నీయాభక్తికిన్ భూసురా.

నన్నుఁ దురుష్కుఁడని తిరస్కరించితివి. మీపురాణములనెప్పుడయినఁ జదివితివా?

సీ. రవివంశజులగురుండు వసిష్ఠునిరమణి
ప్రాదుర్భవించిన వంశ మేది?
రామాయణంబును వ్రాసి యశంబును
గొన్న వాల్మీకి యేకులమువాఁడు?
భారతామ్నాయంబు వ్రాసిన యాపరా
శరుని కుమారుని జన్మమేది?
జీవహింసనొనర్చి జీవించుచుండు ధ
ర్మవ్యాధునికులంబు మంచిదగునా?

తే. ౧. కులములోఁ జనియేమి, నిర్మలమగు భక్తిఁ
బూని హరిఁ గొల్చువారికిఁ బుడమియందుఁ
బరమవిజ్ఞానముండని వాఁడ వగుటఁ
బలుకఁజాలితి వీభంగి శాస్త్రమెంచ.

నీవిట్లు పలికితివని నే నాగ్రహించువాఁడను గాను. కాని నీకు జ్ఞానము లేకపోయెఁ గదా యనిమాత్రము చింతపడుచున్నాను. మానవుఁడు ముందు తనయింద్రియములను జయించుకొనవలయును. నేను నీ వను భేదమును విడిచి, యహంకారరహితుఁడై, నిష్కల్మషహృదయుఁడై విరాజిల్లువాఁడే ధన్యుఁడు. ఇదియుంగాక సజ్జనసహవాసము చేత జ్ఞానమును, జ్ఞానముచేత వైరాగ్యమును, వైరాగ్యముచేత ముక్తియుఁ గలుగును. అంతియేకాని, చిత్తము నిర్మలము గాకుండఁ బిలిచిరికదా యని బలవంతముచేత వచ్చి భజనసేయుచుండినంతమాత్రమున నీవు ధన్యుఁడవుగావు.

యోధ—(తనలో) తురుష్కుఁడైనను, వీనివాక్యములు నాకద్భుతము గొలుపుచున్నవి. తెగఁ జదివిన వాఁడుగఁ గదలున్నట్లీతఁడు పురాణములలో విషయములు చెప్పుచున్నాఁడు. వీనిమాటలకు గోపాలశాస్త్రి మరల జవాబు చెప్పక తలవంచుకొన్నాఁడు.

గోప—(తనలో) ఈమహానుభావుఁడు రామసేవాధురంధరుఁడుగాఁ గన్పట్టుచున్నాఁడు. నిర్మలమైన భక్తిచే, భూరివైరాగ్యముచే, శ్రీరామదేవుని నితనిహృదయమందు గట్టిగ బంధించి విరాజిల్లుచుండిన మహాపురుషుఁడని, యీతనిముఖంబున నున్న తేజమే చాటుచున్నది. శ్రీరామచంద్రమూర్తి, నామూఢభక్తికి సంతసించి, యీమహాత్మునిచే నన్నుఁ గృతార్థుని జేయించఁదలఁచి యిట్లు పంపించెనని తలంచెదను. నే నభక్తాగ్రేసరుని శరణుఁ

వాండెవఁడఁగాక. (కబీరునుజూచి ప్రకాశముగా) మహాత్మా! మీ
చరణారవిందములకు నమస్కరించుచున్నాను.

(నమస్కరించును)

కబీ—(గోపన్నను జూచి) తండ్రీ! నీవును నేనును నమస్కరింపవల
సినదా రామునకే; మనల రక్షించువాఁడాతఁడే. నాయనా! నీ
పేరెవ్వరో యడుగవచ్చునా?

గోప—గోపన్న యందురు. దేవా! తమునివాస మెచ్చట?

కబీ—

చ. నిలచినచోట నిల్వకను నిరము ద్రావినచోటఁ ద్రావకన్
బలుస్థలముల్ చరించుచును భావమునందున రామచంద్రునిన్
నిలిపి భజించువారలకు నిక్కముగా నివసించుచుంటి, స్వ
స్థల మొకఁడుండునే జగతి ధన్యచరిత్రుఁడ నీ వెఱుంగవే.

నన్నుఁ గబీరందురు. నేను కులమునకు మ్లేచ్ఛుఁడనే.

గోప—(కబీరుని పాదములపైఁబడి) మహాత్మా! నీవు సామాన్యభక్తుఁ
డవు గావు. భగవత్స్వరూపుఁడవు. నాపాలిటికి గురుండవు.
అజ్ఞానవార్ధియందు మునింగియున్న నన్నుద్ధరింపుము.

కబీ—(తనలో) ఇతఁడు మహాజ్ఞాని. శ్రీరామమంత్రోపదేశమందు
టకుఁ దగినవాఁడు. (ప్రకాశముగా) గోపన్నా! శ్రీరాముని
యందు నీకున్న భక్తికి సంతసించినాను. జగంబున శ్రీరాముని
మించినదైవము లేదు. రాముఁడే విష్ణుమూర్తి. శతసహస్రా
స్కరోజ్జ్వలమును, విద్యుల్లతాకావదాతవివిధోద్యద్వైజయంతీ
యుతమును, వేధఃపురందరప్రముఖదేవాగ్రేసరోపాసితమును
చంద్రసూర్యనక్షత్ర సంకట కరప్రాసాద సౌధహర్మ్య
ప్రాజంబును, శతకోటి దినకర ప్రతికోటి మందలోక తేజతేజస్స
మార్జితమును, సకలదిగ్విరత సేవావ్యూహ సమూహ మణి

ఘృణిజాలీ కాంబరతలమును, నశ్రాంతశోకమోహతృట్పిపా
సాజరామృత్యువర్జితప్రాణిగణమును నగు వైకుంఠపురంబున
నెలకొనియుండి సర్వజగంబులఁ బరిపాలించు శ్రీమన్నారాయ
ణుఁడే రామునిగా భావింపుము. ఆశ్రీరాముని ప్రభావంబు
వర్ణించుట కాపద్మగర్భాదులకైన శక్యము కాదు. అతఁడే
ముక్తిసంధాయకుఁడు. అతఁడే సంసారరత్నాకరోత్తారకతార
కుఁడు, సర్వవేదములును, సర్వశాస్త్రములును, సర్వయాగము
లును, సర్వయోగములును, సర్వధర్మములును, సర్వకర్మము
లును, సర్వతంత్రములును, సర్వమంత్రములును—నాతఁడే.
కంబువిశ్వంభరాంభోజభూరాపద్యుత్పన్నుఁడై పొల్చు సమ్మహాను
భావుని, నాత్మయందు నిలిపి సేవింపఁజాలక, వారణాసీ
హరిద్వార మాయా గయా ద్వారకాది పుణ్యక్షేత్రములను,
జాహ్నవీ సింధు గోదావరీశోణ నర్మదాకృష్ణవేణీ ప్రముఖదివ్య
స్రవంతులను, భగవంతుఁ డున్నాఁడని కేవల భ్రాంతిని యజ్ఞా
నాంధకారమున మునిఁగికొందఱు చరింతురు. పూర్వాపరాలో
చనజ్ఞులైనకొందఱు శ్రీరామదివ్యకథాజాల కల్లోలడోలాను
కూలాయమానాత్ములై, యంతఃపరితాపంబులం దొలి లోకోత్త
రామూల్యకైవల్యలక్ష్మీవివాహోత్సవోత్సాహముం గాంతురు.
(ఇంచుక యూరకుండి) గోదన్నా! ఇటురమ్ము. [నీకొకరహస్య
మెఱిగించెదను.

గోద—స్వామీ! ఆజ్ఞ (నమస్కరించును)

కబీ—పరమభక్తుఁడ వగునీకు రామతారకమంత్రము నుపదేశించు
చున్నాను. వినుము.

శ్లో॥ శ్రీరామరామ రామేతి రమే రామే మనోరమే
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే.

గోప — (శ్లోకమును మరలఁజదివి) ఆహా! గురువర్యా! నీకటాక్షమున నేను ధన్యుఁడనైతిని. నాయజ్ఞానాంధకారమునకుదివాకరుఁడవై రామమంత్ర ముపదేశించితివి. మహాత్మా! ఈరామనామ మహిమకు సాటి మఱియొకటి లేదుకదా!

శ్లో॥ జయతు జయతు మంత్రం జన్మసాఫల్య మంత్రం
జననమరణభేద క్లేశవిచ్ఛేద మంత్రం
సకల నియమమంత్రం సర్వశాస్త్రైక మంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతి మంత్రం.

శ్లో॥ నిఖిల నిగమమంత్రం నిత్యతత్త్వాఖ్య మంత్రం
భవకులహరమంత్రం భూమిజాప్రాణమంత్రం
పవనజనుతమంత్రం పార్వతీమోక్షమంత్రం
పశుపతి నిజమంత్రం పాతుమాం రామమంత్రం

శ్లో॥ ప్రణవనిలయమంత్రం ప్రాణనిర్వాణ మంత్రం
ప్రకృతిపురుషమంత్రం బ్రహ్మరుద్రేంద్రమంత్రం
ప్రకటదురిత రాగ ద్వేషవిధ్వాంశమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రం॥

శ్లో॥ సంసారసాగర భయాపహ విశ్వమంత్రం
సాక్షాన్ముముక్షు జనసేవిత సిద్ధమంత్రం
సారంగహస్తముఖహస్తనివాస మంత్రం
కైవల్యమంత్ర మనిశం భజ రామమంత్రం॥

కబీ — గోపన్నా! ఇప్పుడు నేనుపదేశించిన మంత్రమును నీవు నిరంతరముఁ బఠించుచుండుము. ఈతారకమంత్రమే సకలసుఖంబుల నొడఁగూర్చి మోక్ష సాధారోహణమునకు సోపానము. మఱి యొకమాట. నీవు గోల్కొండ కరిగి తానీషాను దర్శింపుము. కొలఁదిదినములలో నీ కున్నతోద్యోగము లభించును. దానం

చేసి, శ్రీరామభక్తి నీకు హెచ్చుటయే గాక, నీయశోడిండిమము దేశమెల్లెడల మ్రోగును! ఇక నే నేగ వచ్చెదను. నీకు శుభం బగుం గాక.

రామ—స్వామీ! అవశ్యావశ్యము మీచరణసందర్శన భాగ్యము నాకు లభింపఁ జేయ ప్రార్థించుచున్నాను.

కబీ—అట్లే యగుంగాక. జయ్ సీతారాం. (నిష్క్రమించును)

రామ—(సంతోషముతో)

ధన్యాసి—ఆదితాళము.

తారకమంత్రము కోరిక దొరికెను-ధన్యుఁడనైతిని-ఓరన్న
మీరిన కాలుని దూతల పాలిటి-మృత్యువు యని నమ్మక యున్న । తా ।
మచ్చికతో నితరాంతరంబుల-వాయువులోఁ బడఁ బోకన్న
హెచ్చుగ నూటయెనిమిది తిరుపతులు - తెలసి తిరుగఁబని లేదన్న
ముచ్చటగా నాపుణ్యనదులలో - మునుఁగుట పనియేమిటికన్న
వచ్చెడి పర్వపుదినములలో-సుకృత-ఫలపంటయు మానకయున్న
ఎన్ని జన్మములనుంచి చూచినను-ఏకో నారాయణుఁడన్న
అన్ని రూపులై యున్న పరమాత్ముని-పరమాత్మునికథ విన్న
ఎన్ని జన్మములఁ జేసిన పాపము-లీజన్మముతో విడునన్న
అన్నిటికిని కడసారిజన్మము - నర్యంబికి పుట్టుటనున్న । తా ।

... ...

మాధ—(గోరన్నను సమీపించి) ఏమిగోరన్నా! ఆమహనీయుఁడు నీ కేదియో రహస్యము నుపదేశించి పోయినాఁడే.

గోర—ఏమున్నది! జగమంతా రామమయమని; ఇంతకంటెఁ, గావలసిన దేమికలదు. మిత్రులారా! ఆశ్రీరామనామప్రభావము వర్ణింప సహస్రజిహ్వలు కలిగిన ఫణీంద్రునికైనను దరముకాదు. ఈ శరీరము లస్థిరములని తలంచి శ్రీరామనామస్మరణము చిత్తమునందు స్థిరముగనుండునట్లు చేసికొనుఁడు. అయ్యది సమస్తపాప

ములను బోఁగొట్టును. మానవులను కామక్రోధలోభమోహాంధ
కారములయందు మునుఁగనీయదు. కాని దీనియొక్క విషయము
మాత్రమున్నది. నిశ్చలమైన భక్తి చిత్తమునఁ బదిలపఱచు
కొనుట మిగుల కష్టము.

ఉ. శ్రద్ధయుఁ గాల్మియుం దమము శౌచము నింద్రియనిగ్రహంబు వి
శుద్ధియు భక్తియుం దనము సూనృతవాక్పరిపాలనత్వమున్
బుద్ధికి భూషణంబులుగఁ బూనవలెన్ సతతంబు దేవతా
సిద్ధమునీంద్రపూజ్యుఁడగు శ్రీరఘురాముని పాదసేవకున్.

కావున ముందుగ వీనికై ప్రయత్నించి,

చ. వనజభవాదిదేవగణవందితుఁ డాహరి యాతఁ డత్పదా
ర్చనమునకంటెఁ గాన నితరంబగుకృత్య మతిశ్రీ లోకపా
ధనమటియయుండుఁ గాన; వితతంబగు భక్తిని వానిఁ గొల్చినన్
ఘనమతి వాఁ డిచ్చును, నగణ్యతరం బగుమోక్షలక్ష్మినిన్.

గోపా—మిత్రమా! గోపన్నా! ఇంతవఱకును నీభక్తిని జూచి నేనది
యొకవిధముగఁ దలఁచితిని. నీవు మహానీయుఁడవను సంగతి
నేఁడు బోధపడినది నాచిత్తమును మార్చుకొంటిని. నియమూల్య
మగు నుపదేశమున నేను రామసేవకుఁడ నయ్యెదను. నన్ను
దయఁజూడుము.

మాధ—నేఁటినుండి మన మేమయినను సరే. అసత్య మాడఁగూడదు.
క్రోధమోహములను వర్జింతము. సాక్షాత్ శ్రీమన్నారాయ
ణుఁడగు శ్రీరామచంద్రదేవుని హృదయమునఁ బాదుకొల్పి
సద్భక్తిని బూజింతము.

గోప—మిత్రులారా! మన మింక గృహములకరుగుదము. రండు.

(నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.



శ్రీ

రామదాసు.

ద్వితీయాంకము.

రంగము:— [గోల్కొండ- సభామందిరమున, తానీషాయు అక్కన్న, మాదన్నలును ప్రవేశించుచున్నారు.]

తానీ— అక్కన్నగారూ! (అనుబంధము 3.)

మ. ధరణీభారము నిర్వహించువరికిఁ దాత్మీయోన్నత సందర్భ
గరుణాయత్తమనంబులన్ నరయుచుం గాపాడుటల్ మాని, ని
ష్కరుణన్ రాజ్యమదాంధవృత్తిఁ బ్రజలం గారింపఁగాఁ జెల్లద
క్కరణిం జేసిన ధర్మహానియుఁ దిరస్కారంబు గాకుండునే

అక్క— పాదుషాగారూ! మీరు చెప్పినమాట సత్యమే. కాని, యిప్పు డట్టిప్రసంగ మేలవచ్చినది?

తానీ— ఏమున్నది.

సీ. ధర్మజాండాది భూవరులు ప్రతిష్ఠింప
జిరకీర్తి నందినసింహపీఠి
అలతురుష్కనృపతు లాజులొనర్చి కా
సింపఁగా వాలినసింహపీఠి
పరదేశరాజులు వదలనికోర్కె నా
సించియుంచిన ఘనసింహపీఠి

యఖిలభారతభూమిఁ బాళరగ మగుచు
శ్రీలచే మెచ్చినసింహపీఠి

తే.గీ. అఖిలభూతలమందున నలరుచున్న
సింహపీఠంబులను మించు సింహపీఠి
యట్టిహస్తినాపురపీఠ మకట! నేఁడు
దీనగతి నంది యుండుట తెలియరొక్కొ.

మాద — తురుష్కాగ్రగణ్యా! మీరట్లు సెలవిచ్చుచుండిరేమి? మొగల్ చక్రవర్తి యగు నౌరంగజేబుచే, సర్వవిధముల, నాఢిల్లీపుర సామ్రాజ్యలక్ష్మి యెంతయు శోభఁ బాలింపఁబడుచున్నది కదా!

తానీ — మాదన్నగారూ! ఔరంగజేబు రాజ్యపరిపాలనాదక్షుఁ డని చెప్పఁగలను. కాని యతిక్రూరుఁడు. హిందూమతద్వేషి. నేను సహజముగఁ దురుష్కుఁడనైనను, మతద్వేషము వహింపక యుండినవాఁడను గనుకచే నాతనిపరిపాలనము నాకుఁ గ్రూరముగ నున్నది. ఢిల్లీసామ్రాజ్యరమావధూటి యట్టివాని హస్తమునఁ బడవలసినది గాదు.

సీ. అది యుధిష్ఠిరుఁడు సమున్నతముగ రాజసూ
యాధ్వరంబును జేసినట్టిచోటు
అదివీరశేఖరుండైన పృథ్వీపతి
యతిధర్మమున నేలినట్టిస్థలము
అది పాదుషాహైన యక్బరు జాతీయ
భావంబు నిలిపినభవ్యభూమి
అది యీరు కా తురుష్కవంశ్యాగ్రుల మ
యాదరింపఁ బూజిత మున్న నెలవు

తే.గీ. అనుచు జనులెల్ల వినుతింప నలరినట్టి
మహితఢిల్లీపురీమణి మాన్యుల ర!
శౌర్యమే ప్రధానంబుగాఁ గాంచఁబడెను
పాదుషా చేతఁ బాలింపఁబడుచు నుండె.

ఆక్బ — మీరు నిష్కల్మషహృదయులును, ఉభయమతోద్ధారకులును నగుటచే నట్లు సెలవిచ్చుచుండిరి. కాని, సహజముగా తురుష్కచక్రవర్తులకు హిందువులఁ జూచిన ద్వేషము.

కాసి — అది పెద్దమాట. మా మహమ్మదీయులయందు మాత్రము సద్గుణ గరిష్ఠులు లేకయుండిరా? అందఱును నౌరంగజేబువలె నన్యమతస్థులను బాధించిరా? ఇట్టి పన్నులుగట్టి ప్రజలను హింసించిరా!

సీ. తనకీర్తిచంద్రికల్ దశదిశల్ గాయ జ
లాలుద్దీను పృథివి నేలలేదె?
ప్రజలసౌఖ్యంబునే భావంబునం దెంచి
తురకఫిరోజిషా పాలలేదె?
జాతియభావంబు చాటఁగాఁ జాలి యా
క్బరుమహాపాదుషా పరగలేదె?
సమదృష్టి హిందూమహమ్మదులం గని
మాలిక లింకెందఱో మెలఁగలేదె?

తే.గీ. తురకలైనను నేమి హిందువులైన
నేమి? గుణమె ప్రధానమై యొప్పఁగవలయుఁ
గాని, క్రౌర్యమూని ప్రజలఁ గాసిఁ జెందఁ
జేయు జన్మంబు గాల్పనే క్షితితలమున.

భగవంతుని ముఖముఁ జూచి నేను రాజ్యపరిపాలనము సేయుచుండినను, దురుష్టుఁడనై యున్న కారణమున నన్నుఁ గూర్చికూడ ప్రజలే

మని దెవ్వరెను చుండిరో యని సంశయమందుచు నేయుందును.

అక్క—హమహాగారూ! మీ మొదట మిమ్ముస్తుతింపరాదు గాని మీరు నిక్కముగాఁ మహమ్మకులమున బుట్టవలసినవారు కారు. మీయందెట్టిగోప్యమును వేఱుమదంచి చూపుట కెవ్వరికిని దరము కాదు.

సీ. తనభుజార్గళదర్గకాసి రణరంగ
 విజయోందిరకుఁ జారు వేణి గాఁగఁ
దనదివ్యకీర్తి దిక్కామినీమణులకుఁ
 బాటీరగంధ లేపంబు గాఁగఁ
దనయుననూన ప్రతాపంబులు శతృప్ర
 కరమునకును భయంకరము గాఁగఁ
దనదానధర్మల్ దారిద్ర్యపీడితా
 త్మకులపాలిఁటికల్ప తరువు గాఁగ

తే. గీ. మహితగోల్కొండ విమలసామ్రాజ్యలక్ష్మిఁ
 బాలనము సేయుచువాఁడు భళిర! మ్లేచ్ఛుఁ
 డయ్యుఁ, దానీమ గుణశాలియై; యటంచు
 వంతసంబందుచున్నారు జనులు భూప.

తానీ—మీరు నాకు ముఖ్యమాత్యులై యూరుట చే దీనికిఁ గారణము. (ఇంచుక యూరకుండి) అమాత్యవర్యులారా! ఆజన్మశత్రుండగు నొరంగజేబు మనగోల్కొండసామ్రాజ్యమును విధ్వంసముఁ జేయఁదలఁచియున్నాఁడనుట మీరెఱింగినవిషయమే కదా! అతఁడేసమయమున హఠాత్తుగ మనపై కెత్తివచ్చునో యని కొంకింత సందియ మందుచుందును.

అక్క—మీ రావిషయమునుగూర్చి సందియముగాని భయముగాని పొంద నవసరము లేదు. ఇట్టిదెవ్వాడై ననంభవించు నేమీయును

సంశయముచేతనే శివాజీతో మీకు సఖ్యముగూర్చితిమి. మహా
రాష్ట్రరాజ్యోద్ధారకుఁ డగువాని పేరు ఔరంగజేబు పాదుషాకు
సింహస్వప్నముగ నుండును. శివాజీ సామాన్యుఁడుగాఁడు.

సీ. ఇది ధర్మము అధర్మమిదియంచు వచియించు
విద్యామనీషియై వెలయునతఁడు
కార్యదీక్ష విడువక పనిచేసి యశంబు
నార్జించుచున్నట్టి యనఘుఁడతఁడు
పట్టిన ప్రతినకు భంగంబు రానీక
నిలిపిల్లుచుండిన వీరుఁడతఁడు
భయమెరుఁగకుండు. బల్కు నౌరంగజేబ్
పాదుషా ప్రక్కలో బల్లెమతఁడు

తే. గీ. రాజమాత్రుండె మహారాష్ట్రరాజ్యరమను
మహిని స్థాపించి మించిన మాన్యుఁడా శి
వాజి; మనకు మిత్రుండుగాఁ బరగుచుండ
భయ మదేటికి మొగలులవలన దేవ?

అది యట్లుండుఁడు. అవసరము వచ్చినేని మే మిరువురమును రణరంగ
మున కవతరించితిమేని ఔరంగజేబు సైన్యములు నిముషము
లోఁ బటాపంచలగును.

తానీ—మీయట్టి మంత్రులుండ నాకేమి కొఱంత. భవద్రక్షణమునఁ
గాదె గోల్కొండసామ్రాజ్యేందిర చలింపక యున్నది.

మాద—దేవా! మీచిత్తమునఁ బాదుకొనియున్న యచలజాతీయ
సమత్వమే మీకుఁ గీర్తిఁ దెచ్చుచున్నది.

సేవ—(ప్రవేశించి తానీషాను జూచి) సర్కార్ కు దేఖ్నాకువాస్తే
ఏక్ బామ్మన్ ఆయే (అక్కన్నమాదన్నలనుజూచి) ఆబామ్మండ్
మీకే మేనల్లుడ్ కహే బోలే మహారాజ్ !

తానీ—బయూశ్నే ఆవాకర్యుకోంగ్. బర్ఖాస్.

శివ—(నిష్క్రమించి వెంటనే గోపన్నతోఁ బ్రవేశించును)

గోప—(తానీషాను విలోకించి) పాదుషాగారికి సలాము. (అక్కన్న మాదన్నలఁజూచి) ముఖ్యమంత్రులకు నమస్కరించుచున్నాను.

తానీ—బ్రాహ్మణోత్తమా! ఆయాసనముపైఁ గూర్చుండుము.

గోప—(కూర్చుండును.)

తానీ—బ్రాహ్మణోత్తమ! భవదీయ నివాసస్థల మెద్ది? నావలన మీకుఁ గావలసిన కార్య మేమి?

గోప—దేవా! నేలకొండపల్లి మానివాసము. మా యింటిపేరు కంచెర్లవారు, గోల్కొండనవాబులకొద్ద భద్రాచలము తహసీల్దారుగనుండి విమలకీర్తి గడించిన లింగనమంత్రి నుతుఁడను, మీముఖ్యమంత్రులగు నక్కన్న మాదన్నలకు మేనల్లుఁడ; గోపన్న నామధేయుఁడ.

తానీ—(అక్కన్నమాదన్నలను జూచి) అమాత్యులారా! మీ మేనల్లుఁడగు నితనిఁగూర్చి యెప్పుడును జెప్పియుండ లేదే. ఈతఁ డిప్పు డేమిచేయుచున్నాఁడు?

అక్క—విద్యాబుద్ధులఁ గఱచి స్వగ్రామమునందే యున్నాఁడు. ఉద్యోగాభిలాషియై దేవర సందర్శనమునకు వచ్చినాఁడు.

తానీ—గోపన్నగారూ! మీకుద్యోగము కావలయునా?

గోప—పాదుషావారి చిత్తము.

సీ. న్యాయవిచారణంబందున నెవ్వాఁడు
మనుభూపతియశంబు మట్టుపఱచె
నతిధర్మవర్తనంబందున నెవ్వాఁడు
యమనందనుకీర్తి నవఘళించె

సర్వలోకావనంబందున నెవ్వాఁడు

రాధాకుమారుగర్వం బడంచె

రణరంగశౌర్యవిక్రమమున నెవ్వాఁడు

పార్థుని ఖ్యాతిని భంగపఱచె

తే. గీ. సతఁడు కాసిమ పాదుషా యనుచు జనులు

చెప్పుకొనుమాటఁ గొని సంతసించి యిట్లు

చేరినాఁడను నీకొల్వుఁ జేయఁ గోరి

కలితకారుణ్యగుణధుర్య! ఖానువర్య!

మదిష్టదైవమగు శ్రీరామచంద్రదేవుని ప్రేరణంబున నిమ్ము దర్శింప వచ్చితిని. ధర్మసంధతి నాకు సంగడీఁడై యుండ, తాము నన్నెట్టి యుద్యోగమున నియమించినను జాగరూకుఁడనై మెలంగుదునని మనవి చేసికొనుచున్నాను.

కాసీ—(తనలో) ఈతని వినయసౌశీల్యాదిగుణములు నా కెంతయు మోదమును గలుగఁ జేయుచున్నవి. (అక్కన్న మాదన్నలను జూచి) మంత్రివర్యులారా! ఈతఁడు మీకు మేనల్లుఁ డగుటం జేసియు, నితని పూర్వు లీగోల్కొండసంస్థానమునందే యుద్యోగులై యుండుటం జేసియు, మనచే నితఁడు గౌరవింపఁ బడఁ దగినవాఁడై యున్నాఁడు. కావున నితనికి తగినయుద్యోగమును నిర్ణయింపుఁడు. ధర్మసత్యగుణము లితనికి భూషణము లగుటచే నీదేశ మొకతాలూకా తహశీల్దారుపదవియందు నియోగించిన బాగుండునని నా యభిప్రాయము. అట్టిదాని కిప్పు డేదయిన నవకాశ మున్నదా?

మాద—పాదుషాగారూ! భద్రాచలము తహశీల్దారుపదవికిఁ దగినసమర్థు లెవ్వరును లేకపోవుటచేఁ బ్రస్తుత మాయుద్యోగము నచ్చటనున్న పెద్దమనుష్యుఁడే చూచుచున్నాఁడు.

తానీ—బాగున్నది, అతని తహశీల్ దారుపదవియం దీతని నియమింతుము. (గోపన్నం జూచి) గోపన్నగారూ! మిమ్ము భద్రాచలము తహశీలుదారుగా నియమించినాము. మీకు "ఖానుకుం" యారోజనసే యొసఁగబడును. మీరచ్చటికరిగి యుద్యోగమునఁ బ్రవేశించి మాయందు భక్తివిశ్వాసములుఁ గలిగి మెలంగుఁడు.

గోప—ఆజ్ఞ ననుసరించెద. (తనలో శ్రీరాము నుద్దేశించి) దేవా! రామచంద్రా! నిన్ను భక్తిమై నంతతము సేవించుభక్తుల కెట్టి యంతరాయము గలుగకుండ రక్షించుచుందువుకదా! నీ చరణదాసుఁడ నగుట నిచ్చటకుఁ బొమ్మని ప్రేరేచి యుద్యోగము నా కిప్పించిన మహానుభావుఁడవు నీవకాదె!

సీ. శ్రీరమణీమనోహర! యశేషగుణాకర! దీనలోకమం
దార! నిర్మల మనంబున, సుదంబునఁ గొల్చెడివారికెల్ల నా
ధారము నీవయై శుభము దద్దయుఁ గూర్చుచునుందుగాదె యు
య్యారె! భవన్మహామహిమ నయ్యజుఁడైన నెఱుంగనోపునే.

తానీ—(అందఱిని జూచి) మనకు వేళ యైనది. నేఁటికిఁ గొలువు చాలింతము.

(అందఱును నిష్క్రమింతురు.)

రంగము.—భద్రాచలము.

[గోపన్నగారి గృహము: పీఠియరుగుపై సోమయాజులు, దీక్షితులు ననుబ్రాహ్మణులు ప్రవేశించుచున్నారు.]

సోమ—ఆహా! దీక్షితులూ! ఏమి గోపన్నగారోయి! ఇదివఱకు మన భద్రాచలమున కనేకమంది తహశీల్ దారులు వచ్చినారు. కాని యీమహానీయునిఁ బోలినవా రెవ్వరును లేరు. అబ్బా! ఏమి

దానధర్మములు—ఏమి సంతర్పణములు—ఏమి దైవతసమా
రాధనములు—ఇట్టివి మున్ను మనదేశమునను జూచియుండ
లేదు. నాకుఁ జూడఁగా సర్కారువారు యీయనికిచ్చు జీతము
నకుఁ బదిరెట్లు ఖర్చగుచున్నది. ఇంతసొమ్మీయన కెక్కడ
నుండి వచ్చుచున్నదో కదా!

దీక్షి—గోపన్నగారి రామభక్తి వర్ణనాతీతమైనది. భగవద్భక్తులకు
గొంగురయైయున్నది.

చ. గురుజనభక్తియుఁ శమము గూర్మియు నీతియు నీతి యావని
స్ఫురణ వివేకముఁ వినయమున్ గొందలైన సమస్తసద్గుణో
త్కరము కరంబు భూషణంబుగా ధరియించి చరించునట్టి యా
ధరణిసురాగ్రగణ్యునకు దైవము దోడ్పడుచుండు నెప్పుడున్.

సోమ—నీవన్న మాట నిజమే. ఇదియంతయు శ్రీరామమూర్తి కటా
క్షము (ఇంచుక యూరకుండి) అబ్బా! భక్తాయాసము
హెచ్చగుచున్నది. ఈమహానీయుఁ డిచ్చట తహశీల్దారుగా
వచ్చినపిదప నన్నమో రామచంద్రా యను శ్రీమన్నాను లిష్ట
మృష్టాన్నసమితి నారగించుచున్నారు. మోకాలు దిగకుండ
నంగవస్త్రములఁ గట్టువారు చీనిచీనాంబరముల ధరించుచు
న్నారు. ఇట్టి పరమభక్తాగ్రగణ్యుఁడు పదివేలవర్షములు
వర్ధిల్లుఁ గాక.

దీక్షి—ఈ గోపన్నగారికి గృహిణికూడఁ దగినట్లే లభించినది. ఈయన
చేయు కార్యముల కామె యేమాత్రము నడ్డుగల్పింపక సర్వ
విధములఁ దోడ్పడుచుండును. నిజము నాతల్లి యన్నదానము
నకు మారురాణి; సరసాహులాపచాతురికి వాణి; ధర్మపదసీ
వారరాయణతకు శ్రీరామచంద్రుని రాణి; క్షమాగుణంబున
కు క్షోణి; సౌభాగ్యమునకు నంబుజపాణి; అనియుఁ జెప్పవ

చ్చును. భోజనసమయమునఁ దెవ్వరి కేమి కావలయునో న్యాయముగాఁ గనుఁగొనుచుందురు గదా!

గోపన్న—(ప్రవేశించి)

కీర్తన.

రామభజన సేయవె మనసా । శ్రీరాముని సేవింపవె
కామితంబు లెల్లదీర్చు । కల్పవృక్ష మాతఁడే ॥ రామ॥
కామక్రోధలోభమోహములను । జ్ఞానంబున మాన్పవె
శ్యామమూర్తి నీవె దిక్కటంచు । నిరతము దైవశ్రీ ॥ రా॥

(పీటలమీదనున్న బ్రాహ్మణులను జూచి) సోమయాజులుగారూ! సమారాధనయం దేమిలోపములున్నవో. భోజనసమయమున నేను కనుఁగొనలేదు. ఎట్టిలోపములున్నను పెద్దలు క్షమింపవలయును.

సోమ—సరి సరి. ఎంతమాట సెలవిచ్చితిరి. గోపన్నగారూ! మీరు మా పూర్వకృతపుణ్యవశమున యీపురమునకుఁ దహశీల్దారుగా వచ్చితిరి. మీగారి అతిథిసత్కారములు తలఁచి యిచ్చటికి వచ్చినవాటనుండియు దారిద్ర్యదేవతకు స్వస్తి చెప్పిరి. మహానుభావా! ఇట్లు మేము చెప్పుట మిమ్ముఁ బొగడుటకుఁ గాదు. ఇది సత్యము. భగవంతుఁడైన శ్రీరామచంద్రమూర్తి మీ హృదయపద్మమున వసించి సర్వదా యిట్టికార్యములఁ జేయించుఁగాక !

గోప—ఏదిచేసినను సర్వము నా భక్తరక్షణదీక్షాబద్ధకంకణుఁడగు రఘునందనుఁడే.

చ. పదయుగమున్ నిరంతరము భక్తిని నాసనకల్మషంబుఁ బో
వదలిచి విద్య నేర్పి, వివేకినిగా నొనరించు భంగి, స
మ్మోదమున రామమూర్తి పరిపూర్ణకృపన్ వరభక్తకోటి స
మ్మోదములను సున్నకంకలను మాన్పుచు నిట్టివి చేయఁజాలెడున్.

భగవంతుని యనుగ్రహము లేకయున్నచో మన మే కార్యమును
చేయఁజాలము.

దీక్షి—మీరు సత్యము వచించితిరి.

(తెరలో) హా! కుమారా!

గోప—ఏమిది? (చూచి) అయ్యో! ఏమిది!

సుశీల—(మృతుఁడైన గోపన్నగారి కుమారు నెత్తుకొని ప్రవేశించి)
అయ్యో! నాథా! ఏమి చెప్పుదును. పేడిగంజిగుంటయందుఁ
బడి మనకుఱ్ఱవాఁడు—అక్కటా! మాట రాకున్నది. ఏమి
చేయుదును—ప్రాణేశ్వరా! ఇదిగో!

గోప—హా! రామా! రామా! (మూర్ఛిల్లును.)

సోమ—దీక్షితులూ! ఇంతకుమున్నే యీబాలుఁ జూచుకొనుచు
న్నాఁడే. ఎంతలో నింత జరిగినదో చూచితివా! ఇట్టి యవస్థ
గోపన్నగారికి రావలసినదేనా?

గోప—(కుమారుని సమీపించి రాముని నుద్దేశించి) హా! రామచం
ద్రా! నాకీశోక మేల కల్పించితివి! ఇట్టి దుఃఖమునకు నేను
పాత్రుఁడనేనా! అయ్యో! నిరంతరము నీచరణారవింద సేవఁ
దప్ప యన్య మెఱుఁగనే!

సీ. నీపాదసరసిజనిర్మలసేవయే
నిఖిలభాగ్యములకు నిలయమంటి
నీకథామృతపాన నిత్యానందమే
చేకూర్చు సతతంబుఁ దెలుఁగునంటి
నీమంత్రచింతనంబే నిగమార్థ ము
టంచుఁ జిత్తమున భావించియుంటి
నీమూర్తి దర్శనంబే నన్నుఁ బావనమూ
ర్తినిగాఁగఁ గావించు త్రోవమంటి

తే. గీ. పట్టి నిదానమేదను నాకు పరట! నేఁడు
గర్భశోకము గూర్తువా కరుణ లేక
భద్రశైలనగరధామ! భవవిరామ!
రామ! జితకామ! జగదభిరామనామ!

తండ్రీ! రామచంద్రా! నిరంతరము నీచరణారవిందసేవచేఁ గాలము గడుపుచున్నందులకు నీవు నా కొసంగుఫల మిదియా! నీ మొదల నే నేమి మహాపరాధము చేసితిని. (ఇంచుక యూరకుండి పుత్రుని మృతశరీరమును తొడలపైఁ జేర్చుకొని) కుమారా! నీ కింతలోనే నూరేండ్లు నిండెనా! నీ ముద్దుముచ్చటలు జూచి యానందించు భాగ్యము నాకు నేటితోఁ దీరెనా!

శా. చుంచెల్లాడఁగ రావిరేకు గదలన్ శోద్యంబుగా ముల్లుమ
ల్లంచున్ మ్రోయఁగ గజ్జెలందియలు నాహ్లాదంబు గల్పించు నీ
చంచద్బాలమనోహరాకృతిని నేచందంబునన్ వీడి జీ
వించన్ శక్తుఁడ నౌదు నయ్య కొడుకా కన్గ్వాన్ ననుం బాసితే?

తనయా! మావంటి నిర్భాగ్యులకు నీవు దక్కుదువా! అకాలమృత్యువు నిన్ను మ్రింగునని కలనైనఁ దలఁపనైతిని. వంశవిస్తారకుఁడవై తల్లిదండ్రుల కిన్నినీళ్ళు ముక్కులు పోయుదు వను మా యాస యడుగంటినది.

సతి—హా! కొడుకా! మమ్ము విడనాడిపోతివా? నితండ్రిగారి రామసేవాపరాయణత్వమైన నిన్ను రక్షింపలేకపోయెను గదా! అయ్యో! శరత్కాలరాకాసుధాకరుని హసించు నీముఖబింబమును నే నెట్లు మఱతును. నీలంబులఁ బోలు నీకురులకు నంటం గినూనె రాచి దువ్వనెంతోమను మాయమైపోయినదా! ఏది యేని పెట్టకయున్న సమయమున నీ వేడ్చునపుడు లాలించు నా

సంతోష మెఱుఁగంటివదా! కెందమ్మిరేకుల నరదించునీకన్ను
లకుఁ గాటుక దిద్ది ముఖంబునఁ బొట్టుబెట్టి నీవాడుచుండఁగాఁ
జూచుచున్నానందము నూయుమయ్యెనా ? హా! తండ్రీ ! విద్యా
బుద్ధులు నేర్వలేదు. పెద్దవాఁడవు కాలేదు. అర్థులఁ బోషింపలేదు.
అక్కటా ! మృత్యుదేవత నిన్నింతలోనే తనపాలఁ గలుపుకొని
పోయెనా ? (అనుబంధము 4)

సోమ—(గోవన్నను భార్యను జూచి) పుణ్యాదంపతులారా ! విచారింప
వలదు.

కీర్తన పూరి—ఆది

కబీరు—

అరుగడియ జీవనమునకై నీ ! వాసింపకే యోమనసా !
అరయఁగ రెండుదినంబుల మజిలీ !
యనుకొనవే యీశరీరబంధముమనసా ! అ!
సరివరులేరు ! నీవవరికి గా !
పోకడవె వచ్చితి ! పోకడవె పోయెద !
వకరింతువు (శ్రీ)నివాసునిదే గతి ! యీనాటికి నీనాటికి మనసా!

[అని పాడుచుఁ బ్రవేశించును.]

గోవ—(కబీరును జూచి) గురువర్యా ! నమస్కారములు.

(నమస్కరించును.)

కబీ—గోవన్నా ! ఈచింత యేమి ?

గోవ—(దుఃఖముతో) గురువర్యా ! ఇదుగో! పుత్రుఁడు మృతుఁడై
నాఁడు. (పుత్రుని నుద్దేశించి) హా! కుమారా !

సుశీల—(పుత్రుని నుద్దేశించి)

చ. కొడుకులు పుట్టలే దనుచుఁ గుందుచు సౌఖ్యము సోలుచుండి యా
ద్యుదమున వనేక దేవులకుఁ బొందుగఁ బూజలునల్పు మందు న

వృద్ధతుల కీర్తనైన భగవంతుఁ డొసంగక నాదుపాలపుం
గడుపునఁ బుట్టఁజేసెఁ గొడుకా! నిను, నేమని దుఃఖ మాఁపుదున్

గోప—హా! కొడుకా!

(అనుబంధము. 5

కబీ—(గోపన్నను జూచి) గోపన్నా! ఈవిచారమేమి? నీవజ్ఞానాబ్ధిలోఁ
బడితివే! ఈమరణించిన దెవ్వరు? నీతనయుఁడా! ఆతనికినీకును
నెట్టిసంబంధము? నీ వెక్కడనుండివచ్చితివి? ఎక్కడికిఁ బోవు
దువు. బాగుగ విచారించినచో నీవిచారమును విడుతువు.

శ్లో॥ మాతా నాస్తి పితా నాస్తి । నాస్తి బంధు సహోదరః
అర్థం నాస్తి గృహం నాస్తి । తస్మాత్ జాగ్రత జాగ్రత ॥

అనుశ్లోకమును నీవు మఱచితివా!

శా. భార్యాబాంధవపుత్రమిత్రధనసంబంధంబులందుఁ మహా
దార్యం బొప్పు మమత్వమున్ విడిచి బ్రహ్మంబందుఁ గ్రీడించుచా
తుర్యం బుండిన వాఁడె మోక్షమును బొందుంగాని, యీపట్టునం
ధైర్యం బూనినవాఁడు వ్యర్థుఁడు సుమూ విజ్ఞానహీనాదులన్!

శా. గంగాస్నానము సల్పినన్ విధియాగక్రియల్ గావించినన్
సంగీతంబులు పాడినన్ సకలపుణ్యక్షేత్రయుల్ మెట్టినన్
సంగంబుల్ విడనాడకున్నయెడ మోక్షం బబ్బదన్నట్టియా
భంగుల్ పెక్కులు నీవు మున్నెఱుఁగవే వర్తింతె యజ్ఞానివై

నిరంతర శ్రీరామచరణసరసీరుహ ధ్యానాసక్తచిత్తుఁడ వగు నీ విట్లు
చింతింపఁదగునా? ఈకుమారుని నీకుఁ బ్రసాదించిన దెవ్వరు?
రాముఁడు—ఇప్పుడు నీ కెక్కకపోయిన దెవ్వరు? రాముఁడు.
కావున నమ్మహాత్మునే ప్రార్థింపుము. శోకమువలనఁ బ్రయో
జన మేమియున్నది?

ఉ. సారసనంభవుం డెవఁడు శౌరి యెవండు హరుం డెవండు బృం
దారకనాయకుం డెవఁ డనాథులకున్ గతి యెవ్వఁడో జగ
త్కారణభూతుఁ డెవ్వఁడు మొదల్ తుదిలేనిమహాత్ముఁ డెవ్వఁడో
యాతఁడ పట్టిరాముని పదాంబుజముల్ శరణంబు నందుమా.

గోప—(చింతవిడిచి) గురువర్యా! ఇంతవఱకును నజ్ఞానాబ్ధిలోఁ బడి యుంటిని. వేదవాక్యములఁ బోలు మీనుడులు నన్ను జ్ఞానస మున్నతునిగాఁ జేసినవి (భార్యం జూచి) నారీమణీ! వగవక ధైర్యం బవలంబింపుము. సమస్తము భగవదధీనమై యున్నది. మనచే సౌఖ్యనాటక మాడించినను, దుఃఖనాటక మాడించి నను—శ్రీరామచంద్రునిదే భారము. అజ్ఞానాబ్ధిలో మునిఁగి పుత్రశోకాతురుల మగుటచే నిట్లు విలపించుచుంటిమి. శ్రీరా మచంద్రమూర్తి కరుణాసాగరుఁడు, మున్ను మహనీయుఁడై రాజ్య పరిపాలనమున నొకవిప్రుని సుతుండు మరణింపఁగా, నావి ప్రుఁడు, మృతుఁడైన తనకుమారుని శవమును నెత్తుకొనిపోయి రామచంద్రుని యాస్థానమంటపమునకుం బడవైచి, రామ భద్రా! రక్షింపుమని వేఁడినంతనే బాలుని బ్రదికించిన యద్దే వదేవుఁడు, మనకుమారుని మాత్రము రక్షింపకయుండునా. ఈసమయమున మా శోకరక్షకుఁ డగు రామమూర్తియే శరణ్యు మగుఁగాక! (శ్రీరాముని నుద్దేశించి)

మ. తనయుం డిట్టి దకాలమృత్యువును బొందన్ గాంచియు శాంతతో
ఘనదుఃఖాబ్ధిని మున్గినాఁడను వివేకజ్ఞానశూన్యుండనై
నను రక్షింపఁగ నీకు దెమ్ము కరుణన్ నాగోడు నాలించుచున్
వనజాతప్రియుఖాదిదేవవినుతా! భద్రాద్రిరామప్రభో.

శా. శ్రీరామా! రిపుభీమ! కల్పితబుధక్షేమా! ఘనశ్యామ! శృం
గారాకారవిధూతకామ! నయసంగ్రామా! యశోధామ! స
త్కారుణ్యామృతసీమ! దీనుఁడ నన్నుఁ గాపాడరావే భవ
త్కారుణ్యంబున భద్రశైలపుర సీతారామచంద్రప్రభో!

శా. దారాపత్యధనాదిసంపదలు తథ్యంబంచు భావించి సం
సారాంభోధి మునింగి యీఁకరణి తీరంబైన సౌఖ్యంబు, నే
దారిం గాంచకయుంటి; ఓప్రభు యింక నీదాసుండ మమ్మేల స
త్కారుణ్యాకర; భద్రశైలపురసీతారామచంద్రప్రభూ!

(అంత గోకన్నగారికుమారుఁడు నిద్రనుండి లేచినవిధమున లేచును.)

సుశీల—(సంతోషముతో కుమారునెత్తుకొని) రామచంద్రదేవునకు
మాయందుఁ బరిపూర్ణానుగ్రహము వచ్చినది.

గోప—(శ్రీరాముని నుద్దేశించి) రామచంద్రా! నీమహిమ యద్భుత
మైనది.

సీ. జగమను నాటకస్థలమందు సకలజీ
వులమనెడు బొమ్మలుగఁ జేసి
గారడీవానిలె కనుఁగట్టి యాడింపు
చుండెద వొకచో సుఖముఁ గూర్తు
వింకొకచో దుఃఖ మెంతయో గల్పింతు
వింకొకచో రెండు నేకరీతి
నుంచు విధమునఁ బోతు వొకచోట నిట్టిదుః
ఖముఁ గూర్చి యట్టి సౌఖ్యంబు నిచ్చి

తే, గీ. భళిర! నవ్వింపుచుందువు భారతీశ
సోదరహరాదులైన నిన్నుఁ దెలియఁగంగ

ద్వితీయాంకము.

జాల కేనెంతవాఁడను జలజమిత్ర
వంశపావన ! శ్రీరామ! భవవిరామ !

దేవా ! ఈదాసునియందు నీవు సంపూర్ణమైన కరుణవహించి మృతుం డైనసుతుని బ్రదికించి మాకు గర్భశోకము లేకుండ రక్షించితివి. (కబీరునుజూచి) గురువరా! పుత్రవియోగమున నజ్ఞానాబ్ధిలోఁ గూలి పరితపించుచున్న సమయమున నిద్యోదకు విచ్చేసి నాయందుఁ గరుణాంతరంగుఁడవై యజ్ఞానమును బాపి చిత్తమును శ్రీరామ చింతనముపై నిలుపునట్లు గావించి, యయ్యాదిదేవుని కృపకుఁ బాత్రునిగఁ జేసి మృతుండైనకుమారుని బ్రదికించితివి. మహాత్మా! నీయుపకారము నేనెన్నిజన్మము లెత్తుచుండినను మఱవను.

కబీ.—గోపన్నా! ఇందు నేనొనర్చిన దేమియులేదు. రక్షించుటకును, శిక్షించుటకును శ్రీరామమూర్తియే కర్త. ఆతఁడు నీయందుఁ గరుణవహించినాఁడు. నీ నిశ్చలభక్తికి సంతసించి మృతుఁడైనకుమారుని మరల నొసంగినాఁడు. శ్రీరామానుగ్రహమునకుఁ బాత్రుఁడవైన నీవు నేటినుండి "రామదాస" ను పేరఁ బరగుదువుగాక !

గోప.—(సతిఁజూచి) రమణీ ! స్వామియనుగ్రహమున మనకు దుఃఖము లేకుండఁ బోయినది. ఇఁక నీవు కుమారునిఁ దోడ్కొని లోనికేగుము. నేనును మా గురుమూర్తులును దేవాలయమున కేగివత్తుము (అచ్చటనున్న బ్రాహ్మణులఁ జూచి) సోమయాజులుగారూ ! వీరు కబీరుగారు. మాగురువులు. రామసేవకులు. విజ్ఞానసంపన్నులు, వీరితో నేను శ్రీరామాలయమున కేగి వచ్చెదను. సెలవిచ్చెదరా ?

శా. శ్రీరామన్న గారూ!

కబీ—అట్లగాను. రామదాసని పిలువుఁడు.


సోమ—రామదాసుగారూ! నేఁడు మిమ్ము మా శ్రీరామభక్తియు, గురువర్యుల యోగకుశలంబును గాపాడినవి. గోపన్నయు నవా దంపతు లిరువురు మహాపుణ్యమును జేసికొని యున్నారు.


గోవ—(కబీరునకు—రి) గురువర్యా! దయసేయుఁడు.

దీక్షి—మేము కూడ స్వామిసందర్శనమునకు మీతో నరుదెంతుము.

(అందఱు నిష్క్రమింతురు.)

ద్వితీయాంకము





శ్రీ

రామదాసు.

తృతీయాంకము.

రంగము. రామదాసుగారి మందిరమున కచేరీ చావడి.

[రామదాసుగారు, గుమాస్తాయగు ముకుందరావు ప్రవేశము]

రామ—ముకుందరావుగారూ! ఇంకను నేను చూడవలసిన కాగితము లేమయిన నున్నవా?

ముకుం—ఇంక నొక్కటిమాత్రమే యున్నది.

రామ—ఏమది?

ముకుం—అయ్యా! మమ్ముగూడెము కాపురస్థుఁ డగు వెంకటరెడ్డియను నతఁడు తనకున్న యొకయకరముపొలము మిగులఁ బల్లమైయుండుటచే దక్కినపొలములనుండి వచ్చిననీరంతయుఁ దనపొలములోఁ బడి మురుగెత్తిపోవుటచే బంట పాడయినకారణమున నీ సాలుకు శిస్తు నియ్యలేను. కావునఁ గటాక్షించి రద్దుచేయింపుఁ డని విన్నవించుకొనుచున్నాఁడు.

రామ—రామ రామా! సర్కారుకీయవలసిన శిస్తుమాటయటుగాక, పంట పండక పోవుటచేతను, బీదసంసారియగుటచేతను, నీసంవత్సర మాతఁడు జీవయాత్ర యెట్లు వెడలఁదీయునోగదా! ఇట్టివారి నాజగద్రక్షకుఁ డగురామచంద్రమూర్తియే రక్షింపవల

యును. (ఇంచుకయూరకుండి) ఏదీ! కాగితము కిస్తు రద్దుచేయు దలైనదని వ్రాసెదను. (కాగితము పుచ్చుకొని వ్రాసి మరల నిచ్చి) గ్రామాధికారియగు భద్రారెడ్డికి, పౌరముఖ్యులను దోడ్కొనిరమ్మని వార్త బంపితిని. అతఁ డింకను రాలేదేమీ!

ముకుం—(ఎదుటఁజూచి అదుగో! అతఁడును, బాపినీడును వచ్చుచున్నారు.

[భద్రారెడ్డి, బాపినీడు ప్రవేశింతురు]

భద్రి }
బాపి } దండాలండి.

రామ—భద్రారెడ్డీ! వచ్చితివా! ఇదిగో! బాపినీడునుగూడఁ దోడ్కొనివచ్చితివే. అటుకూర్చుండుఁడు.

(ఇరువురును కూర్చుందురు.)

రామ—నే నిచ్చటకుఁ దహసీలుదారుగా వచ్చినప్పటినుండియు నాయందు మీరు మిగుల భక్తి బూని చరించుచుండుటయేగాక, నే నొనర్చుచున్న భగవత్కార్యములం దనేకవిధములఁ దోడ్పడుచున్నారు. నాయందు దయయుంచి కృత్తిగ్రామములో రైతులు రెండు మూడు సంవత్సరములనుంచి సర్కారున కీయవలసిన పాగశిస్తులన్నియు నిచ్చివేసి, పాకుపాగారు నన్నుఁ గొనియాడు నట్లు చేసినారు

భద్రి—స్వామీ! మీరు తండ్రులు. మేము బిడ్డలము. అల్లాటప్పుడు మీకు మాటొస్తే మాకటీ, మీకు గూటొస్తే ఒకటేనా? ఇంత్రానికి మీరిక్కడికొచ్చాకాకే ఇగాయితీస్తు అంతవసూలయింది. బాబూ! ఇదియంతా తమమంచితనంచేత, తమరుచేసే సత్కార్యాలచేత తండ్రీ! ఇస్యేండ్లకి మీరె మాకు తాసిల్ దారుగా వుండండి.

కాపి—బాబూ! మీ రొచ్చినతరువాత యెంతమంది బీదబ్రాహ్మలు కడుపునిండా కూడుతింటున్నారు. బ్రాహ్మలన్నమాటేమిటి. కూలిల్లో వ్యవసాయంలేక తిండికి తిప్పలుపడే వాళ్ళకి దరిఖాస్తులమీద పొలములిచ్చి వాళ్ళను నిలబెట్టినారు. ఇంకేం కావాలి.

రామ—భద్రిరెడ్డీ! నేను మిమ్ముల నొక్క విషయమును గూర్చి మాటలాడుటకు రావించితిని. ఆకార్యమున మీరు నాకు సంపూర్తిగఁ దోడ్పడవలయును.

భద్రి—మీరు మా పాలిటికి రామమూర్తులు. మీ రేమిసెలవిస్తే అది చెయ్యడానికి మేము చేతులు కట్టుకొని నిలబడుతాము. మా విషయంలో మీ రేమీ సందేహించవద్దు.

రామ—మన గ్రామమున వెలసియున్న శ్రీరామచంద్రమూర్తివారి యాలయము మిగుల జీర్ణదశలో నున్నది. ఆయాలయప్రాంగణమున నెవ్వరును నింతవఱకుఁ గడంగకుండుట మిగుల విచారకరముగ నున్నది! మున్ను తిమ్మలదమ్మక్కయను శూద్రాంగన మాస్వామివారికిఁ దనకీర్తికొఱకుఁ బూజసేయుచు, గ్రామస్థుల సహాయమునఁ జిన్నగుడి యేర్పాటుచేసిన విషయ మెల్లరకును దెలిసియేయున్నది. అయ్యది యిప్పుడు జీర్ణదశలోనున్నది. కావున నిప్పు డాస్వామివారికి దివ్యమైన యాలయ మొకటి గర్భగృహప్రాకారమండపధ్వజస్తంభరథాదులు నిర్మాణము చేయించవలెనని నాకభిలాష కలిగినది. ఇది నాకు రామదేవుని యాజ్ఞగనే మీరు భావింపుడు. (ఇంచుక యూరకుండి) మనది నాలుగునాళ్ల బ్రదుకు. ఈ భాగ్యభోగములను మనము వచ్చినప్పుడు తీసికొనిరాలేదు. పోవునప్పుడు తీసికొనిపోము. మన శరీరమున దార్ఢ్యం బున్నప్పుడే భగవత్కైంకర్యములఁ జేసి

కృతార్థులము గావలయును. భగవంతునికంటె మనకుఁ గావల
సిన దేమున్నది ? ఆసీతాకళత్రుని కృపకు మనమందఱమును
పాత్రులము కావలసినదే.

భద్రి—బాబూ! అంతకంటెఁ గావలసినదేమున్నది దేవుని కార్యానికి
సాయం చెయ్యనివా రెవరుంటారు. ఇందుల మమ్మేమి చేయ
మన్నారు. మీ ఆజ్ఞ శ్రీరామాజ్ఞగా చేస్తాము.

రామ—మన మెల్లరు భక్తియైనను, శ్రీరామునకు దివ్యమైన యాల
యముఁ గట్టించవలెను ఈవిషయమున మీరు నాకు సంపూర్ణ
మైన సహాయము చేయవలెను

బాపి—మీ రేమియు సందేహించవద్దు. మీరు తలపెట్టిన కార్యం జయ గా
సాగుతుంది.

రామ—ఇక నేను శిల్పులను పిలిపించి, మాట్లాడి, మంచిముహూర్త
మునఁ దత్కార్యమున కుపక్రమించెదను.

భద్రి—చిత్తము. మాకు సెలవిప్పించండి వెళ్ళివస్తాము

రామ—మంచిది.

(భద్రిరెడ్డి, బాపినీడు నిష్క్రమింతురు)

రామ—ముకుందరావుగారూ ! మీరు మధ్యాహ్నము నేర్పరులగు
శిల్పులను మా గృహమునకు వచ్చునట్లు చేయవలయును, ఆలయ
నిర్మాణక్రియ యేరీతినుండవలయునో యాలోచింపవల
యును, ఈ కార్యము మనము త్వరలోనే చేసి, శ్రీరామచంద్రుని
యనుగ్రహమునకుఁ బాత్రులము కావలయును.

ముకుం—అయ్యా! నే నడుగుచుంటినని మీ రాగ్రహింపవలదు.మీరు
చెప్పిన దేవతాభవననిర్మాణకార్యము సామాన్యమైనది కాదు,
ఇందులకుఁ గావలసినద్రవ్యము మనకింతలో సమకూడునా?

రామ—ధనమువిషయమై మనము సంశయింపఁ బనిలేదు. నా కేబుద్ధి

పుట్టించిన శ్రీరామమూర్తియే యందులకుఁ గూడఁ దోడ్పడును. అదియుంగాక, యీవిషయమునఁ దాలూకా గ్రామములో నున్న జనులు నెమ్మదిగాఁ దోడ్పడకమానరు. ఈలోపుగ గత సంవత్సరములతాలూకు వసూలైనశిస్తుబకాయిలు మనయొద్ద నిలువయున్నది. ప్రస్తుతము దానిని వినియోగపఱతును. పిమ్మట భగవంతుఁడున్నాఁడు.

ముకుం.— రామదాసుగారూ! తమమాట కడ్డము చెప్పుచున్నందులకు మన్నింపఁగోరెదను.

తే. గీ. తేఁడు చూడంగ మ్లేచ్ఛుండు రేపు మీరు
ధనము వెచ్చించుమాట నతండు విన్న
నెట్టివాని మీఁ గోపఁగూర్చు నెంచువాఁడొ
సందియం బగుచున్నది డెందమందు.

మహానుభావా! సర్కారుపైకము తమరు వ్రయపఱచినచో నెట్టి యనర్థములు వచ్చునో. ఒకవేళ తమ రాసొమ్మును మరల లెక్కల కట్టువేళ కేదోటరునఁ బూర్తి చేయవచ్చునని తలంతురేమో! ఆయులకులపైక మింతత్వరలో నాలయనిర్మాణమునకై ప్రజల వలన మనకువచ్చుట కష్టమని నాయభిప్రాయము.

రామ.— ముకుందరావుగారూ! మీ రీవిషయమున సంశయముగాని భయముగాని పొందనవసరములేదు. అయ్యది సర్కారు పైకమనుటకు సందియములేదు. కాని దానిని మనము భగవంతుని గూర్చి వ్రయపఱచుచుంటిమి. శ్రీరామసేవకుఁడ నగువానికిఁ దానీషావలన భయ మావంతయుఁ గలుగదు. "తండ్రీ! శ్రీరామచంద్రా! నిన్ను నమ్మి నే నీకార్యము చేయుచున్నాను. నన్ను రక్షించు భారము నీయది" అని పరమాత్ముం డగురాముని వేఁడుకొని కార్యమున కుపక్రమించు మనకు సంశయమేల?

భగవంతుఁ డగు నాతనిని నమ్మినవారి కెన్నడును నాపదలు కలుగవు.

ఉ. వాలిని దాటకిం దునిమి యాగము గాచి యహల్యఁ బ్రోచి, సీ
తాలలనన్ వరించి, రణదర్పిత రావణకుంభకర్ణము
ఖ్యాలి వధించి, రాజ్యము నయంబుగ నేలిన రామచంద్రభూ
పాలుఁడు రంగశాయి మనపాలఁ గలండు విచార మేటికిన్,

కావున నిట్టిశంకలకుఁ బని లేదు. నేను చెప్పినట్లు మీరు చేయఁగోరెదను.

ముకుం—చిత్తము. నేను సెలవుతీసికొందును (నిష్క్రమించును)

రామ—(శ్రీరాము నుద్దేశించి) తండ్రీ! రామచంద్రా!

మ. నిను నశ్రాంతము నమ్మి, నీకు గుడినిన్ నిర్మింపఁగాఁ గాదు మా
ధన మిప్పట్టున వెచ్చపెట్టఁగను జిత్తంబందు భావించినాఁ
డను గానన్ గృతకృత్యుఁ జేసి నను వేడ్కన్ బ్రోచి, యోహానియున్
గనకుండన్ బాలింపుమీ మనసారన్ దయతో ! సీతాపతీ !

(నిష్క్రమించును)

(బ్రాహ్మణులు, రామదాసు ప్రవేశము)

రామ—విప్రోత్తములారా! మీయాశీర్వచనమహిమచే నింతవఱకు నిర్విఘ్నముగ శ్రీరామాలయము నిర్మింపఁగలిగితిని, శ్రీరామచంద్రమూర్తి నాకు దర్శన మొసంగఁడయ్యెనని మిగులఁ జింతపడుచుంటిని. మద్గురువర్యుఁ డగు కబీరు ననుగ్రహంబున నేఁడు నాకు శ్రీరామచంద్రుల దర్శనం బగును. నవరత్నఖచితం బగు నీదివ్యాసనము, నీసుగంధద్రవ్యములు, నీనవప్రపుష్ప మాలికలు, నీపూజోపహారములు—సర్వమును శ్రీరామచంద్ర కైంకర్యమునకై జాగ్రత్తపఱచితిని. మీరందఱును మహాత్ములు గావున నిందే వేచియుండి మనలఁ గన్నతండ్రియగు రామచంద్రమూర్తి దర్శనము గావించుకొనవలయును. ఆహా,

సువర్ణకారహారాలంకృతకమనీయలక్ష్మీనివాస కౌస్తుభ మాలా
లంకృతదివ్యవక్షస్థలుండును, వనమాలికాబంధురనీలనీరదశ్యా
మలకోమలాంగుండును, సహస్రమయూఖదేదీప్యమాన దివ్య
ప్రభామయుండును, సుందరమందస్మితనిందితేందుసౌందర్యశు
భాలంకారచిన్మయవదనకమలుండును, మౌనిబృందసందోహ
సమర్చితసమంచితదివ్యపాదకమలయుగళుండును, బృందారకానీ
కచికురభ్రమరసమాక్రాంత సంఫుల్ల పాదపద్ముండును, దేవేం
ద్రాదిసమస్త దేవతాకోటికోటీరకిరీటవిరాజమాన నవరత్ననీరా
జితసుందరచరణతలుండును, చిదానందకందళితహృదయారవిం
దుండును, బ్రహ్మరుద్రేంద్రాదిలోకపాలకనికర జనన హేతుభూ
తుండును, పిపీలికాదిబ్రహ్మపర్యంతసమస్త జీవలోకాంతర్భూ
తుండును, ప్రకృతికారణుండును, ప్రకృతిపరుండును పరాత్పరుం
డును నగు వా శ్రీరామచంద్రుని — సీతాసుందరేందీవరాక్షీ
హృదయమందిరుని — భక్తజనమందారుని — నిభౌతిక దేహంబు
తోడనర్చించి తరింపఁగలమహాభాగ్యంబు నాకుఁ గాక — నే
కాలంబునఁ గాని యెవ్వరికిఁగాని లభియించెనే? మహాత్ము
లారా! ఇదియంతయుఁ దమ యాశీర్వచనఫలముగాని వేఱొం
డు కాదు.

బ్రహ్మ — రామదాసుగారూ! దివ్యప్రభావసంపన్నుల రగుతమరె
దుట మే మెంతటివారము? మమ్ముఁ బెద్ద జేసెదరేమి?

రామ — కాదు — కాదు — మహాత్ములారా! ఇదియంతయు బ్రహ్మణ
మహాత్మ్యమే!

శ్లో॥ దైవాధీనం జగత్సర్వం
మంత్రాధీనం తు దైవతం

తన్మంత్రం బ్రాహ్మణాధీనం
బ్రాహ్మణో మమ దేవతా।

అనిగదా పరమేశ్వర వాక్యము!

[రామదాసు భార్యయు, కుమారుడును పుష్పమాలికలంగొని బ్రవేశింతురు.]

రామ— బ్రాహ్మణోత్తములారా! నేను మానవజన్మము నంది చేయం దగిన యుత్తమకార్యము—శ్రీరామాలయనిర్మాణము పరిపూర్ణంబయ్యె. ఇంక నేను శ్రీరామపాదధ్యానపరుండనై వెంటనే మత్సుతులతోడ భగవత్పాదసన్నిధానమున దేహము చాలించి నిత్యమై—నిర్వ్యాజమై—నిరుపమానమై నిరంజనమై నెగడు నేదివ్యపదవిగలదో దానిఁ గాంక్షించి యనుభవింతును. దయా స్వాంతమున పూజ్యులగు మీరందఱును మాకుటుంబము నాశీర్వదించి యనన్యలభ్యమైన కైవల్యసామ్రాజ్యమునకుఁ బంపవలయును. ఇదియే తుదికోరిక.

(నమస్కరించును.)

బ్రాహ్మ— రామదాసుగారూ! శ్రీరామచంద్రధ్యానాంతరమున మేము మాత్రమీ పాంచభౌతికశరీరమును గాపాడుకొనుచు భూమి పైనుందుమా? మే మందఱమును మీతోడివారమే! అనుగ్రహించి మమ్మునయితము తమవెంటఁగొనిపొండు.

రామ— మిత్రులారా! మిగుల నానందమయ్యె! రామచంద్రమహాతేజ మెవంకనుండివచ్చునో—మనల నెట్లనుగ్రహించునో తెలియరాదయ్యె! కావున మనమందఱము నైక్యకంఠ్యమున శ్రీరామచంద్రసంకీర్తనము గావించుచు భగవత్కటాక్షమున కెదురుచూచుచుందము.

(అందఱును పాడుచుందురు.)

కళ్యాణి—ఆది.

జానకీనాయక । సత్యవ్రదాయక ।
సామజపాలన । సత్యగుణా॥ జా॥
దీనజనావన । దివ్యకృపాఘన ।
మానవపావన । మోహనరామా॥ జా॥
శ్రీరమానాయక । సితశశినాయక ।
పారావారనిబంధనరామా॥ జా॥ జా॥

(బురదలో పొరలిన దున్నపోతొకటి వచ్చి పుష్పమాలలను కొమ్మలకుఁ దగిలించుకొని యుపహారములందిని సుగంధద్రవ్యముల నొలుకబోసి యందుపొరలి శుభ్రమగు శయ్యపైఁబడి దొరలుచున్నది.)

బ్రాహ్మ—(తత్తరముతో లేచి) అయ్యయ్యో! రామదాసుగారూ! రామదాసుగారూ! భగవదపచారము; భగవదపచారము-బురదలోఁ బొరలిన దుష్టమహిష మొకటివచ్చి పూజాద్రవ్యముల నల్లకల్లోలము చేసి శ్రీరామచంద్రమూర్తికై నిర్మింపఁబడినశయ్యాతలమును గళంకము చేయుచు పొరలుచున్నది. లెండు- లెండు- కన్నులు తెరవుఁడు

రామ—(లేచి ఆగ్రహముతో) ఆఁ! ఆఁ! ఎంతపనిజరిగినది! నా శ్రీరామచంద్రపూజాప్రయత్నమును విఘ్నము గావించు నిదుష్టమహిష మెక్కడదాపురించెను! ఓ పాపస్వరూపిణీ! మత్సంకల్పవిఘ్నకారిణీ! దేవపూజావిధ్వంసినీ! లెమ్ము- లెమ్ము; నా తండ్రికై నిర్మించిన సుఖాసనము నెట్లుకళంకపఱిచితివి! పోవకుంటివా నిన్నిదే ప్రహరింతును.

(కొట్టుచున్నాఁడు మహిషము అఱచుచు పాఱిపోవుచున్నది.)

రామ—(విచారముతో) విప్రోత్తములారా! నా దేవదేవునకు- నను
గన్నతండ్రికి నే నెంత యాగ్రహము గలిగించితినో గదా! సమయ
మున కీనష్టమహిమ యెక్కడనుండి వచ్చెను? సతీమణీ! ఇంక
మాటల కెడములేదు. భగవంతుఁడు ప్రసన్నమగుసమయము
కావచ్చినది. కళంకములగు నిపదార్థములను తీసివేసి నూతన
పదార్థములచే యథాప్రకారముగా నలంకరింపుము.

[తెరలో]

రామదాసూ! అవి కళంకములు కావు. వానిని తీయవలదు- తీయవలదు.

రామ—ఎవరీమాటలాడునది!

[కబీరు ప్రవేశము]

కబీ—గీ. వలదు; వల దా పదార్థంబు మలినమంచు
నవలఁ ద్రోయఁగఁబోకు; రామాంఘ్రిపద్మ
మలినశేషంబు గాని, దుర్మహిమ దేహ
పంకమాత్రంబు గాదు; దుశ్శంక లేల?

రామ—గురువర్యా! సమయమునకు వచ్చితిరి. నమస్కారము! చూచి
తిరా నాప్రయత్నం బెట్లయినదో?

కబీ—నీప్రయత్నంబు సఫలంబైనది. కాని, సాక్షాత్కరించిన శ్రీరామ
చంద్రమూర్తిని గ్రహింపఁజాలక, మందుఁడ వైతివి!

రామ—ఆఁ! ఆఁ—అదియెట్లుఁ? శ్రీరామచంద్రమూర్తి నా
కెప్పుడు ప్రత్యక్షమయ్యెను?

కబీ—వెఱ్ఱివాఁడా! నీభక్తి యింకను బరిపక్వంబుగాని కారణమున, నీవు
మనలఁ గన్నతండ్రి నెఱుంగఁజాలకపోయితివి?

సీ. క్షుద్రాత్ము సోమకాసురుఁ ద్రుంప నెవ్వాఁడు
జలచరరూపము జననమందె

వాదిత్యులను గావ నలకూర్మరూపమై
నుదధిలో నేదేవుఁ డుద్భవించె
వసుమతీరమణిఁ గాపాడ నెవ్వాఁడు, వ
రాహరూపం బయి ప్రభవమందె
బాలకుఁ బ్రహ్లాదుఁ బాలింప నెవఁడు పం
చాననాకృతితోడ నవతరించె
నణువు మొదలుగాఁగ నజునిపర్యంతచ
రాచరముల నవని ప్రకృతినిలచు,
నతఁడె నేఁడు మహిమమై నీకుఁ గాన్పించె
వరయఁజాలవైతివా మహాత్మ!

రామ — హా! శ్రీరామచంద్ర! శ్రీరామచంద్ర! (మూర్ఛిల్లును.)

కబీ —

సీ. ముజ్జగంబులు శాంతిముని కైనవారసు
నలువదిబిడ్డలతరుణిఁ జేసె
నీలకంధరు మోహినీదేవివెనువెంట
నొద లెఱుంగకఁ బరువెత్తఁగఁ జేసె
రాజమార్గసభాంతరంబునఁ గురువంశ
భూపుల నప్రతిభులను జేసె
రామునిఁ గాంచి విభ్రములైనమునుల యా
దవపద్మగంధీకరంబుఁ జేసె
నట్టివిష్ణుమాయ నజరుద్రవాసవు
లైన నెఱుఁగఁజాల రనిన నింకఁ
బ్రకృతిమాయచేత బంధింపఁబడిన యీ
రామదాసుఁ డెంత రాము నెఱుఁగ.

రామ—(లేచి దుఃఖముతో) హా! హా! నా రామచంద్రుని—నా రఘు
వంశోద్ధారకుని— నా తండ్రిని—నా దేవదేవుని— నా సుందర
శ్యామలాంగుని— నా తోయదశ్యాముని—నా భద్రగిరినిల
యుని—నా విశ్వరక్షకుని—నా స్వామిని—నా పాడు చేతులతోఁ
బ్రహరించితినా? కుసుమసుకుమారమైన స్వామి మృదుశరీ
రము ప్రహారముల పాలయ్యెనా? రామచంద్రా! నను రక్షింపు
మని దీనత్వంబున వేడుకొనఁదగిన నా నోటితోఁ దీవ్రనిందా
భాషణముల నాడితినా? విస్ఫారితశతపత్రనయనసుందరము
లగు నీ విశాల నేత్రముల నుండి కన్నీరు మున్నీరుగాఁ గార్పించి
తినా? గురువర్యా! గురువర్యా! నాకింక నేది దారి? రామచం
ద్రునిఁ జూచు కోరిక నాకేటికిఁక—బ్రహ్మఘాతుకుఁడు—
శిశుఘాతుకుఁడు—పితృఘాతకుఁడు—నాకన్న దుష్టాత్ములగు
దురుగదా! రామచంద్రునకు నాపై నెట్లు కృపగలుగును—
నాతండ్రీ! రామచంద్రా! రామచంద్రా! నిను బ్రహరించి
తినయ్యా! రామా! నిను దండించితినయ్యా! రామా!—
ఇట్టి నన్నేల నింక జీవింపఁ జేసెదవు రామా! శ్రీరామా! నా
కల్యాణరామా! నీ పట్టభంగము చేయ సంకల్పించిన వానినందఱి
నొక్క పెట్టున హతమార్చునని బయలుదేరిన యుగ్రస్వభావు
డగు నీ తమ్ముఁడు లక్ష్మణుఁడు నేఁ డింద్రజిత్తును సంహరించిన
బాణములతోడ నాపైఁబడి శిరఃకర్తన మాచరించును గాఁబో
లును! అట్లు మహాభాగుని చేతి మరణమైన కైవల్యము గనే
గాదా! నాపైకి నీ తమ్ముని నేలబంపవు రామా! నీ కపకార
మొనరించిన రావణాదిక్రూరదానవసమూహములలో నొకండ
నైతినే రామచంద్రా! తల్లీ! జానకీదేవీ! నాజననీ!
నీపతిని—జగత్పతినిఁ బ్రహరించితిని. నీ తీవ్రశాపాహతులచే

నన్నేల భస్మీభూతునిగావింతువు ? రామా! రామా! దొంగ
తనముగవచ్చి నన్ను మోసగించ నాచే నమస్కారము చేయిం
చితివా రామచంద్రా! శ్రీరామచంద్రా! నీయనంతకోట్యప
రాధములనెఱుంగ నాసాధ్యమగునా? అల్పజ్ఞుండనగు నాతోడ
నా కఠినవచనము! రామా! రామా! నిన్నుఁ బ్రహరించి పాపం
బుఁ గట్టుకొంటిని. రఘురామా! నేనిఁక బ్రతుకలేను. రామ
చంద్రా! రామచంద్రా! గురువర్యా! నాకింకుల కేదేని తరు
ణోపాయము నుపదేశింపకున్న నేను నీపాదపద్మంబులను విడు
వను — విడువను. (పాదములపైఁ బడును.)

కబీ — వత్సా! రామదాసూ! లెమ్ము — కన్నీరు నుడుముకొనుము. దుః
ఖింపకుము. తండ్రియెడకుమారుఁడపచారంబు సలిపిన నది —
తండ్రి గణించునా? భక్తవత్సలుండగు శ్రీరామచంద్రమూర్తి
నీభక్తిం బరీక్షింపఁదలంచి యిట్లొనరించెనే కాని వేఱుగాదు; అది
గాక రామదాసూ! నాచారహీనం బగుభక్తియే పరమో
త్కృష్టంబనంబరఁగు — క్రతుఫలాపేక్షాశూన్యం బగుభక్తిభావం
బున నాపరంధాముని గొల్చుటయే ముఖ్యకర్తవ్యంబు గాని —
యనంతరభారంబంతయు నాతనిదే! క్రతుఫలాశాపరిపూరితం
బగుభక్తిభావం బాతివర్తకమువంటిది; దానినటులుండ నిమ్ము.
మహాపాపకారంబున నేఁడు నిన్ననుగ్రహించిన దేవదేవుని
మహిమాబింబము నీకుఁ జవిజూపింతును — చూడుము.

(శయ్యపైనున్న మన్ను వానునచూపి)

సీ. శ్రీరామచంద్రశరీరసంగతి నైన
మృత్తిక గాదిది మృగమదంబు ;

రామ — (కన్నుల కద్దుకొనును)

కబీ — (పాదచిహ్నములం జూపి)

మహిమ పాదాంకరమ్యము లైనశంఖచ
క్రాదిచిహ్నముల నందందుఁ గనుము;

రామ—హా! రామచంద్రా! రామచంద్రా!
(కన్నుల కద్దుకొనును)

కబీ—మణికంబులా యివ్వి మహిమాతని వేది
తంబులా నగురుహారంబు లివ్వి;

రామ—(కన్నుల కద్దుకొనును.)

కబీ—(శ్రీరామ విగ్రహమును జూపి)
కాంచుము నీవ్రాయించినదద్ది యీ
రామచంద్రునిశరీరమునఁ గలదు ;

రామ—(దుఃఖావేశముతో)

గీ. మారసుకుమార! నాదు శ్రీమంతుస్వామి!
రఘుకులాంభోధిచంద్ర! నా రామచంద్ర!
తెలివిలేమిని నిన్ను దూషించినాఁడ!
రామ! నీపాదములె గతి రామ రామ!

కబీ—నీమనోవైకల్యము భగవద్భజనచేఁగాని మానదు. మనమందఱ
మిప్పుడుభక్తులతోఁగలసి శ్రీరామాలయమున కరుగుదమురండు.
(అందఱు నిష్క్రమింతురు.)

రంగము:—శ్రీరామునియాలయము.

[ప్రవేశము:—సోమయాజులు, దీక్షితులు.]

సోమ—దీక్షితులుగారూ! మొత్తముమీఁద రామదాసుగారు తలఁచుకొన్న
కార్య మిట్టె చేసినారు. ఈశ్రీరామదేవుని కైంకర్యమున
కెంతసొమ్మైనదో కదా?

దీక్షి—ఎంతగాకేమి? అరులక్షల వరహాలయిన వఁట! ఈ యాలయము-
ఇందుగర్భగృహము—ముఖమంటపము—ధ్వజస్తంభము—
ప్రాకారంబులు—రథము మొదలగునవి మన మేదేవాలయ
మునఁ జూచియుండలేదు. ఇవి యున్నయు నట్లుండ శ్రీ సీతా
రామలక్ష్మణ భరతశత్రుఘ్నులకు వేలువేలుగ నవరత్నఖచిత
ములగు హేమభూషణములను జేయించి యలంకరించినారు.
నిజముగా భద్రాద్రిరామస్వామిని దర్శించినవారిదే పుణ్యము.

సోము.—నిజము-శ్రీరాముని విగ్రహముఁ జూచుచు చేతులు జోడించి

శ్లో॥ హే రామభద్రాశ్రయ హేకృపాళో
హే భక్తలోకైకవరణ్యమూర్తే
పునంతుమాం త్వచ్చరణారవిందా
జగత్పవిత్రం శరణంమమాస్తే।

దీక్షి—(ఎదుటఁజూచి (ఏమండోయి సోమయాజులుగారు! రామదా
సుగారు స్వామిసందర్శనార్థమై వచ్చుచున్నారు; చూడుఁడు.
ఆమహానియుఁ డెట్టి తేజముతో నొప్పుచున్నాఁడో!

సోము—పరమభాగవతాగ్రేసరు లట్లే యుందురు.

రామదాసు—(ప్రవేశించి(

నాదనామక్రియ—ఆదితాళము.

భజ శ్రీరామం। హే మానసభజ రేరఘురామం।
భజ రేరఘురామం-భంజనభీమం।రజనిచరౌఘవిరామం రామం
వనరుహాశయనం-కనదహిశయనం-మనసిజకోటిసమానం।భజ॥
తారకనామం- దశరథరామం-శ్రితులపేదశ్రీకరదామం।భజ॥
శ్యామలగాత్రం.సత్యచరిత్రం-రామదాసహృద్రాజీవమిత్రం।భ॥

ఓమనసా! పెన్నిధానమును, మోక్షసంధానమును నగు శ్రీరామమం
త్రమును నీవు మఱువవలదు. అశాశ్వతమగు సంసారఘోరా

టూలో దూరి రామభజన విడనాడకుము. దాశరథీ కథామృ
తసారములో నిరువది సమస్త పాపముల నిర్మూలము చేయునని
తెలియుఁగుము. (శ్రీరామాంగవిగ్రహములఁ జూచి) భగవత్సం
దర్శన మెంతయుత్సాహమును గలుగఁజేయుచున్నది. ఆహా!
శ్రీరామచంద్రుఁడు జన్మించిన స్థలము నేనుగూడ నయోధ్య
యందుఁ బుట్టియున్నచో సీతారాములకు సేవలుజేసి కృతార్థుఁ
డనై యుందునుగదా! శివధనుర్భంగముఁ గావించి యమ్మహో
త్సవమున జానకిం గొనుసమయ తత్కల్యాణవైభవము నేను కన్ను
లారఁ జూచి యానందించియుందును గదా! (ఇంచుకనడచి)
ఓహో! హనుమజ్జాలుగారును, దీక్షితులుగారునా? స్వామి
సందర్శనార్థమై యరుదెంచితిరా?

దీక్షి—చిత్తము.

హను—రామదాసుగారు! తమకీర్తిచంద్రికలు దశదిశలఁ గాయును
మీరు నిర్మలచిత్తమున శ్రీరాముని మది నిల్పి సేవించుచుండు
వారగుటచే, నిట్టి యాలయనిర్మాణముఁ జేయించిరి. కాని
సామాన్యుల కిదియలవియగు కార్యముకాదు.

రామ—అయ్యా! ఇందు నేను నిమిత్తమాత్రుఁడను. శ్రీరాముఁడే
నాచే నిట్టి కార్యముఁ జేయించినాఁడు. కానిచో నల్పుఁ
డనగు నావలన నగుకార్యమేమున్నది. (ఎదుటఁజూచుచు శ్రీరా
ముని నుద్దేశించి) రామచంద్రా! కరుణాసాంద్రా!

శా. నీకై నిల్చితి భాగమెల్ల నమునన్ జాలింబగా నాకునా
శ్రీకై యోరుచిఁ గట్టఁజేసితివి సహ్యా! నీకు భక్తాళికిన్
జాతం బింతయుఁ గల్గునే! భువిని నీదాక్షిణ్యము న్నున్నచో
నాకద్వంద్వభవ! జానకీరమణ! రామా! భక్తకల్పద్రుమా!

రామా! శుభనామ! తులసీదళదామాభిరామా! జానకిరామా!

నీ వీభద్రగిరియం దాచంద్రార్కతారావనీశరధిస్థాయిగ నెల కొనియుండి, భక్తుల సేవలం గొనుచు వారిని నిరంతరము రక్షిం చుచుందువు.

సీ. పావనం బైనగోదావరీవాహిని
భవ్యమౌ విరజానదివంటి గాఁగ
నీకు నివాసమై నెగడు నీభద్ర
గిరియె శ్రీవైకుంఠపురము గాఁగ
నిరతంబు నీదివ్యచరణసేవను సేయు
ధరణీసురాగ్రణుల్ సూరులు గాఁగ
నిత్యులదిత్తుగా నిజభక్తతతమాన
నములు శ్రీదాసరిదేశములు గాఁగ

తే. గీ. దలఁచి యుచ్చోటఁ గృపఁజూచి ధరణిజాయు
తుండవై తమ్ముఁడగులక్ష్మణుండు గొలువ
వెలసి రక్షింపుచుందువు పృథ్వినెల్ల
గమ్యకరుణాస్వభావ! శ్రీరామదేవ!.

దీక్షి — రామదాసుగారూ! తామిచ్చటకు వచ్చినపిదప, నందఱును శ్రీరామభక్తులైరి. శ్రీరామనామచింతనాప్రభావము వర్ణ నాతీతము.

రామ — లోకము లెల్ల శ్రీరామభక్తులై యుండవలయుననియే నాత లంపు. దీక్షితులుగారూ! మానవజన్మ మెప్పటికిని సుఖము లేదు, మనుజుఁడు కామమువలన నారిగర్భమునఁ బడి శుక్లశోణిత మలమూత్రములలో దొర్లుచు, నెప్పుడు గర్భనరకమునుండి విముక్తిఁ గాంతునా యని భగవంతుని వేఁడుకొనుచుఁ గొన్నా ళ్ళును, జన్మించినపిదప బాల్యావస్థలఁ గొన్నాళ్ళును, మదమ త్సరంబులఁ జూసి మోహాబ్ధిని మునిఁగి కొన్నాళ్ళును, దారా

పుత్రాదిమోహంబులఁ దగిలి వర్తించి కొన్నాళ్లును, వృద్ధత్వము ప్రాప్తించినంతనే రోగకరిని బ్రతిమాలుకొనుచుఁ గాలంబు గడుపుచుఁ గొన్నాళ్లును, చరించి తుదకు దేహంబుల వాసి, చేసిన పాపములకు యమునిచే శిక్షలు పొందుదురు. కావున నట్లుగాకుండఁ బ్రతిమానవుఁడును, వారిబిడ్డలచే హేయముగఁ జూడఁబడకమున్నె-వృద్ధత్వమునఁ గూలి మంచము నెక్కి-మల మూత్రములలో మునుఁగకమున్నె-కఫవాతపైత్యములఁ గంఠమున కడ్డపడి మాటాడనీయకమున్నె—భగవంతుఁడు-పురాణపురుషుఁడు- సకలలోకైకచక్రవర్తి- ఆశ్రితజనరక్షాదక్షదీక్షాకరుఁడు- అఖిలముని దేవతాహృదయసంచారి. నీరదాభవిమలశరీరుఁడు-నిర్వికారుఁడు-కౌస్తుభవనమాలుఁడు-దైత్యవిఫాలుఁడు మాయామానవదేహుఁడు నగు శ్రీరామచంద్రుని భజించి కృతార్థుఁడు కావలయును.

పరమాత్ముఁడు—(ప్రవేశించి) అయ్యా! తహశీల్ దారుగారూ! వందనము లర్పించుచున్నాను.

రామ—ఓహో! పరమాత్ముఁడా! నీవు గోల్కొండనుండి యేకదా వచ్చుచున్నావు?

పర—చిత్తము.

రామ—

సీ. కుశలంబు గందురే! శశిమౌళిపాదాబ్జ
మకరందరసపానమత్తచిత్తు
లైనమామామ లాయక్కన్నమాదనల్;
భాగ్యమే కద! పాదుషాకు; నతని
బంధుమిత్రకళత్ర వర్గంబు సేమమే;
మోదానుమోదులై యొప్పునట్టి

బాఫర్ మొదలైన శౌర్యధనులకు భ
ద్రిమై, గోలకొండ సామ్రాజ్యలక్ష్మి
తే. గీ. భూరిశాత్రవభీతిని బొందకుండ
సంతసంబుననుండు నే; డింతలేటు?
నీవు వచ్చినదనియేమి? నిజము దెలిపి
రామసాక్షిగ మోదంబు రహినిగూర్పు.

వర—దేవా! నేను అక్కన్న మాదన్నల తంపున మీసన్నిధికి వచ్చి తిని. అమ్మహనీయులు, భద్రాచలము తాలూకాలెక్కలు తనిఖీచేయఁగా నాలులక్షలరూపాయిలు నిల్వ యేర్పడినది గావున, దత్ధనము మాపైకముగ బంపుమనియు, మేమీవార్త తానీషాకుం దెలియకుండ బంపితిమనియు, నతఁడెఱిఁగినేని మాటవచ్చు ననియు మీతోఁ జెప్పుమనిరి.

రామ—గోమాత్యుఁడా! మామాములు నాయందుదయాంతరంగులై పంపించిన వార్తకు సంతసించితిని. వారితో నావచనంబులుగా నిట్లు పలుకుము. "మామగారా! మీకటాక్షమున నేనియ్యెడ కరుణించి శ్రీసీతారామచంద్రమూర్తికినాలయప్రాకారాదులఁ గట్టించి రామసేవకుఁడనై యుక్కుచున్నాను. శ్రీరామమూర్తియనుగ్రహముసన్నచో సర్కారుపైకము త్వరలో నే పంపెదను. భూమిజానాథునిక్రుపయున్న మీభూమీశుఁడుగూడ నాయందుఁ గరుణవహించును. అదిలేకున్న నిది యుండదు."

(ఇంచుక యూరకుండి) ఓయీ! ఆలయనిర్మాణాది కార్యములఁ జూచితివా! స్వామివారిని దర్శించితివా!

వర—(శ్రీరామునకు నమస్కరించును.)

రామ—(శ్రీరామునిసుద్దేశించి.)

ఉ. పైకము పంపుమం చిపుడు వార్తను బంపిరి మంత్రివర్యు లిం
కేకరణిన్ నవాబునకు నేను సహింగ గలవాఁడ ద్రవ్యమున్
శ్రీకర! పంకజాక్ష! కృపఁ జేర్చి మనంబున నింద వావరుల్
రాక తొలంగఁ జేయఁగదె రామ! సుధీజన పారిజాతమా!

శా. వాలాయంబుగ నన్నుఁ గాతువనుచున్ భావంబులో నమ్మి ని
పాలఁ జేరితి నయ్యా! ముఖ్యంబు కృపాపాథోనిధీ! ధీనిధీ!
పాలన్మ్రొంచిన పీటముంచిన వరీ భారంబు నీపైనిగాట హా
కేలా వేఁడారగించఁ నాదఁగను తండ్రీ! రామచంద్రప్రభూ!

(పరమాత్మునిఁ జూచి) పరమాత్మా! రమ్ము. గృహమునకుఁ బోవుదము.
(నిష్క్రమింతురు.)

సోమ — దీక్షితులూ! మనముగూడఁ బోవుదము. రమ్ము.
(ఇరువురును నిష్క్రమింతురు.)

రంగము:— గృహమునందు రామదాసుగారు ప్రవేశము.

రామ — (తనలో) పరాత్పరుఁడైనను నేను వ్రాయఁగలిగిన శ్రీరామా
లయనిర్మాణాదిభగవత్కైంకర్యములఁ జేయుచుంటినని దాని
వారుఁ దెలిసినట్లు కర్ణాకర్ణికగా వినియున్నవాఁడ. ఒకవేళ
తొందరగాఁ బైకమునిమ్మని గోల్కొండనుండి యాజ్ఞాపత్రము
వచ్చునేని, యామేనమామలచేతనైన నిప్పింగమన్న వారు గాని
యాత్రకేగిరని వింటిని. ఇట్టిది తటస్థించునని యూహించియే
పరమాత్ముని నాకడకుఁ బుత్తెంచితి. ఇప్పుడు నే నేమిసేయు
దును. సర్కారునకుఁ బైకము పంపుటెట్లు! (ఆలోచించి)
ఏమిది? అజ్ఞానాబ్ధిలోఁ బడియున్నట్లు చింతించుచున్నాను. భార
మంతయు శ్రీరామునిపై నుంచితిని. రక్షించినను శిక్షించినను
వాఁడే కర్త. దీనికై విచారమంతయేల? భగవంతుని యాజ్ఞ

రొట్లున్న నట్లగును. (ఎడమ కన్నదరుట నటించి) ఏమిది? ఎడమకన్నదరుచున్నది. హా! కట్టియశుభము కలుగనున్నదో!

ఉ. "నమ్మితి రామచంద్ర మది నమ్మితి రాజకులేంద్ర! మేలుగా
నమ్మితి కీర్తిసాంద్ర! కను నమ్మితి దానచకోరచంద్ర! నా
నమ్మిక లేమి చేసితివొ నమ్మంగ నర్హులు గానివారలన్
నమ్మిన యాదయాబ్ధి వని నమ్మితి నిన్మది జానకీపతీ!"

(యాకూబ్ హుస్సేన్ అను యిరువురుభటులు ఖడ్గపాణులై ప్రవేశించుచున్నారు)

యాకూ—అరే హుస్సేన్! దేఖో, తాసీల్ దార్ యిదర్ బైటే.

హుస్సేన్—(రామదాసుగారిని సమీపించి) తాసిల్ దార్ సాబ్ సలాం.

యాకూ—మహారాజ్! హద్దాతానీషా ఏహుకుందియే దేఖో. (కాగితమును రామదాసుగారి కిచ్చెదరు.)

హుస్సే—ఉఠోజీ! గోల్కొండాకు ఆవ్.

రామ—(హుకుము చదివి తనలో) ఆహా! "భద్రాచలము తాలూకా పై సిదివటిని నిలువయుండి, నీచేత వసూలుచేయఁబడినదని మాకుఁ దెలియవచ్చిన ఆరులక్షల పైకము తక్షణము యీహరాకారులద్వారా పంపని యెడల నీవు మా చెఱగారాగృహంబున బంధింపఁబడుదు" వని యీహుకుమున వ్రాయఁబడియున్నది. అక్కటా! ఇప్పుడు నే నేమి సేయుదును. (శ్రీరాముని నుద్దేశించి) దాసజనచకోరచంద్రా! శ్రీరామచంద్రా! నీచరణదాసుఁడనై యనవరతము నిన్నునమ్మి సర్కారు పైకమంతయు వెచ్చ బెట్టితిని. నాసత్త్రపై నిందపడకుండ, నలుపురిలో నవమానము గలుగకుండ రక్షింపుము. భారమంతయు నీయదియే.

ఉ. శ్రీదిన శ్రీవహున్న రఘుపుంగవ! నీచరణాబ్జసేవ నా
కేదములేక నల్పెద నఖండితభక్తుఁడ, నంతరంబు న
య్యా! చతురాస్యవంద్య! మనయామున దేవికిఁ గూడ, భక్త ర
క్షాచణ! సరిభార మని దక్కఁగనమ్మితి దానవాంతకా!

యాకూ—ఎవ్వరా! జవాబు చెప్పేది లేక రాముడ్ని తలుస్తారు. నవాబు
వారి హుకుం సూణాగ్. తాలూకామీదా మీకే వసూల్ చేసి
నా ఆరులచ్చల్ పైకం హిల్తా ఇస్తూమెట్టాండి. అది లేకపోతే
గోల్కొండకు ఆవ్. తివాసీదింపు ఇక్కా దిగూ సాబ్.

హుస్సే—సాక్షకు అందర్ తాసీల వాళ్లు పైకం అంతావచ్చింది. బాకీ
మీరుఒక్కరే. నిమిషమయినా మీకే బల్వానియుదానికి మాకు
హుకుంలేదు. పైకం ఇచ్చేయాలి దర్యాలేదు. నైనా హాక్యాకక్కే!
నవాబ్ కా హుకుం చెలాయిస్తాము. దేఖో. దరొనై. గో. గు
సాప్బాత్ జరూర్ నై.

రామ—హర్కారులారా! ఏలయీరీతి మీరు నన్నుఁ దొందరపెట్టె
దరు. ఉత్తమమైన దైవమంతయు. దెమ్మన్న నెల్లు నెదిదను.
శ్రీరామచంద్రమూర్తి కరుణ రావలయును కదా!

హుస్సే—సర్కార్ పైకం అంతా నల్లగాతెచ్చిపెట్టి ఫరాకత్ గా కూ
ర్చుండావు. మీరామ్మ ఇప్పుడు పైకం ఇస్తాడేమో మాకే
చూస్తాం.

యాకూబ్—(హుస్సేనునుజూచి) క్యారే! ఉజరుగుర్ బాత్ నైకూ.
వృన్కాపాస్ పైసానై, సర్కార్కాహుకుం అమల్ కరో.

హుస్సే—అచ్ఛా.(రామదాసునుజూచి) గోపన్నగారే! మాకే యేమీ
తీస్తాము. మీకే పామపాదగ్గిరకు రావాలి, పైకంలేదంటే మీ
కిసంకెళ్ళు వేసి తెమ్మని హుకుం, మాకేయిస్తున్నాము. దేఖో!
(రామదాసుగారి చేతులకు సంకెళ్లువేయుదురు.)

[సుశీల, కుమారుడు, కొందఱుపౌరులు ప్రవేశింతురు.]

సుశీల—(కొందరగాఁ బ్రవేశించి రామదాసుగారిని జూచి) నాథా! ఇది యేమి?

రామ—నారీమణీ! శ్రీరామచంద్రుఁడు నాయందు గరుణించి వీరిచే నాకు వేయించిన హేమకంకణములు.

సుశీల—అక్కటా! నేనేమిచేయుదును. శ్రీరామమూర్తి మిమ్ముఁ గరుణింపఁడా! పరాకుఱు వైకమునకై మిమ్ముఁ గారాగారబద్ధులఁగఁ జేయుదురా! ఇఁక నేనెట్లు జీవింతును. వీరిప్పుడు మిమ్ము గోల్కొండకుఁ దీసికొనిపోవుదురా! అయ్యో! అక్కడ తురుష్కచక్రవర్తి యేమిసేయునోగదా! భగవత్కైంకర్యమునకై ధనము వెచ్చించిన మీకిట్టి పరాభవము రావలసినదా!

రామ—తరుణీ! దీనికై నీవు చింతింపవలదు. నాపైనున్న మోహముచే నట్లు పలికితివిగాని మానవతత్వరహస్యమును సంపూర్తిగ గ్రహించినచో నిచింతయే యుండదు. అయినను నీవుగాని నేను గాని యిప్పుడధైర్యమంది చింతించుట కవసరము లేదు. నా చేత సత్కార్యములఁ జేయించిన, కరుణాసాగరుఁడగు రాముదేవుఁడు నాకు సంకెలలఁ గల్పించునా! కల్పింపఁడు. నేను వీరివెంట గోల్కొండ కేగి పాదుషాను దర్శించి చెప్పవలసిన దంతయుఁ జెప్పెదను. రఘునందనుఁడు దాతనిహృదయమునఁ బ్రవేశించి సద్బుద్ధిఁ బ్రసాదింపకయుండునా? నీవు ధైర్యచిత్తవై యుండుము. శ్రీరామసేవమాత్రము మఱువవలదు. కుమారుని జాగరూకతతో నరయుచుండుము. నేను లేకున్నను శ్రీరామపూజాదిసత్కృత్యములు యథాప్రకారము జరుపుచుండుము. లోనికిఁ బొమ్ము.

(అనుబంధము. 6)

సఖీ—మిమ్మా రామచంద్రమూర్తియే రక్షించును.

(నిష్క్రమించును.)

యాకూ—సర్కార్ పైకం అంతా గల్లత్ సేసి రామ్డూ వుండాదని
భోల్ ధైర్యంగా మాటల్ సెప్తార్.

హుస్సే—ఉండి- జేగినద్యాండి.

రామ—సర్కారులారా! మీరు రాత్రిము నా కొక మహోపకా
రమును చేయవలయును. మా మేనల్లుడు శ్రీరామాలయ
మార్గమునను గోదావరీనదీమార్గమునను తోపుదము. దూరము
ననుండియే మా రామచంద్రమూర్తిని దర్శించెద.

యాకూ—మా దేమ్డు పైకం యిస్తాదేమిటి వోయ్!

రామ—ఇచ్చినను యియకున్నను నన్ను రక్షించుభారమునాయది యన్ను
మాత్మునిదే. అద్వైతాదిదేవుఁ డనుగ్రహించెనేని సర్కారుపైక
మిచ్చుటకు సమయ మేలము కట్టెగా.

(మందిరము విడిచి యావలకువత్తురు. తెర వ్రాలును.)

రామ—(శాంతము దూరమునడిచి) ఇదిగో దేవాలయమును సమీ
పించినాము. దూరమునుండియే, భగవంతుఁ గాంచిన చా
లును. (శ్రీరామునుద్దేశించి) హే రామచంద్రా! భక్తరక్షణ
పారీణా

శా. సర్కార్ పైక మొసంగలేదనుచు బాద్షాయీ జవాన్ నన్ను నీ
వార్కారుల్ గొనిపోవుచుండిరట; చేయాపత్తు ప్రాప్తించునో
తుర్కల్ వాసి యొనర్తురే మొహరుసి మొంగోల్ ధీరి గర్వ సహా
ప్రార్క ప్రాభవతేజ! కావుము సదా సర్వేశ! సీతాపతీ!

ఓ లోకనాయకా! నిర్ధనుఁడనైన నాకు వంతలు ఘటింపకుము. నిరంత
రము నీచరణసేవ జేసికొనుచు జీవయాత్ర వెడలఁదీయఁదలఁ
చిన నాయుద్యమమున కంతరాయము గలిగింపకుము. సర్కారు

శోకము హరించితి ననునింద నాకు రాకుండ రక్షింపుము.
నిన్నుఁ దక్కఁ గలనైన నేను పెరదైవంబుల వేఁడను.

ఉ. కోరినకోర్కు లెల్ల సమకూర్చెడి దేవవిభుండు గల్గఁగా
స్వైరిణి వానివీడి పెరవారలఁ బొందును కోరునట్లు, నిం
పార శుభంబు లిచ్చెడి మహాత్ముని నిన్విడి యన్యదేవతా
హారము గొల్వ నేమిటికి వారిజలోచన! జానకీపతీ!

దేవా! నేను బంధితుండనై గోలకొండకుఁ బోవుచున్నాను. భవదీయ
దివ్యమంగళవిగ్రహసందర్శనము మరల నాకుఁ ద్వరలో లభిం
పఁ జేయుము. తండ్రీ! నేను నీకు దూరమైయున్నను, నీమూర్తి
నాహృదయపీఠమునఁ బ్రతిష్ఠించి యహర్నిశములు సేవసే
యుచునేయుందును.

మ. చిరకాలంబుననుండి నీచరణరాజీవద్వయంబుఁ మహా
దరభావంబునఁ గొల్చుచుంటిఁ, బరమార్థంబంచు భావించి. నీ
స్థిరసౌఖ్యంబు నొసంగుమంటి, నిఁక నీచిత్తంబు నాభాగ్య మే
దరిఁజూపింతువొ భద్రశైలపురసీతారామచంద్రప్రభో!

(భటులనుజూచి) పార్కారులారా! అల్లదే గోదావరీపావనస్రవంతి.
ఒకసారి దర్శించి పోవుదము.

(అందఱును నిష్క్రమింతురు)

ఇది తృతీయాంకము





శ్రీ

రామదాసు.

చతుర్థాంకము.

రంగము:—తానీషా దర్బారు.

తానీషాయు, సహాయమంత్రియగు జాఫర్ ఖానుడును ప్రవేశించుచున్నారు

తానీ—క్యాహై జాఫర్ ఖాన్! గోపన్నకు లకాహువై క్యాహువా?

జాఫర్—అబీచ్ లాతే సర్కార్.

తానీ—జల్దీ లేకావారువాస్తే హుజ్రివాణ్ భేజ్ దేవ్!

జాఫర్—(ఎదుట జూచి) జరూర్ హై సర్కార్. వహ్ దేఖో! భద్రాచలంకా తాసీల్దార్ గోపన్నా ఆతే.

[బంధింపఁబడిన రామదాసుగారు భటులతోఁ బ్రవేశించుచున్నారు.

తానీ—(రామదాసుగారిని జూచి) గోపన్నగారూ! మీరు మా ముఖ్యమంత్రులగు నక్కన్న మాదన్నగార్లకు బాంధవులనియు, నింతకుమున్ను మీ తండ్రిగారు గోల్కొండస్థానమున నున్నవారనియుఁ దలఁచి మీకు భద్రాచలము తహసీల్దారు పని నొసంగినాము. కాని యిట్టివారగుదురని నే నెన్నఁడును తలఁచలేదు. సర్కారు పైకము వసూలు చేసిన వెంటనే యిక్కడి

కేల పంపలేదు. మ్లేచ్ఛచక్రవర్తి యగు యీతానీషాయీకంటెకే సామాన్యుఁడుగాఁ గనిపించెదవుగా! ఏదీ? నీవు వసూలుచేసిన ఆబులతుల పైకము మాకొందుట నుంచుము?

రామ—పాదుషాగారూ! మీరు నాపై నాగ్రహముఁ బూనక సావధానచిత్తులై నా వాక్యము లాలింపుఁడు. నేను తాసిల్ దారుగ నుండి సర్కారునకు వ్యతిరేకమైన కార్యముగాని, నష్టమువచ్చు కార్యముగాని చేసియుండలేదు. నేను వసూలుచేసినపైకము ఎన్నియోసంవత్సరముల నుండి తాలూకాగ్రామములలో నుండు రైతులవలన రావలసినదై యున్నది. ఇంతకు మున్నచ్చట తహసీల్ దార్లుగనున్న బుద్ధిమంతు లెల్లరును నా పైకము వసూలు కాదని వదలివేసిరి. నే నరిగినపిమ్మట శ్రీరాముని యనుగ్రహమునఁ గతిపయదినములలోనె వసూలు చేయఁ గల్గితిని.

తానీ—తెలిసె కలిగె వసూలుచేసినవాఁడవు వెంటనే మాకేల పంపలేదు?

రామ—దేవా! దానిని తమకొఱకే వినియోగపఱచితినిగాని మఱి యేమియుఁ జేయలేదు.

తానీ—ఏమీ నాకొఱకే వినియోగపఱచితివా! ఎట్లు?

రామ—వినుఁడు.

సీ. నిండారఁ బాఱు నఖండగోదావరీ
పావనదివ్యస్రవంతితోడ
స్నానమాడినయంత సకలాఘములఁ బాపి
విలసిల్లు శ్రీకృష్ణవేణితోడ
కష్టంబులను దోలి కమనీయసౌఖ్యముల్
వెలయించు కావేరిజలముతోడ

రంగదుత్తుంగతరంగరాజిత యగుచుం
బితవనిల్లైన తుంగభద్రతోడ

తే. గీ. రాణ దీపించు నయ్యాంధ్రరాజ్యలక్ష్మి
కాభరణముగా నొనరింప నాత్మ దలంచి
భద్రగిరియందు రామదేవాలయంబుఁ
గట్టినాఁడ వీసొమ్ముచే ఘనువర్య!

సీ. మల్లికార్జునకు మందిరం బైనట్టి
శ్రీశైలపర్వతశ్రేణితోడ
పానకాల్ రాయని వాసస్థలం బౌచు
నలరినమంగళాచలముతోడ
వేంకటేశాభిఖ్య వెలసిన శ్రీహరి
కాలయం బైన శేషాద్రితోడ
శ్రీరమేశునకు విహారప్రదేశమై
రాజిల్లు హరికుధరంబుతోడ

తే. గీ. సమముగానుండి యాంధ్రరాజ్యంబునందుఁ
బుణ్యభూమిగ భద్రాద్రి పొల్పుసంగ
స్వామికైంకర్యమును జేయఁజాలినాఁడ
నీధనముచేత జానకీనాథుకృపను.

కాసీ.—ఔరా! ఇదియంతయు స్వాంతసొమ్మని తలంచియే ఖర్చుపెట్టితివి కాబోలు. గుండెదెదురు లేకపోయెను గా! ఎంతధైర్యము! అందుకనే గోపన్నగారివంటి ధర్మపరుఁడును, రామభక్తుఁడును లేఁడని పేరువచ్చినది! పరధనముల హరించి యిట్టి కార్యములఁ జేసినచో నిన్నుఁ బుణ్యము చెందునని తలంచితివా! దుర్మార్గములఁ గావించి పాంథులశిరముల బ్రద్దలుగొట్టిసంపాదించినధనమును

చోరుఁ డొక్కింత ధర్మము చేసినంతమాత్రమున వానికిముక్తి వచ్చునా? ఛీ! నీవిట్టిచోరుఁడవని నే నెఱుఁగలేకపోయితిని.

రామ—నవాబుగారూ! నే నొనర్చిన చౌర్యకృత్య మింతయు లేదు. నేను శ్రీరామాలయనిర్మాణాదిసత్కార్యములకు వినియోగించిన ధనమంతయు మీదే యని లోకమున కెఱుఁగఁజేసియే యుంటిని. ఈ ధర్మమంతయు మీయదే. దీనికి ఫలము భగవంతుఁడగు రామమూర్తి మీకే యొసంగును. మీవాఁడనై నే నొనర్చిన యీసత్కార్యముల గ్రహింపవలయు. మీ రాజ్యంబున గోదావరీతీరంబున నుండి శ్రీరామచంద్రునకు నివాసమైన భద్రగిరి పుణ్యక్షేత్రమై యొప్పుట మీకుఁ గీర్తికరము కాదె. నేను వెచ్చించిన యీస్వల్పధనము మీ నగరున నొక్క నాఁటి ఖర్చుఁ దలంపుఁడు.

రాని—(కోపముతో) నీవు బ్రాహ్మణుఁడవు గాన బ్రదికిపోయితివి, లేకున్న నిట్టియకార్యము చేసినందుకు, నా కరవాలంబునకు నీశిరము బలిగా నీయవలసినదే. రాముఁడనియు గీముఁడని యు వెఱ్ఱిపలుకులఁ బలుకుచు దొంగభక్తుఁడవై యుండుటయు వంచించుటయే గాక సర్కారుపైక మంతయు వెచ్చించి సిగ్గుచేటవక యేల యీలీల నింకను బ్రదికియుంటివి? రాముఁడఁట! దైవమఁట! ఇట్టివాక్యము లింకను నీవిచ్చట నాడుచుంటివేని మాతురుష్కులు నిన్ను ఖండించి ముక్కముక్కలుగాఁ జేసి గ్రద్దలకు వైతురు.

రామ—ఖానువర్యా! నేను భగవత్ప్రీత్యర్థము మీ సొమ్మంతయు మీ పేరున వినియోగించితిని గాని నాసంసారమునకై వ్రియపఱచలేదు. మీరు నన్ను దూషించినను సమ్మతమే. కాని జగన్నాయకుండును, లీలామానవదేహుఁడును, శరణాగత

కాని బిరుదాంకితుండును నగు మా రామదేవుని మూర్తిని దూషింపవలదు. అయ్యది మీకు ధర్మముగాదు. ఇంతవఱకును మీరు హిందూమహమ్మదీయసమ్మేళన మొనర్చి రాజ్యపరిపాలన మొనర్చుచు యశము గాంచుచుంటిరి. తమ రాష్ట్రమున నెన్నియో మసీదులఁ గట్టించుట కెంతయో ధనము వెచ్చించిరి. మీరు వెచ్చించిన దానిలో సహస్రాంశమైనను భద్రాద్రి శ్రీరామాలయనిర్మాణమునకు నేను వెచ్చించియుండను. కావున నాయందుఁ జాలమువహింపక మన్నింపఁ బ్రార్థించుచున్నాను.

తానీ—ఇంతధనము వెచ్చించిన నిన్ను నేను మాటలతో విడిచిపెట్టుదునని తలఁచుచుంటివా! ఇప్పుడు నీవు మాకు పైకమంతయు చెల్లించెదవా! లేక చెఱసాల కేఁగెదవా?

జాఫర్—సబాస్. ఐసాహూభో!

రామ—(తానీషాను జూచి)

శా. రామస్వామిపదాంబుజంబు లెద నారాధించుచున్ సర్వదా
రామాజ్ఞన్ దలఁదాల్చి వర్తిలుచు మీద్రవ్యంబు నార్తులున్
రామస్వామికి నిచ్చి సేవకుఁడనై రాజిల్లుచున్నాఁడ నిఁ
కేమాడ్కిన్ ధన మీయఁజాలుదును మీకీవేళ మ్లేచ్ఛాగ్రణీ!

కాని భగవంతుని కరుణ యున్నచో ధనము సర్వస్వము మీకు చేరునని చెప్పఁగలను. దానికిఁ గాలపరిమితి మాత్రము కట్టజాలను. మా రామయ్యతండ్రి కేనాటికి దయవచ్చునో!

తానీ—నాకిదియంతయుఁ దెలియదు. నీవు మాకుఁ బైక మిచ్చువఱకును బందిగంబున నుండుము.

రామ—సీ. తనజయధ్వజనముద్యద్ఘోరవాతంబు
వైరిశ్రీకరదీపంబు లార్పఁ

దనశౌర్యభాస్కరోదయకాంతి శత్రుగ
ర్వాంధకారంబును వదలిచి వేయఁ
దనభేరిభాంకరణ నిఖిలారినృపాల
మండలిగుండెలు పిండిసేయఁ
దనసైన్యధాటికోద్ధతధూళి రిపుసేన
నుప్పునుచును వేగ నూదివేయఁ

తే. గీ. అఖిలలోకాండవిమలసామ్రాజ్యలక్ష్మిఁ
బాలనము సేయుచున్న నీవంటివిభుఁడు
రామభక్తుని నన్నుఁ గారాగృహమున
నుంచుటది ధర్మమందువే యార్యపాల?

హిచ్చకుఁడైన ఇహ్మాన్రత్రు మన్నట్లు నన్నా నీవు సాధింపఁదలఁచితివి! నా యందేదైన దోషముగలదా! (ఇంచుక యూరకుండి) తురష్కాగ్రగణ్యా! నే నీరీతి వచించుచుండుట చెఱసాలకు భయపడి యని తలంపవలదు. ఇదిధర్మము కాదని విన్నవించుకొనుచుంటిని శ్రీరామచరణపద్మారాధకుఁడనైన నే నావహాసియానికొఱ కెన్ని కష్టములయినను పొందుదును, పరమేశ్వరుని ప్రీతికయి నే నందుకష్టములన్నియు నాకు సౌఖ్యములుగనే పరిగణింతును. నిశ్చలానందచిత్తుఁడై శ్రీరాముని సేవించువాని కిఁక ప్రపంచసుఖములతోఁ బనిలేదు. అట్టివాఁడు నగరంబున నుండిననేమి! అరణ్యంబున నుండిననేమి! హంసతూలికాతల్పమునఁ బండిననేమి! కటికనేలను బండిననేమి! (ఇంచుక యూరకుండి) స్వామీ! మీచిత్తము. కారాగృహమున నుంచినను సరే—నన్ను ఖండించినను సరే.

ఉ. శ్రీలలనామనోహరుఁ డశేషగుణాకరుఁ డవ్యయుండు ది
క్పాలకిరీటదివ్యమణికాంతివిరాజితపాదపద్ముఁ డా

నీలగళార్చితుండు ఘననిర్మలతేజుండు రామమూర్తి నా
పాలిట నిల్చియుండఁగను భావమునందు విచార మేటికిన్.

తానీ—(ఎదుటఁ జూచి) అరె యాకూబ్! గోపన్నాకు జైల్ఖానేకే జావ్.
(సింహాసనమునుండి లేచి యావలకువచ్చి) జాఫర్ ఖాఁ! ఆవ్.
(ఇరువురును నిష్క్రమింతురు.

యాకూబ్—అరే గోపన్నగారూ! రండి. ఖైద్మెవుండాలి, బదాకహ్యా వనిచేశావునీవు. సర్కార్ పైకంత్వరగాయిచ్చేశావో తింటానహిం. నైతో పాదుషాసర్కార్ మాకీఖ లేజాతింటాక్. ముసల్మాన్లా తడాఖా తుంకు మాలుంనై. ఆవ్. జల్దీఆవ్. ముసాఫ్ బాత్ చెప్పి నావఁటే దేఖో! కాల్ మేక్యాహై? తర్యార్ హైఁ; మాలుం.

రామ—(తనలో) రామచంద్రా! నీవేతప్ప నితరదైవము లేఁడనినిన్నే నమ్మి, నీకై యింతయూ సర్కారుధనము వెచ్చించి, యాలయ ప్రాకారాదుల నిర్మించిన నీభక్తుఁడనగు నాకీకారాగృహవాసము వ్రాసిపెట్టితివా! నీసంకల్ప మెట్లున్నదో కనుఁగొనఁజాలను కదా!

సీ. ఒరుల ద్రవ్యముఁ గేను నొనరింపఁగాఁ బోను
పరయువతులపై భ్రాంతిఁ గొనను
స్వప్నంబునందైన సత్యంబు దప్పను
న్యాయమార్గంబు నెన్నండు విడను
విమలమా నీసేవ విడనాడి యుండఁగను
జనుల ద్రవ్యము మేలె కనుచునుందు
సాంగత్య మేవేళ సజ్జనావళితోడ
వితతులనొసఁద కీర్తిఁ జెంద

తే. గీ. పట్టినిర్మలచరితుండ నైన నాకు
నిట్టికష్టము విధియించి తేల నకట!

భవ్యకారుణ్యగుణధామ ! భవవిరామ!
రవికులాంభోధిసోమ ! శ్రీరామ!! రామ!

తండ్రీ ! నే నేదియో పూర్వజన్మమునఁ గొంచెము పాపము చేసికొని యుండుటచే నా కిట్టికష్టముఁ గూర్చితివి. కాకున్నచో, నన్ను రక్షింపవలయునని యుద్దేశమున్న రక్షింపఁజాలక యుందువా?

“ఉ. దీక్షవహించి వాకొలఁదిదీనుల నెందఱిఁ గాచితో జగ
ద్రక్షక ! మున్ను వాద్రిపద రాజతనూజ తలంచినంతనే
యక్షయమైనవల్వ లిడి తక్కటా! నా మొఱాలాలించి ప్ర
త్యక్షము గా వదేమిటికి దాశరథీ! కరుణాపయోనిధీ!”

యాకూ—రో శైతాన్! పర్కార్ పైకం గల్లంత్ కర్, ఆవ్!

రామ—రామా! చెఱ కేగుటకు సెలవిచ్చెదవా!

కీర్తన. నాదనామక్రియ—ఏకతాళము!

సెలవా మాకు-సెలవా యీచెఱ కేగ ! సెల!
సెలవా మాకిఁక - జలజసంభవనుత-
జలజాతనేత్ర - సజ్జనమిత్ర శ్రీరామ! సెల!
నీవాఁడ నన్నేలుకోవా - యిటు వేగ రావా-
సమయము కాన - రామయ్యా! సెల!
వాసిగ భద్రాద్రివాసా - వరరామ-
దాసహృదయనివాసా - రామయ్యా! సెల!

(అని పాడుచు భటునితో నిష్క్రమించును)

రంగము:—చెఱసాల.

[రామదాసుగారు విచారముతోఁ బ్రవేశము]

రామ—(తనలో శ్రీరాముని నుద్దేశించి) దేవా! రామచంద్రా! నా యందేమి యపరాధముఁ గనిపెట్టి నన్ను చెఱసాలశిక్ష ననుభవిం

గఁ జేసితివి! చతుర్గోగ్రవలభిత్సంవృతంబును, సాంద్రాంధకా
రచ్ఛటాన్వితంబును, ఘోరకృపాణపాణిభటనిర్నిద్రవిద్రావారం
బును నగు నీ కారాగృహము నాకు నీ పాదారవిందభజనమందిర
ముగాఁ జేసితివా!

సీ. కలిమి యిచ్చినపండ్లు చవిఁజూచి మోహంబు
 నిడు నల్పసంతోషి నీవు కావె
యట్టిచో నీచరణారవిందములనే
 భావంబులోఁ బలఁ బాదుకొల్పి
భజనసేయుచు నీకుఁ బాదపాద్యంబు
 చేతఁ గైంకర్యంబుఁ జేసినందు
కా! తండ్రి! యారీతిఁ గారాగృహంబందు
 నన్నుంచగాఁ జేసినావు; భళిర!

తే. గీ. యార్తరక్షణదక్షుఁడ వన్నమాట
 నిలుపుకొనుటన్న నిదియెనా నిర్మలాత్మ?
 దాసుఁడను వేడుకొనుచుండ దయను బూన
 వేల? రావేల? జానకీలోల! రామ!

మాటిమాటికిని జైకము నొసంగుమని యహంకారమును బూనినా యొ
 డల ననేకకర్కశకృత్యములఁ జేయుచున్న యాతురుష్కభటుల
 ముందు నిలువఁజాలకయున్నాను. రామచంద్రప్రభో! ఆర్తుఁ
 డనై నీశరణుఁ బొందిన నన్నేల రక్షింపవు? నీవు కృపాసాగ
 రుండవే!

మ. అతసీపుష్పసమప్రకాశ! పరిపూర్ణానందసంగోహ! సం
 తతసీతాహృదయానివాస! జలజాతప్రోద్భవాధీశ! యా
 యత పాపౌఘవినాశ! భానుకులటీకావేశ! సర్వేశ! నా
 మతియం దెప్పుడు నిల్వుమీ కృపను రామా! భక్తకల్పద్రుమా!

మహానుభావా! యమకింకరసన్నిభు లగునీతురుష్కుల దండనలకు
దాళఁజాలకయున్నాను.

సీ. సర్కారుపైకంబు జ్ఞూడఁగా దేవురే"
యనుచుఁ గోపమున దూషించినారు
"దేవురే పైస పై దేఖొ తమాషా" యంచు
మోటులాటీలచే మోదినారు
"రామ్డుకైసా తుమార సయినా దేతహం
దేత్తా" యనుచుఁ బడఁదిట్టినారు
"నిల్వొ తే తేకూబ్ నిల్చికూటాను దే"
యంచు మించి పరాభవించినారు

తే. గీ. క్రూరమతులైె తురుష్కులు కొంటెలగుచు
నింక రక్షింపరాకున్న నేమిసేతు
సకలసజ్జనమందార! యఘవిదూర!
రమ్య గుణహార! శ్రీదశరథకుమార!

మహానుభావా! చతుర్దశభువనపరిపాలా! నీనిమిత్తము నేను వెచ్చించిన పైక మెంతయుంగునందాక, బందిగంబునందే యుంచు మని తురుష్కచక్రవర్తి యాజ్ఞ. నే నాపైక మెట్లు చెల్లింతును, ఎట్లు చెఱనుండి విముక్తుఁడ నగుదును,

భటుఁడు—(రామదాసుగారిని జూచి) ఏబ్రాహ్మోయ్! మాకే రాత్రి పగల్ నాగాల్ కొఆకేస్తుందావ్. నోరుమూసుకొనిపండుకొనేది లేదూ. రామ్డూ! రామ్డూ! యని యేడ్సేతో ఫాయిదా క్యాహై. రామ్డూ లేదు-దేమ్డూ లేదు.

రామ—ఓ తురుష్కభటుఁడా! నేను శ్రీరాముని భజించుకొనుటకూడ మీకే కష్టముగనున్నదా! నాయనా! నేను మహాకష్టములో నున్నవాఁడనుగాన, భగవంతుఁ డగుశ్రీరామచంద్రమూర్తి

నన్నుద్ధరించునని వేడుకొనుచున్నాఁడ.

భటు — వేడుకొంటున్నావు, నవ్వుకుంటూన్నావు. రామ్దాకు మహర్బానినై. ఆయేతో, జైలు మే భోత్ కష్టం మీకుయెందుకు, నీకు మింగిన సర్కార్ పైకం రాము యిస్తాడువోయ్. రామ్దాకో

రాము — తలఁచుకొన్నచో రాముఁడు వైరమంతయు మెసంగి, నన్ను రక్షింపఁగలఁడు. అతని నీరసలఁతిగఁజూడవలదు. సకలసృష్టి స్థితిలయంబులకుఁగారణుఁడు. ఆదిమధ్యాంతరహితుఁడు. అవ్యయుఁడు. అప్రమేయుఁడు. మోక్షకర్త —

భటు — బిసారోత్రేక్యా రే! రామ్దాసూ మస్నికామవోయ్. అట్లా చెప్పు. అమరాజ్, మాకీ మాలుంకే. ఐదాఅద్మీ సీకుదొంకాదు. హాకే అమ రద్బిస్తాడ్ వోయ్,

రాము — మాదైవమగు శ్రీరాముఁడు నిజమైనమానవుఁడని నీవు తలంచవలదు. దుష్టులవధించి భూభారము దీర్చునిమిత్తము మానవుఁడై పుట్టినాఁడు. అతనిమహామహిమ నెఱుంగుటకు బ్రహ్మాదులకైనను దరముకాదు.

సీ. మనువంశతిలకుఁడై మహిమీఁద జన్మించి
కౌశికమానియాగంబుఁ గాచి
శివువిల్లుఁ దున్మాడి సీతనుఁ బెండ్లాడి
జనకాజ్ఞఁ గైకొని వనుల కేగి
ఖరదూషణులఁ గ్రోలి ఖరకరసుతు నేలి
వాలిని నొకకోలఁ గూలనేసి
మించి హనుమంతు మన్నించి జలధి దాఁటి
శంక యింతయు లేక లంక కేగి

తే. గీ. రావణాదుల ఘోరసంగ్రామమందుఁ
గూల్చి విమలయశంబుఁ గైకొన్న రాముఁ

దాదినారాయణస్వామి యగుట నిజము
కేవలము మానవుం డాట కేళి సుమ్ము.

భటు—ఎందూక్ ఫూరికే గోలా సేస్తావు. మీరాముడ్కీ యాగహీంకు లడాయి సేపిస్తావ్! ఎక్వా తక్వా మాకీ దేక్తా!

రామ—(తనలో) ఈయవివేకులు రాముఁడన నేమో! గహీం మన నేమో తెలియుంగుదురా?

[యాకూబ్, హుస్సేన్ ప్రవేశింతురు]

యాకూ—(రామదాసుగారినిజూచి) క్యాజీ! గోపన్నసాబ్! పైసా సర్కార్కీ యిస్తావు లేదూ. ఒక్కబాత్ బోలో. లేకపోతే మీకీ పర్మాం తియ్యమని హుజూరు హుకుం క్యాబోల్తే?

రామ—సర్కారులారా! ఏల యీలీల మాటికిమాటికిని నన్నుఁ బైకమి మ్మని బలవంతపఱచెదరు? శ్రీరాముఁడు నన్ను దయతోఁ గాచినప్పుడు గాని మీ పైకము చెల్లింపఁజాలనని యాధిగాఁ దెలిసికొనుఁడు.

భటు—రామ్మా రామ్మా అని మన్మల్కి సొర్గయా చేస్తుండావు జామ్మా:

హు—మాకీ పైకంపంగతి అడిగేతో, భోత్ జబర్దస్తీగా మాట్లాడు తావు యేంవోయి!

యాకూబ్—సర్కార్ సికి సఫాయిసేయ్యాల అని మాకీ హుకుం యిచ్చి వుండాక్. (భటునిజూచి) ఏ దర్వాజా కోలో రే!

భటు—(చెఱసాల తలుపు తీయును)

యాకూ—(రామదాసును జూచి) దివానాలా నిల్చుకొవు యేం. ఇద రావు జల్దీ. (రెక్కపట్టుకొని యావలకు యీడ్చుచున్నాఁడు.)

రామ—హా! రామచంద్రా! భక్తపరతంత్రా!

చ. కటకట! రామచంద్ర! ననుఁ గావఁగదే యిటు వేగ రాఁగదే
కుటిలమనస్కులై రిపులు క్రూరభయంకరతర్జనంబులన్
పటుతరరోషభీషణత బాధలఁ బెట్టఁగఁ జాలఁజాల నీ
పటువిశిఖంబులం దునిమి పాఱఁగఁ దోలవె జానకీపతీ!

యాకూ—ఏబామ్మన్‌కు పకడో రే.

హుస్సే—(రామదాసును పట్టుకొనఁగా యాకూబు కొఱ్ఱతోఁ గట్టుచున్నాఁడు.)

రామ—శ్రీరామమూర్తీ! నీ వెచ్చటనున్నావు?

శంకరాభరణము—రూపకతాళము.

రక్షింపు మిదియేమి రాచకార్యము పుట్టె రామచంద్రా, నన్ను
రక్షింపకున్నను రక్షకు లెవరింక రామచంద్రా।
అప్పులవారిదే అరికట్టుకున్నారు రామచంద్రా, స్వామీ
చెప్పశక్యముగాదు చక్షుర్గోచరమాయె రామచంద్రా। రక్షిం॥
కుక్షిలో మీమీద కోరిక పుట్టెను రామచంద్రా, స్వామీ
ఇక్ష్వాకు కులతిలక యికనైన గావవే రామచంద్రా। రక్షిం॥
పక్షివాహన నన్ను పాలించి దయజూడు రామచంద్రా, స్వామీ
అక్షయకటాక్ష అభిమానముంచవే రామచంద్రా। రక్షిం॥
అధికుని చేపట్టితి అడ్డమమనుకొంటి రామచంద్రా, స్వామీ
అధములకన్నను అన్యాయమైపోతి రామచంద్రా। రక్షిం॥
భయమేమి నే రామదాసుఁడ ననుకొంటి రామచంద్రా, స్వామీ
భయము బాపి బ్రోవు భద్రాద్రిపురనిలయ రామచంద్రా। రక్షిం॥

హుస్సే—ఈ దేవుడ్నీ యేడ్వకపోతే సర్కార్ పైకం యియ్యరాదూ వోయ్; (కొట్టుచున్నాఁడు.)

రామ—హా! రామ! దైవతలలామా! శరణన్నవారిని గరుణించి రక్షించు మహానుభావుఁడవు నా మొఱ నాలింపవేల; ఈ దుష్ట

రతురుమ్మలు పెట్టు బాధలకు నే నెట్లు తాళుదును. దీనులకు దిక్కైన నీ విట్లుండ నాకు దిక్కు కావేల ?

చ. "కుక్షి నజాండభాండములు లోనఁగూర్చి చరాచరజంతుకోటి సం
రక్షణసేయుచుంటివి, పరంపరగాఁ దనయుండ నైన నా
రక్షము నీవు గాఁ దగదె పామరుఁడన్ గరుణించు మోజగ
ద్రక్షక! కర్త నీవెకద దాశరథీ! కరుణాపయోనిధీ!"

ఉ. నను నొకయల్పజీవిగ మనంబుల నెంచి దురాత్ము లక్కటా!
తనువున రక్త మొల్కునటు దండన సేయఁగసాగినారు; నీ
ఘనకృప నాపయిన్ బఱపి క్రన్నన వీరిని బాఱఁద్రోలి నా
తనువును గావవే యికను తాపనమందితి! జానకీపతీ!

ఈ యమదండనలనుండి నన్ను శీఘ్రముగ విముక్తుఁ జేయుము. ముప్పిరిత్రాళ్ళను నన్నుఁ గట్టి నా తేజం బెల్లఁ దూల, దురుక్తులం బలుకుచు, సర్కారు పైకముఁ జెల్లించుటకుఁ గొరడాలతో బాదుచున్న వీరభటులకు నాయందు మంచిబుద్ధినిఁ బ్రసాదింపుము. ఈ సమయంబున నీ శరణాగతత్రాణబిరుదంబు దాఁచుకొనకుము.

శా. గంధేభేంద్రము నీరు ద్రావఁగ మహాగ్రాహంబు తత్పాదముల్
బంధింపం ధృతిఁదూలి ముక్తికరోపాయంబు లేకన్ జగ
ద్బంధున్ నిన్నుఁ దలంపఁ జక్రమున నక్రున్ మహాహ్లాదగు
ర్వాంధుం ద్రుంచి గజంబుఁ గాచుగతి నన్ రక్షింపవే రాఘవా!

హుస్సే—(యాకూబునుజూచి) అరే—క్యారే—గోపన్నాకు కొట్టితే నాకు వొళ్ళూ మంటల్ పెట్టుందాయి నాకీ కొట్టడానికి పానా భయం వేస్తుంది.

యాకూ—హాంకూబీ హైసా హై—నీకంటె మాకీ నిండా మంటల్ గా వుంది. (రామదాసుగారినిజూచి) అరే బామ్మన్ ! నీదివాళ్ళు కాదు వోయ్-తక్కుగుండు. మాకీ దెబ్బల్ తగలలేదూ వోయ్.

రామ—భటులారా ! మీదెబ్బలు న న్నేమి సేయును.

చ. దినకరవంశమందు ఘనదేవత లెల్లరు వేడఁ బుట్టి, య
మ్మునిమఖ మేలిమి, జానకిని బొందుగఁ బెండిలియాడి, తండ్రికై
వనముల కేగి, దేవరిపుసంఘుల దైత్యులఁ గూల్చినట్టి రా
ముని మది నమ్మియుండఁగను బొందఁగ నేల భయంబు నా కికన్.

యాకూబ్—అరే మాలుస్సేన్ ! ఈయన్కి కొట్టికే కుచ్ ఫాయిదా లేదు. గోల్కొండకైకం వచ్చేదిలేకు ఉమంగకి మనము తానీషా సర్కార్కి పోలేంగే, వారి దిల్కే వున్నట్లు సేస్తార్. అవ్ జల్దీ జావుంగా.

మాలుస్సేన్—ఈబొమ్మన్కి మళ్ళీ కైదుమేవుంచిపోదాము. (రామదాసును మరల కైదులోఁబెట్టి భటుని జూచి, అరే ! ఈసంగతి మాకీ తానీషా పాదుషాకి తోల్కెకు జానే! నీకీ యిక్కడ జాగ్రత్తగా పారాయిస్తూవుండు,

(ఇరువురు నిష్క్రమింతురు)

భటు—(తనలో) ఇది భోత్ ఆశ్చర్యంగా వుంది. గోపన్నాకి దేహంమె దెబ్బల్ తగ్లవ్వా ! మాకీ జరా సోజా కే. (కంపుకొనును)

రామ—(తనలో) దేవా ! వైకుంఠవాసా ! నీశ్రీభావ మతిచిత్రమైనది. దాని నెఱుంగుటకు బ్రహ్మదులే శక్తులు గానప్పుడు మానవమాత్రుఁడ నగు నేనెంతవాఁడ !

మ. కొరడాలన్ గరమందుఁ బూని యటు గొంకుం జంకు లేకుండ, దు
ర్భరకోపంబున నన్ను దుర్మదులు దర్పంబొప్ప గొట్టంగ, ని
వర కారుణ్యకటాక్షవీక్షణసుధన్ వర్షింపఁగాఁ జేసి నన్
బరిరక్షింపఁగఁ జాలినావు ; వరదా ! భద్రాద్రిరామప్రభో !

తండ్రీ ! ఇట్లే నాయందు నిరంతరమును దయఁబూని రక్షించుచుండుము.

అరే! క్యాబాత్ బోల్తేతూ! గోపన్నాకు ఛోడ్తే క్యా! ఫుస్కా మాల్కే
కువాస్తే తుంజాతాన్ హై క్యా! తూ! బద్మాష్—సుసాహిబ్‌సర్కారీ
కు ఖబర్ దార్తే-చలో!

రామ—(ఎదుటఁజూచి) ఆహా! ఈయాశ్చర్యము లేదు! (తలంచి)
అదిగో! తానీషా దండధారి మహోరగంబుకరణి మండిప
డుచు, భుజాదండంబులు సాఁచి, పెటపెట మని పండ్లు కొఱు
కుచు, నిజచరణ సంఘట్టనంబున శిలాతలంబు బ్రద్దలువార
నన్ను దండించుటకు తురుష్క భటులతో నిట్లు వచ్చుచున్నాఁడు.
ఓ దీనరక్షామణీ! రామచంద్రా!

మ. భటులన్ వెంటను బెట్టుకొంచు నకటా! పాదాతురుష్కుండు దాఁ
జటులాకారాకృతి వచ్చుచుండె నదిగో! స్వామీ! భయంబయ్యెని
ప్పుడు లింకన్ గృపఁ జూడ నన్నరసెదో? యేభంగిఁ దానిపుడున్
గుటిలత్వంబును మానఁగాఁ గలిగెదో? కోదండరామప్రభో!

[అంత తానీషా భటులతోఁ బ్రవేశించును.]

తానీ—వీరభటులారా! యీకారాబును, పాల్వంచను గోపన్నను దం
డించుటకు భయంబందుచున్నారంట! కారాగృహమున బంధింపఁ
బడినవానిని జూచి యింత భయంబందిన యీ మహావీరు
లెప్పుడయిన నవసరమువచ్చినప్పుడు రణరంగంబునఁ యుండేమి
సేయఁగలరు? (కారాగృహమందుఁ బడుకొనియున్న భటుని
జూచి) అరే! సోతే క్యారే!

భటు—(తొందరగాలేచి తనలో) అరే—వాహ్! ఎంతపనిచేశాము.
పాదుషా సర్కారువచ్చినారు. వీరు వస్తారని మాకి తెలిసింది
లేదు—(ప్రకాశముగా) జీ! సర్కార్! సలామాలేకుం.

తానీ—తుంక్యాకు సోతేకువాస్తే ఆయేక్యా!

భటు—సైసై సర్కార్—రాత్రి మాకు నిండా నిద్రసై మహారాజ్!
గోపన్న రాంరాం మాకొంక తీస్తూవుంది పాదుషాసాబ్!

తానీ—(రామదాసునుజూచి) గోపన్నా!

చ. పరధన మంచు నెమ్మదిని భావనసేయక మాధనంబు దు
ష్కరితుఁడవై హరించి జనసంఘము దిట్టఁగ సిగ్గు లేక, యీ
కరణిని బందిగంబునను గాసిల నేమిటి; కింకనైన న
త్వరితగతిన్ ధనం బిడుము తప్పకవిన్ జెలుముత్తుఁ జేసెదన్.

ఉ. భానువంశమందు మణిపూసవిధంబున జన్మమంది, య
భ్యాసము జేసి విద్యలను భవ్యతరం బగు పేరు గాంచి, నిక్
నీసరివారు నవ్వ నవసిక్తి పైకము వెచ్చఁబెట్టియుం
గాసిలుచుంటి వీడెలను గాఁగల కార్యము లేమి తెల్పుమా?

నీవు మాపైకమునిచ్చువఱకును విడువను. నాపైక మిచ్చెదవా లేదా?
ఇంక నాభటులు నిన్ను సైపరు—నీప్రాణములఁ దీయుదురు.
ప్రాణములపై నాశ కలదేని సత్వరముగ నీవు వెచ్చఁబెట్టిన
రూకలఁడలను పొసంగుము.

రామ—తానీషాగారూ! అనవసరముగ నన్ను దూషింపవలదు. నేను
మీధనంబును బుద్ధిపూర్వకముగ హరింపలేదు. నా యాలుబి
డ్డలకు వస్త్రములఁ జేయించలేదు. గృహములఁ గట్టించుకొనలేదు.
సర్వము శ్రీరామార్పణము జేసినాఁడను. నేనొనర్చిన యీ మహ
త్కార్యమునకై సంతసించుటకు మారుగాఁ, గినుకవహించి
నన్ను బందిగంబునఁ బడవైచి బాధలను బెట్టినందువలన మీకుఁ
బ్రయోజన మేమియున్నది! శ్రీరామచరణసేవకుఁడనైన నేను
వెచ్చించిన యీధనము—భక్తపరతంత్రుఁడగు నా భగవం
తుఁడు నన్నుఁ గారాగృహ విముక్తునిఁగా జేయఁదలఁచెనేని—
యాతఁడే నాకుమారుగ మీ కొసంగవలయును. కాని, నేను

మూర్తిము మీకివ్వఁ దానంగఁజాలను; ఇదియే నానిశ్చయము.

ఉ. కొట్టినఁగొట్టు మయ్య నృపకుంజర! యింకిట నెట్టిబాధలన్
బెట్టినఁబెట్టు మయ్య మది భీతిని బొంద నొకింతయైన ని
ప్పట్టున జానకీరమణు పాదసరోరుహ చింతనంబునన్
గట్టిగఁ బట్టివాఁడ మదిఁ గాంచఁగ నేల భయంబు శిక్షకై?

మీ—రెట్టికష్టములు నాకు ఘటిల్లఁజేసినను కరుణాసాగరుఁడు ఆర్తావను డు—నన్నుఁ గన్నతండ్రి—నాయిలవేల్పు—ప్రభాకరవంశ రత్నాకరపూర్ణసుధాకరుఁడు—అగుశ్రీరామమూర్తి నన్ను నుగ్రహింపకపోఁడు. అట్టియెడ నేను చింతింపనేల?

కాసి—ఏమి నిర్ధైర్యము! నిన్ను రాముఁడు రక్షించునుగా! బూటక మువారించుమని శ్రీరాముఁడే బోధించినాఁడేమి! ఇట్టివానినే నా నీవు భగవంతుఁ డనుచుంటివి. భక్తరక్షణాకరాయణుఁడగు వాఁడైన నిన్ను మా భటులు బాధలు పెట్టుచుండఁగాఁ జూచి యూరకొననేమి? మునికలధాక కోర్కెకునుల దండకారణ్య ములప్రాంతములకుఁ బోయెనాఁడేమి?

రామ—దేవా! మా రామయ్యతండ్రిని నీ వలెఁ దిగ నిక్షింపవలదు. భక్తుల కష్టములు తనకష్టముగ భావించుకొని రక్షించువాఁడని తలఁపుఁడు. అంతియేగాని, యాతనినొక్క సామాన్యనరపాలు నిగాఁ దలఁపవలదు. ఆతని మహామహిమ మీకేమి తెలియును. సనకసనందనాదిమునులును, బరమేష్ఠిప్రముఖాదిదేవతలును వర్ణింప శక్తులుగారఁట!

శా. మీనంబై జలరాశిఁ జొచ్చియును బల్మిన్ సోమకుం ద్రుంచి వే
దానీకంబును దెచ్చి యబ్జభవశక్రాదుల్ సుఖంబంది బ్ర
హ్మానందంబును బొందఁజేసిన జగన్మాన్యుండు లక్ష్మీశుఁ డా
శ్రీనారాయణుఁడే రఘూద్వహుఁడుగాఁ జింతింపు మ్లేచ్ఛాగ్రణీ!

అమృతమునకై సురాసురులు పోరాడునప్పుడు మంథరపర్వతంబును
వీపునఁ దాల్చిన యాకూర్మమూర్తియే రాముఁడు.

మ. కనకాక్షుండు వధూటీలోకకుఁడై క్ష్మాచక్రమున్ జాపఁజు
ట్టినచందంబునఁ జుట్టుచుండఁ గని కుంతిభూతచిత్తంబుతో
జనసంతాపనివారణంబునకునై సౌకర్యరూపంబునన్
దనుజున్ ద్రుంచు రమామనోహరుఁడె సీతానాథుఁగా నెంచుమా.

శా. గంభీరం బగురూపుఁ జెంది నసురున్ ఖండింపఁగా నెంచి యా
యంభోజాసనరుద్రులెల్లరు ఘనాశ్చర్యమున్ బొందఁగా
స్తంభంబందున నుద్భవంబయి మహాదైత్యున్ సురల్ మెచ్చఁగా
దంభప్రక్రియఁ జంపు నాహరినె సీతాకాంతుఁగా నెంచుమా.

మ. వడుగై యాచకుఁడౌచు నెల్లజనముల్ వర్ణింప బ్రహ్మాదులున్
గను మోదింపఁగ దానవేంద్రు బలినిన్ గానంగ నేతెంచి యా
దనుజుల్ దానము వేఁడి పుచ్చుకొని భూమ్యాదిత్రిలోకంబులన్
గను సొం పొందఁగ నింద్రు కిచ్చినరమాకాంతుండు శ్రీరాముఁడే.

తననిజకుఠారధారాహతిని నిరువదియొక్కమారులు సమస్తక్షత్రి
కాంతారమును బరిచ్ఛేదించి తదీయకళేబరములను నిర్జరలో
కంబునకు సోపానములుగఁ జేసి, తద్రుధిరముచేఁ బితృక్రియం
దీర్చిన పరశురాముఁడే శ్రీరాముఁడుగ భావింపుము.

మ. యదువంశంబునఁ బుట్టి శైశవమునం బాసంబుమందన్ యశో
ద దయం బెంచి వినోదలీలలను మోదంబందఁగాఁ జేసి దు
ర్మదకంసాదులఁ ద్రుంచి యాదవుల సన్మానించుచున్ రుక్మిణీ
మదిరాక్షిం గొనినట్టి శ్రీహరిని రామస్వామిఁగా నెంచుమా.

శ్రీరాముఁ డవతారపురుషుఁడు ధరాభారము వాపుటకు దేవతలు
ప్రార్థింపఁగా రవివంశంబునఁ బ్రాదిర్భవించినాఁడు.

మ. అరవిందాప్తకులంబుఁ బావనము సేయంగాఁ బఙ్క్తికంఠాది దు
ర్భరదైత్యాళినిఁగూల్ప దేవతలు సంప్రార్థింప విష్ణుండె యీ
క్ష్మరతిన్ రాముఁడుగా జనించి సురలోకద్వేషులం ద్రుంచి స
త్కృతులన్ గాచెను సర్వలోకముల నిక్కం బిద్ది మ్లేచ్ఛాగ్రణీ.

కాసి—యీ రాముని మతిచెడ యులసిపోయితివి. నేఁ డీ మూఢైక సాయి సంగదా? లేక నిన్ను మాయిచ్చవచ్చినయట్లు సేయుమందువా?

రామ—హాహాహాహా! మీ రేమి చేసినను సరే; వేదములకు బద్ధుఁడను.

కాసి—కానివ్వు. నిన్ను బాగుఁగా పెట్టినచో నీ రాముఁ డడ్డమువచ్చి మా కాలాలకు పైకము నిచ్చునేమో చూచెదను. (భటులను జూచి) భటులారా! తగని నాముందగ్గంచెలపై నడిపింపుఁడు.

భటు—అవ్. ఈ గాలాకు ఫాజార్ తీస్తాం. (లాగుచున్నారు.)

రామ—

సీ. కావాడఁగా రాఁడె కామిరాజు మొదలిని
మాగిఁ దున్నాడిన మహితగుణుఁడు
అడ్డపడఁగ రాఁడె యనురాగమునిఁ గూల్చి
త్రిల్లోక నేలుకృపాకరుండు
రక్షింపఁగా రాఁడె యతఁ యవనములన్
పాంచుకత్నికి నిచ్చు భవ్యయశుఁడు
భయము వాపఁగ రాఁడె నయచరితుండు వి
భీషణు నేలినవీరమూర్తి

తే. గీ. అక్కటా! నాదు ప్రార్థన మాఁకించి
భక్తరక్షణబిరుదంబు బయలుపెట్ట
రాకయుండునె నన్నుఁ బ్రోవఁ బ్రాకటముగ
రమ్యగుణమూర్తి భద్రాద్రిరామమూర్తి.

ఓ దేవాదిదేవా ! సీతారామచంద్రప్రభో! నను రక్షించుపరమాత్ముఁ
డవు నీవే యని నమ్మియుంటిని. నీవు రక్షింపకున్న నాకెవ్వరు
రక్షకులు. నీదాక్షిణ్యము నాపైఁ జూపుట కిదియే సమయము.
భక్తుఁడనైన నన్ను విడనాడవలదు. నే నేమియు నీయెడల నప
రాధముఁ జేసియుండలేదు.

భటు—జల్దీ ఆవ్. సూస్తావేమి! ఈముళ్ళకంచెల మీద తొక్కు.
(ముళ్ళకంచెలపై నొక్కించుచున్నారు,

రామ(—రాముని నుద్దేశించి)

సాకీ.

హే సచ్చిదానందపరాత్పరతారకబ్రహ్మస్వరూపా
హే బృందారకబృందవంద్యమానసందీప్త చరణారవిందా
హే ప్రభాకరవంశరత్నాకరపరిపూర్ణసుధాకరా
హే భక్తజనసంరక్షణదీక్షాకటాక్షా
కడు గినుకవహించుచు మలకలు నాకిడు బాధల
పడి దోలుము రక్షించుము నీపాదంబుల నెరనమ్మితి హా!
(ముండ్లపై గంతరగా నడచుచున్నాఁడు.)

భటు—అరే! ఇదియేం తమాషా! (కానిపానుజూచి) జీ! సర్కార్!
తమాషా కైసీహై దేఖో!

రామ—శ్రీరామదేవుని యనుగ్రహమున నా కీముండ్లు పూవులవలె
మెత్తగ నున్నవి. (శ్రీరామునుద్దేశించి) మహానుభావా! ఇంత
వఱకును నాశరీరమున కలసట గలుగకుండ రక్షించుచుంటివి.
నన్నిప్పుడీచెఱనుండి విముక్తునిగాఁ జేసి నీచరణదాస్య మొసం
గదవు!

చ. అగణితజన్మజన్మహరితాంబుధిలో బహుదుఃఖవీచికల్
దెగిపడ నీదలేక జగతీధవ! నీపదభక్తినావచేఁ

దగిలి శరీరకర్శనము దండనచే ననుభవింపఁ దీర్పవే
తగ నవుడిక్కుల న్వెదక దాశరథీ! కరుణాపయోనిధీ!

ఈశిక్షలు నన్నుఁబొందకుండ నెట్లుగరుణించుచుంటివో యట్లేనీవు లీల
చినచో దెబ్బయిముక్తిఁ గూడఁగల్పింతువు. కాని, యేకారణము చేతనో గాని యింతవఱకును నాయందుఁ గటాక్షము వహింపక యున్నావు. కానిమ్ము. పూర్వజన్మమున నేను జేసిన పాపమెట్టిదో యనుభవించవలయునుగదా! రామా!

కాని—(భటులనుజూచి) ఇతనిని బాధించుట నేటి కాఁపుము. రేపు మఱియొకవిధముగ శిక్షింతము. మరల నితనిని బందిగంబునఁ బడ వేయుఁడు.

(నిష్క్రమించును.)

భటు—అచ్ఛా! సర్కార్. (రామదాసునుజూచి) రేపు మళ్లీ మాకి వచ్చేటప్పటికీ వైకం యిచ్చేమార్గం చూడు. లేకపోతే నీకి తర్వాగ్సే ముక్కలముక్కలు సేస్తాం. ఆవ్ బందిఖానాకు.

(అందఱు నిష్క్రమింతురు.)



రంగము:—చెరసాల

(రామదాసుగారు ప్రవేశము)

రామ—(స్వగతము) హే! కౌసల్యానందనా! భక్తపారిజాతమా! నే నన్నార్తికష్టంబుల ననుభవింపవలయును తండ్రీ!

మ. పగలున్ రాత్రియు నిద్రలేదు; తనువున్ బ్రాణంబులుం డస్సెఁ; హా!
పగసాధించుచునుంటివో యకట! నా ప్రారబ్ధ మిట్లుండెనో?
జగమెల్లన్ గని నన్ను నవ్వఁగ నెవర్పన్ జూచినా వేల? యో
ఖగరాడ్వాహన! సాధుదీనజనరక్షా! జానకీనాయకా!

అంధకారబంధురమై సమస్తసంతాపములకును నిలయమై యున్న

యీ కారాగారమే నాకుఁ జెఱసాలగఁ జేసితివా! నేను నిరంత
రము నీ కైంకర్యమున్న పూజలకుఁ బ్రీతిఫల మందితినా!

సీ. మకరంబును మాయించి మత్తేభనాథుఁ
        గాచినయట్టి సంపూర్ణకరుణ
ప్రహ్లాదు రక్షింప నహితుఁడౌ రాకృతి
        నారసింహుండ వౌ నాటిప్రేమ
గుహుని సద్ధర్మస్వాగ్రహమాని సంభావించి
        రక్షించు భక్తానురాగగరిమ
శబరి నాఁడటంచును భావించకఁగాఁ బోక
        యలవిభీషణుఁ బ్రోచు నంఘ్రిప్రేమ

తే. గీ. పరమభక్తుఁడనైన నాపైన నేఁడు
        చూపకున్నావు నేఁ జేయునట్టి కేలు?
        నిరవధఘనశరీర! నిర్వికార!
        రఘుకులోద్ధార! గుణధీర! యఘవిదూర!

దేవా! భద్రాద్రిపురమునందే యనుదినంబును బరమపావనమైన గోదావరీనదియందు స్నానము సల్పి, పరమభక్తిని నీచరణ సేవను జేసికొనుచు, నిరతమయానందభావమునఁ జెలంగుచుండిన నన్ని మ్లేచ్ఛమధ్యమునఁ బడవేసితివా! అనవరతము నీభక్తు లనాదరించు నాశ్రితవారాధనంబులయందు, మ్లేచ్ఛభటహుంకారంబులును, నుచ్చరింప నలవిగాని దూషణములును బడవేయుచుంటివా! రామచంద్ర! భద్రాచలపురమునకు తహసీలుదారుగాఁ బోయి, నీపేరుఁ బ్రఖ్యాతమవునట్లుగఁ జేయుటకు విధివశంబున వేడిగండిగుండుటయందుఁ బడి నాతనూజాతుని పునర్జీవితునిఁ జేసి మహానందముఁ గూర్చిన దాక్షిణ్యాంతరంగుఁడవైన నీవు నన్నేల కరుణింపరావు!

మ. చెలువౌ చెక్కిలి నీరయందము గోవగచు రాజీవాక్షికై యేడ్తునా
నిరతంబున్ ముకిలించు జాపురాముఱున్ చిత్తంబునం దెంతునా
కరుణానిత్యా నన్ను నీ పనిమదిన్ గాంక్షించి చింతింతునా
యరవిందాక్షకులాబ్ధిశీతకర! రామా! దైవచూడామణీ!

భటు—(తనలో) ఈబొమ్మన్ని యెప్పుడూ రాముడ్ని మఱచేదిలేదు. బడాయిన్నివున్నాడు. మాకే మొదటా యీరాళ్ల తిట్టామ్. ఈయన పద్యనూది గాభాళిద్దాం. హుకుంలేక లేకుండా యీయన్ని మాట సెప్పరాదు. తానిషాషాహుషా యీయన్ని యిడ్నిపెట్లో బాగావుంటాది. తిప్పల్ పెట్టెలో ఫాయిదా లేదు. ఈయన్ని నూస్తే మాకే భయమేసి ఒకమూలగాంరాం సెప్పా మూలపోగయా. ఈయన మంచిమన్సి. ధ్యానం యీయన దిల్మేవున్నాడు. (ప్రకాశముగా) అరే! గోపన్నగారు! మీకే నూస్తే మాకు సిండా ఖుషీఅవుతాది. రాతిర్ మీకు తెలూకు ల్లే యేద్వలేరు వోగ్. తుమారాపాస్మే కూచ్ మంత్రిం తంత్రిం హై యేక్యా!

రామ—ఓయిభటుడా! నేను రామదాసుడను. ఆమహానుభావుడు నిరంతరము నాకు సహాయుడై రక్షించుచుండును. అట్టి నేను యమకింకరులకైన జంకను, యముడైన ధిక్కరించెదను. అమ క్షుద్రవైభవమునైన లక్ష్యము సేయను

భటు—రాముడు పేరు సెప్పేతే అంత బలర్ దస్తు వస్తుంది ఓ! అది యేమి గొప్పది సాబ్.

రామ—శ్రీరామనామమునకు తుల్యమైనది మఱియొకటి లేదు. అది మహారుచికరమైనది. ప్రహ్లాద నారద పరాశర పుండరీకాదులను గాచిన దదియే. అప్రతిమపావననామము కదళీ ఖర్జూరాదిఫలములకంటెను, నవరస పరమాన్ననవనీతములకంటెను,

కనక జంబూ ద్రాక్షా ఫలరసములకంటెను, రుచికరమైనది. సారములేని సంసారవారాసిఁ దరించుటకు నౌక. రామనామంబును సర్వకాలసర్వావస్థలయందు దృఢంబగుభక్తినిఁ బాడిఁ స్తుతిసేయుచుఁ బూజించెడు భక్తబృందమున కెట్టికొఱతయు నుండదు.

భటు—అచ్ఛా! గోపన్నసాబ్! మాకీ రోజూ రాంరాం అంటాము. దానిమే యేమితమాషావుంది మాస్తాం. హాంక్యా మందేహం. మీరాముడికి మాకు చెప్పితే మాకులంమే భోత్ తంటా ఆతేనై. దానికి యేమిచెప్తార్!

రామ—మహాత్ములట్లు తలంతురు. అందరి రహస్యమును గుర్తెఱింగినవారికీభేదమే ముండదు. భగవంతుఁ డందఱికిని నొక్కఁడే. కాని; యాయామతసాంప్రదాయముల ననుసరించి వేలువేలు నామములతో భాసిల్లు సద్దేవాదిదేవుని ననేకవిధములఁ బూజించుచుందురు.

భటు—(ఎదుటఁజూచుచు) క్యాజీ! గోపన్నా! మీకీ దేఖ్నేకువాస్తే హర్కారీ ఆతే. వీళ్ళు మళ్ళీ యేమిచేస్తారో మీకీ నాకీ నిండా భయంగావుంది. మాట్లాడకుండా హిక్కాకూర్చుంటాం మేం.

[తురుష్క హర్కారులు ప్రవేశింతురు]

హర్కా—(చెఱసాలతాళముఁ దీసి రామదాసునిఁజూచి) క్యాహై గోపన్నా. పైకంతయూరుచేసినావ్వా లేదూ! ఏ రోజ్ పైసా దేతా నైతో మీకీ వుంది.

రామ—పైకమా! ఈరోజున నియ్యవలయునా! రామచంద్రమూర్తికింకను దయలేదు.

హర్కా—అరే! క్యాబాత్ బోల్తే! హుం. దేముడ్కి దయవచ్చి పైసా యిస్తాడువోయ్. నివు మాకీ మంచెప్తుండావు. ఇప్పటికి [illegible]

హుమసాసాబ్ మాకీ బందిఖానాకు జావ్. గోవన్నాకూ పూ
చోకర్కు హుకుం దేతే. తుం పైసా దేనా నై. ఇప్పు యిచ్చేది
లేకపోతే నీకు నిండా బాధసెయ్యమని హుకుంఅయింది. ఏమి
చెప్తావు!

రామ—హర్కారులారా!

శా. పైకం బెయ్యది దాసంగఁగను నాప్రారబ్ధ మిట్లుండ, నీ
కాకాంతాధిపు డైన సత్కృపను జిత్తంబందుఁ బూనండు, మా
కీకార్పణ్య మదేల ? కొట్టినను మా కేమైనఁ బ్రార్థింతునే?
శ్రీకాంతుండు సహించునే యకట! దూషింపంగ మా కేటికిన్ ?

హర్కా—అరే! ఏమీమాటచెప్తావు. మాకీ సర్కార్ హుకుం చలా
యించవద్దూ! రా! (కావలకులాగి) ఈ కొండలో యిన్కలో
నిలుచుండు.

రామ—(శ్రీరాముని నుద్దేశించి) హా! రఘునందనా! నా యెడల
నేల దారుణకృత్యము లాచరించుచున్న యీ దుర్మతులను సైరిం
చెద వేల ? శరణు జొందిన నన్ను రక్షింపకుండుట నీకు ధర్మ
మనిపించినదా! స్వామీ! నన్ను రక్షింపవేమి ? కలనైన
నినామస్మరణంబు మఱువక నిన్ను నమ్మియున్న యీదీనుని
నిట్లు సంకటములపాలు సేయుట తగునా ? ఓ పన్నగశయనా!
నన్ను నిందించినవారి నెల్ల దయంగోఁ బ్రోతు వని వినియుంటినే.
తండ్రీ! నేను నిన్నేమి కోరితిని ? మగరాలు చెక్కిన హారంబు
లడిగితినా! కనకాంగుళీయంబులు గోరితినా! బంగారు సరి
గంచుశాల్వ లడిగితినా! అనిశము నీదివ్యపాదసరోరుహసేవ
నొసంగి నా కీకష్టములఁ దప్పింపుమని వేడుకొంటిని. (పైనఁ
జూచి) అబ్బా! మార్తాండుఁడు నభోమండలమునఁ దన చండ
కిరణముల కాంతిని సంపూర్తిగఁ బ్రసరింపఁజేయుచున్నాఁడు.

హా రామా! పైన నెత్తియుఁ గ్రింద నడుగులును మాడిపోవు
చున్నవి. శరీరమంతయు బొబ్బలు గ్రమ్ముచుండెను.

కీర్తన.

దీనబంధో! కరుణాసింధో! మొఱగిని నను గావవా!
నా మనమున నిన్నే యును! మానను లేదను నమ్మితి! దీన!
వేకిమోదలోన, శిరము మాడుచుండగా
పాదతలంపులూని రావదేల! దీన!

హార్కా—సరీగా నిల్చుంచువోయ్! (కొట్టుచున్నారు.)
రామ—హా! రామచంద్రా! నా పాపము వ్యర్థము పీడుచుండ
గతించునా.
మొదటి.హార్కారు—అరే! ఈ బాపనయ్యకు బాధ్యతాండ్ర లేదు.
నెత్తి మాడదంలేదు. భోత్ హుషార్ గా నిలుచున్నాడు,
రెండవ-హార్కారు—వాకీ అకే పూష్యాండాన్.
మొ-హా—ఇంకా నీడక్-సఫాయి చెయ్యాలి. (రామదాసును కవలకు
లాగి) క్యా! పైసా యిస్తావు లేక చస్తావు. దేఖో! మేరా
హాత్సే తర్వార్. (కత్తినెత్తి నరకబోవును.)
రామ—(రాముని నుద్దేశించి)

సీ. ఇది కదా వేళ దుర్మద పాషండులా
హార్కార్లు జోలి నప్పరయుటకును
ఇదికదా సమయం బహీనకటాక్షంబు
పైఁ జిమ్మి నన్నుఁ గాపాడుటకును
ఇదికదా యదను మాసింద్రి నన్నుతుండవో
నీవు పాదమున నన్నేలుటకును
ఇదికదా కాల మున్మదచిత్తులౌ తురు
ష్కులగర్వమెల్లను గుంగుటకును

తండ్రీ! యిదికదా సమయంబు ధరణియందు
రామదా సను పేరు సార్థకము జేసి
కష్టములఁ ద్రోలి నన్నును గాచుటకును
రామ! రాఘవా! రఘురామ! రామ! రామ!

మొం-హ—పైకం దీరాముఁడు తెస్తాడ్, మాకీ చూస్తాం—
(కత్తితోఁ గొట్టుచున్నారు.)

రామ—హా రామచంద్రా! నే నింతపిలిచినను నన్ను రక్షించుటకు
రాకుంటివేమి! ఈదుష్టతురుష్కుల ఖడ్గంబులకు నాదే
హము బలి యొసంగవలసినదేనా! ఆర్తత్రాణపరాయణా!
నీ వింతకుమున్నెందఱో భక్తులను రక్షించినావు.

సీ. దాచినచుట్టమా శబరి దాసి దయామతి నేలినావు; ని
దాసుని దాసుఁడా గుహుఁడు తావకదాస్య మొసంగినావు; నేఁ
జేసిన పాపమా వినుతిఁ జేసినఁ గావఁగ రా వదేమి! నీ
దాసులలోన నే నొకఁడ దాశరథీ! కరుణాపయోనిధీ!

రం-హ—(మరల కత్తితోఁ బొడుచుచున్నారు.)

రామ—శ్రీహరీ! రామచంద్రా! దయాఘనా! హే శ్రీమన్నా
రాయణ! పరిపూర్ణావతారా! భక్తవరాధీనా! భవబంధ
విమోచనా! అహల్యాశాపవిమోచనా! సుజనరక్షణ కుజన
శిక్షణబద్ధకంకణా! నీభక్తరక్షణబిరుదంబు నేఁడు దాచితివి!
పిలచినఁ బలుకకున్న నన్నెవ్వరు రక్షింతురు! నీవు నాయెడలఁ
గాఠిన్యము వహించితి వేల? క్రూరతురుష్కుల ఖడ్గప్రహారము
లకు నాయొడలెల్ల ముక్కలగుచున్నది. రామా! ధరణీభార
నివారణంబునకుఁ బెక్కండ్రు రక్కసుల నుక్కడఁగించి దేవత
లకు హితము గలిగించి, తాపసగణంబును బ్రోచిన నీకు—
నన్ను తురుష్కుల బారినుండి తప్పించుట కష్టమా?

సీ. స్తంభంబు వెల్వడి దానవేంద్రుని నర
మృగమవై చంపిన మేటిబలము
నరకాసురాదిబల్ నక్తంచరుల లీల
సంగరంబునఁ గూల్చు శౌర్యపటిమ
జవసత్త్వములయందు సాటిలేనట్టి యా
వాలిని గూల్చిన బాహుబలము
జగమెల్లఁ గంపింప నల్పిన రావణు
దర్పం బడంచిన ధైర్యగరిమ
తే. గీ. నెచట దాచినాఁడవు తండ్రి! యెంత వెదకి
పెట్టుకొన్నను రావు; నీవే దురాత్ము
లైన మ్లేచ్ఛులకును భయం బందియున్నఁ
జెప్పఁగా నేల మముబోంట్ల జలజనాభ!

నీవు మహమ్మదీయులకు భయపడి, భక్తుఁడవగు నన్ను రక్షింపఁ
జాలక యుంటివేమో యని తలంచెదను. అట్లు కాదేని యేల
రక్షింపవు?

సీ. ఖలుఁ హిరణ్యాక్షు వక్కలుగఁ జేసిన వాఁడి
గోళ్ళపటిష్ఠత గోలువడితె?
రక్కసిమూకను ఉక్కు చేసిన మేటి
దారుణాసికమును తప్పెనేమొ?
నొకకోల వాలిని నుర్విపైఁ గూల్చిన
మునిశాస్త్రమునకు సూటిలేదె?
నాహవక్రీడలో నమరారి రావణుఁ
జంపిన బాణాగ్ని చల్లఁబడెనె?
తే. గీ. కాకయుండిన రావేల, నాకు రక్ష
ణంబొసంగ వదేల' దున్మాదవేల?

శౌర్యధైర్యముల్ వర్ణించి సాహసమున;
దర్పకారాతిభీమ! కోదండరామ!

మొ-హ— ఈదెబ్బతో సఫాయిచేదామ్.

రెం-హ— నాకత్తిదెబ్బ దేఖో— నీకి యడ్డం యెవ్వడు వస్తాడో హం దేఖ్తా!

(ఇరువురును రామదాసుపైఁ గత్తులు విసరగాఁ గత్తులు కనఁబడ కుండ మాయమగును.)

రామ— రామచంద్రా!

మ. వరఖడ్గంబులఁ బూని తీసెదను నీప్రాణంబులన్ నేఁడు న
శ్శరణం బెవ్వరొ చూచెదా మ్మనుచు రోషంబొప్ప ఖడ్గంబులన్
బరఁగ న్నాయువుఁ ద్రెంపఁ బూని వరగన్ బ్రాణంబు రక్షించితీ
వరయన్ భక్తజనార్తిభంజన! మహాత్మా! దైవచూడామణీ!

మొ-హ— అరే-క్యారే! బొమ్మన మీద యేస్ని కత్తుల్ మాయమై పోయినాయి. ఈలాంటి సిత్రం మనకు హెక్కడా లేదు. హీడ్ని సంపడం మన్కి సేతకాదు. మన్కి ప్రాణంమీదకి వస్తాది. (రామదాసును జూచి) గోసన్నా సాబ్! మాకీ ఫర్వానై. మాకీ మీతోల్కి గాం— మీకు రాంరాం. సర్కార్ హుకుంకు మీరు కొంచెము వుండండి. దేముడ్కి మీమీద సానా దయవుండాది. ఇదర్ ఆవ్ మహరాజ్! జైలుకు జావ్—

(నెమ్మదిగాఁ జెఱసాలలోనికిఁ దీసికొని వెళ్ళుదురు.)

రామ— (తనలో) ఆర్తత్రాణకారుణ్యవిభుండవు నీవే చెల్లును. తురుష్కుని కత్తివేట్లులు నాశరీరమున కొంచెమైనఁ దగులకుండ రక్షించి మించితివి. ఇఁక నన్నుఁ జెఱనుండి శీఘ్రముగ విముక్తునిఁ జేసి యేలుము.

మి-హా—ఇంక మనం యీసంగతి పాదుషావారికి చెప్పాలి. పైన ఆయన సెల్వు—అవ్.

(తెర వ్రాలును.)

రంగము:— చెఱసాల.

[రామదాసుగారు విచారముతోఁ బ్రవేశము.]

రామ—(తనలో) హా! రామచంద్రా! నే నెంత వేఁడికొన్నను నింత వఱకును నన్ను దయఁజూడకున్నావు గదా! నే నెంతకాల మీరీతి దురుష్టభటులచే బాధింపఁబడుచుఁ గారాగృహమున వసింపవలయును స్వామీ! ఆద్యంతములవఱకు నాకిదియే వ్రాసియుంచితివా తండ్రీ! అయ్యో! యమకింకరులఁ బోలిన భటులు నాకరచరణముల బంధించి గ్రుక్కిన ముక్కుగుదో కట్టితెచ్చి నావీపుఁ బెట్టి పురమెల్లఁ ద్రిప్పిరి. ఈకఠినశిక్ష గలకంచి నానాదుస్స్వప్నంబుల భరింపఁజాలకయున్నాను. దేవా! నాభారమంతయు నియందే యుంచి నమ్మి ధ్యానముతో నుంటిని. భవదీయదివ్యనామస్మరణము నిఖిలరోగముల నిర్మూలము చేయుననియు, భవభయంబులనెల్లఁ బోఁగొట్టు ననియు, సమస్తవిధమైన యాపదలను నులిమివేయుననియు, శాత్రవవిజయంబుఁ జేకూర్చుననియు, సకలమంగళములఁ గూర్చుననియు మహానీయులు వచింతురు గదా! అట్టియెడఁ బ్రపంచమున నీపాదారవిందచింతన యొకట్టు నన్యచింతన మెఱుంగక నిన్నే యాశ్రయించియుండు నామీఁదఁ గరుణఁ జూపింపకయుండుట మిగుల వింతగ నున్నది. రామా! నీ వా వాఁడు మహిమాకారంబున వచ్చిన నిన్నెఱుంగక బ్రహారించితి నని నాపై నీ కలుకా!

సీ. అందమా యిది నీకు చందమా నన్నిట్లు
గుందఁ జేయుట నేఁడు సుందరాస్య?
శోకమా లేక నాపాపమా ఘోరసం
తాపమ్ముఁ గూర్పంగ భావమౌనొ?
నేరమా నాయందు భారమా నీకు నీ
దారమ్ముఁ గల్గింప సారసాక్ష?
ధర్మమా యిది నీకు మర్మమా లేక నా
కర్మమా యిటుచేయఁ గర్మసాక్షి?

తే. గీ. ఎంతపిలచిన నేఁడు రావేల? సుంత
యోఁగఁ జూపవవేల? నీయలఘుకరుణ
బాధలను మాపి యీవేళఁ బ్రోవవేల?
దాసజనహృద్విలాస! సీతానివేశ!

మహానుభావా! నాయం దేమయి నేరము లున్న క్షమింపుము. దాతవని నిన్ను నమ్మిన నాయెడలఁ జాలికను తెంచవలదు. ఒకవేళ నాయందు లోకము లున్నను నీపాదారవిందసంస్మరణముచే నవియన్నియు మాయమైపోవునుగదా! తండ్రీ! నీవు నన్ను రక్షింపఁదలంచితివేని నీకు శక్యముగాని దేమున్నది? అక్షయ మగు దివ్యసౌఖ్యము నొసంగఁదలంచితివేని నీ శ్రేష్ఠభార్య యగు లక్ష్మీదేవి లేదా? ద్వితీయసతీమణి యగు భూదేవి రత్నగర్భ గాదా? కల్పతరువు, కామధేనువు, చింతామణియు, నీయధీనము లైన లేవా? శ్రీరామునివార మగు మాతండ్రివార మని తలంచి, నీవే యాధారమని నమ్మియుంటి. ఘోరాంధకారమగు సంసారము నిస్సారమని యెఱింగితిని. నిన్నుఁ జింతించుటే సారమని తెలిసికొంటిని. కాని నన్ను రక్షింపరాకుండుటకు మాత్రము కారణ మరయఁజాలకయుంటిని.

మ. కరి రక్షింపవొ; దైత్యరాజతనయుం గాపాడవో ద్రౌపదిన్
వరవస్త్రంబుల నిచ్చి కావవొ; కృపావారాశివై పక్షికిం
ధనుజతమ్ముం రిపుఁ డంచు నెంచకయె లంకారాజ్యము నుంచవో;
శరణన్నన్ ననుఁ బ్రోవవేమి బుధరక్షా ! జానకీనాయకా !

(ఇంచుక యూరకుండి) దేవా ! ఇంక నీవు నన్నుఁ గృపఁజూడవు. ఈ కష్టములన్నియు నేను నీ నిమిత్తముకదా పడుచుంటిని. సమస్త జగములను కుక్షియందు బట్టికొని నీవు నాహృదయమున నిల్చి బాధలఁ బాపి, చెఱ విడిపించవేల? నాప్రార్థనమంతయు వ్యర్థము సేయుచుంటివికదా. నీ కొఱకు నిరంతరముఁ జిత్తముఁ జేర్చి సర్వాయువైక మంతయు నీకైంకర్యమునకై వెచ్చపెట్టి, నే నీరీతిని వంతలమునింగి నిన్నుఁ బ్రార్థించుచుండఁగా నా మొదల నొక్కింత కరుణఁ జూపవేల ! తండ్రీ ! నీ వింతకఠిన హృదయుఁడవని యెఱుంగనైతిని. నీసేవావిషయమై నే నొనర్చిన లోపమేమియున్నది. నా యిష్టదైవతముగు నిన్ను జీర్ణాలయంబున నుండుట మంచిది కాదని తదాలయోద్ధారణ గావించి చుట్టునుఁ బ్రాకారములఁ గట్టించితినే! భగవంతా! రామచంద్రా! ఆప్రాకారమునకుఁ బదివేలవరహాలు పట్టెఁగదా ! ఎంతయో ధనము వెచ్చించి గోపురమంటపాదుల నిర్మించితినే! నీతమ్ముఁడు భరతునకుఁ బదివేలవరహాలు పెట్టి పతకమును, లక్ష్మణునకు మాణిక్యాలహారమును, శత్రుఘ్నునకు మొలత్రాడును, జేయించితి గదా ! దేవా ! మాసీతమ్మతల్లికి, జగన్మాతకు, నియర్థాంగికి, సుగుణసంభూతకు, భువనవిఖ్యాతకుఁ. జింతాకు పతకము జేయించితినే! మాతండ్రి వగు నీకు వాహనంబులు సేయించితినే !—ఇవి యన్నియు మీకుఁ జేయించినందుకే కదా నాకీ సంకెళ్ళు వేసిరి! రామా ! కువలయదళశ్యామా! పరంధామా!

నేను పడుచున్న కష్టములన్నియుఁ జూచిన నీకు సంతోషముగ నుండెను గాఁబోలు! నేను నీకుఁ జేయించిన కలికితురాయి మొదలగునవి పెట్టుకొని కులుకుచుంటివి. ఇవ్వియవి మీతండ్రి యగు దశరథుఁడుగాని మీమామ యగు జనకమహారాజుగాని పెట్టెనని తలంచుచుంటివా! ఇదియంతియు దాసుఁడు నీయందున్న భక్తిచేఁ జేయించి ముదమందుచు, నీచెంత నుండెనని తలంచి రక్షింపక జాగుచేసిన, నేనిఁక నెవ్వరిమొఱఁ గుఁదోత్తును. (ఇంచుక యూరకుండి) హే! జగన్నియామకా! దశరథనందనా! నేను నీమొడల నింతకఠినముగాఁ బలుకుచుంటినని యాగ్రహింపవలదు. స్వామీ! తురుష్కులు నన్నుఁ బెట్టుచున్న కష్టంబుల కోర్వఁజాలక యిట్లు పలుకుచుంటిని.

కాంభోజి — ఆదితాళము.

ఇక్ష్వాకుకులతిలక - యికనైన పలుకవె - రామచంద్రా, నన్ను
రక్షింపుమీవల్ల రఘుకులతిలక శ్రీ - రామచంద్రా॥ ఇ॥
చుట్టుప్రాకారములు - సొంపుగఁ గట్టిస్తి - రామచంద్రా, ఆ
ప్రాకారమునకుఁ బట్టె - పదివేల వరహాలు - రామచంద్రా॥ ఇ॥
గోపురమంటపా లుక్కమురుగా కట్టిస్తి రామచంద్రా, నన్ను
గొత్తగ జూడక - నిత్తరి బ్రోవుము - రామచంద్రా॥ ఇ॥
భరతునకు చేయిస్తి - పచ్చలపతకము - రామచంద్రా, ఆ
పతకమునకుబట్టె పదివేల వరహాలు - రామచంద్రా॥ ఇ॥
శత్రుఘ్నునకు నేను చేయిస్తి మొలత్రాడు - రామచంద్రా, ఆ
మొలత్రాటికిబట్టె - మొహరీలు పదివేలు - రామచంద్రా॥ ఇ॥
లక్ష్మణునకు చేయిస్తి - ముత్యాలపతకము - రామచంద్రా, ఆ
పతకమునకుబట్టె - పదివేల వరహాలు - రామచంద్రా॥ ఇ॥
సీతకు చేయిస్తి - చింతాకుపతకము రామచంద్రా, ఆ
పతకమునకుఁబట్టె పదివేల వరహాలు - రామచంద్రా॥ ఇ॥

వాహనములు మీకు - వరుసతో జేయిస్తి - రామచంద్రా, ఇక
న్నోమానమంటేర్పు - వేసిరి కార్యము - రామచంద్రా। ఇ।
కలికితురాయి నీకు - పొలుపుగ చేయిస్తి - రామచంద్రా, నీవు
కులుకుచు తిరిగెద - వెవరబ్బ సొమ్మని - రామచంద్రా। ఇ।
మీతండ్రి దశరథ - మహారాజు పెట్టెనా - రామచంద్రా, లేక, మీ
మామ జనక మహారాజు పంపెనా - రామచంద్రా। ఇ।
అబ్బ తిట్టితినని - ఆయాసపడవద్దు - రామచంద్రా, ఈ
దెబ్బల కోర్వక - అబ్బ తిట్టితినయ్య - రామచంద్రా। ఇ।
పటికజల్లిన నీళ్ళైతె నా బ్రతుకు రామచంద్రా, నేను
అధమునికంటె - నన్యాయమైతిని రామచంద్రా। ఇ।
సర్కారుపైకము - తృణముగ నెంచుము - రామచంద్రా, ఈ
దెబ్బలనుగాచి - యప్పుదీర్పుమయ్య - రామచంద్రా। ఇ।
కౌసల్యపుత్రుఁడ - దశరథ తనయుఁడా - రామచంద్రా, కావు
క్షేమముగ - భద్రాద్రిలో నెలకొన్న శ్రీ - రామచంద్రా। ఇ।
భక్తులనందరిని - పరిపాలించెడి శ్రీరామచంద్రా నీవు
క్షేమముగ శ్రీ - రామదాసుని నేలుము శ్రీ - రామచంద్రా। ఇ।

తండ్రీ! రామదేవ! నన్నేలరక్షింపవు. నేను దెబ్బలను వేఁడను. పైక మిమ్మని నన్నిబంధిఖానాయందు తానీషా యింకట్టినారు. దేవా! నీవు నాయిడుములు దీర్పవేమి! నీచేత కాకున్నచో మాతల్లి యగుసీతామహాదేవితోనైన మనవిజేసికొందును. (ఇంచుక యూరకుండి) రామా! నన్ను రక్షింపకయున్నచో నిన్ను విడువను. రట్టుచేసి నిన్నరికట్టుదును. నేను నీపదాంబుజం బులనే గట్టిగఁ బట్టినాను, నిన్ను వేఁడినకొలఁదిని పెనుకకుఁబరు

గినుచుంటిని. ఏమైననుసరే! నీ సేవయొనర్చి నిన్ను దవ్వజేసి
దను. మహాత్మా! ఇంక నేను వాళ్ళఁజాలను. నాకు బంధవిము
క్తిఁగూర్చి నీదొరతనము దాచుకొమ్ము. రక్షింపెద నని నా
కభయ మీయకయుంటివేని యనుకుదాఁటి నిన్నవతలకుఁగదల
నీయను. నీసేవ యొనర్చి విసిగిపోయితిని. మొగమోటము
విడిచి నీపదకమలములను నాహృదయమున బంధించివేయు
దును. నీపతితపావనబిరుదముఁ గాచుకొమ్ము. ఇంక నన్ను రేవ
నీయు, మానవీయుఁ, దిద్దక రక్షించి నీమహాత్మ్యమును బ్రక
టింపుము (ఇంచుక యూరకుండి,) వరిగాతా త్రిభంజనా! పర
మపురుషా! నన్ను రక్షించుటకు నీకు సామర్థ్యము లేకపోయి
నచో సీతామహాదేవికైనఁ జెప్పి, నన్నుఁ గష్టరహితునిగాఁ
జేయింపుము. హా సీతమ్మతల్లీ! శ్రీరామచంద్రమూర్తి నా
యందింతవట్టుఁ గరుణ లేకయున్నది. అమ్మా నీయుఁను నా
యందు చలము వహించినావా. దీనరక్షకుఁడని నమ్మి నే నొన
ర్చిన సేవయంతయు నడవిఁగాచిన వెన్నెలభంగి వ్యర్థమైనది.
అమ్మా! నీవైనను నాయందుఁ గరుణాంతరంగవై, నేను పడు
చున్నకష్టములన్నియు, రామచంద్రమూర్తితో విన్నవించి
నన్ను రక్షింపుము. నేను పడుచున్నశ్రమలఁ బాపుటకు రామ
మూర్తి యిదెవచ్చునదె వచ్చునని యనుదినంబును నెదురుచూ
చుచుంటిని. ఓజగజ్జననీ! ఇఁక నీవైనను దాసుని రక్షింపకయుం
డుట ధర్మముగాదని బోధించి కానిపాటు నే నీయవలసిన
పైకముతో రామయ్యతండ్రిని బంపుము. ఇంక మీరు నన్ను
రక్షింపకయున్నచో శీఘ్రముగఁ బ్రాణముల బాసి మీచరణ
సన్నిధికిఁ జేరుకొందును.

మ. జననీ! రాముఁడు సత్యపారహితుఁడై చక్రాంగదయ్యోన్ నన్నుఁ
గని రక్షించుటకై; యిఁకేవిధిని వైకుంఠుండయున్ దీప్తి, దు
ర్జనులౌ మ్లేచ్ఛులబాధఁ దాఁటునను; సంరక్షింపు మాకై నన్నుఁ
ఘనకారుణ్యకటాక్ష వీక్షణసుధా కల్లోలవారాసివై.

మ. అమ్మా! రామపదారవిందయుగళీ ధ్యానైకచిత్తుండ, నే
నిమ్మాడ్కిన్ జెఱఁ గుందుచుండుటను నీవీక్షించి సైరింప న్యా
యమ్మా! రాముఁడు ప్రోవకున్న, నిఁక నీవైనఁ నన్నుం గావ వే
రమ్మా! యింకెక్కడ భక్తి నీకిదె రమారామామణీ! జానకీ!

(తురుష్కభటుఁడు ప్రవేశించును)

తు।భ—(రామదాసుని జూచి) అరే! బయ్యా! భోల్ గల్లంతుసే
స్తావు. మాకు నిద్దర్ పోనేదిలేదూ! రాముడ్కి పలికినంపు
తుంటావ్. ఆకువచ్చేదిలేదు. నీకే పైకం పిల్లించేదిలేదూ.
కైద్ విడిసేదిలేదు. జరా పోజావ్ బామ్మ్. మాకే సలాం
చేస్తామ్. మాకే నిద్దర నైతో మా దీవాంకి భోల్ చేమాల్
వస్తాది.

రామ—(తనలో) దీనబంధూ! రామచంద్రా! ఇఁక నీవు నన్ను
రక్షింప సమర్థుఁడవు కావు గావున సీతమ్మతల్లి శరణుఁ బొంది
నాను. (సీతాదేవి నుద్దేశించి) ఓతల్లీ! జానకీమహాదేవీ!

మ. ఇఁకనైనన్ నను సత్కృపం గనఁగ రా వేతెంచకున్నన్ బుధ
ప్రకరంబుల్ సతతంబుఁ బ్రోచెదు భవత్ప్రాణేశు దివ్యాంఘ్రుల
త్యకలంకస్థితి నాత్మఁ జేర్చి రఘునాథాయంచుఁ బ్రార్థించి దూ
మకజీవంబుల పీడి చేరుగు మదంబా! యిమ్మ భూపుత్రికా!

(భటుని జూచి) ఓయీ! భటుఁడా! నామూలమున నీకుఁగూడ
నిద్ర లేకయున్నది కదా! ఇఁక మీ శ్రమలును నా శ్రమలును
గూడఁ బోవును. ఇఁక మా రామయ్యతండ్రి కాని, మా సీతమ్మ

తల్లి కాని, పాదుషాకు నేనంగవలసిన పైక మిచ్చి నన్ను
రక్షింపరేని నేను ప్రాణములు బాసి సుఖించెదను.

తు|ధ—అరే! బామ్నా! బలవంతముగా ప్రాణాల్ విడిస్తేతో మాకే
తంటావస్తుంది. మమ్మల్ని సంతటూ జరా తంచుకో.

రామ—హా! రామభద్రా!

(తెర వ్రాలును)

రంగము:—శయనగృహము.

[శ్రీరాముఁడు, సీత, వేఱువేఱు తల్పములయందు నిద్రించుచుందురు.]

సీత—(తుళ్ళిపడి లేచి) హా! ఎవరు? యార్తుఁడై నన్నీరీతిని బ్రార్థించుచున్నాఁడు?

శ్రీరా—(హఠాత్తుగ లేచి) రమణీ! ఏమది! కలవరించుచుంటివా?

సీత—నాథా! కలవరించుటలేదు. నిశ్చయముగా నన్నెవ్వరో తన్ను
రక్షింపుమని కోరుచున్నారు (ధ్యానము నటించి) నరే! తెలిసి
నది. మీచరణభక్తుఁడగు రామదాసనామమునఁ దనరు నన్న
గోపన్నయే (శ్రీరామునితో) ప్రాణేశ్వరా! ఇంతవఱకును
మీకు వినఁబడుచుండుటయే లేదా?

మ. చెఱలోఁ జిక్కితి, బాదుషాకు ధనముం జెల్లింపలేదంచు దు
ర్గరువం బొప్పి తురుష్క సేవకులు నన్ గారింపుచున్నారు, నీ
చరణంబుల్ మది నమ్మినాఁడ జగదీశా! బ్రోవవే యంచు, నీ
వరభక్తుండగు రామదాసు నిను సంప్రార్థించుటల్ గాంచవో.

ఆ రామదాసు మీకుఁ బరమభక్తుఁడు కదా! ఆతఁడు వెచ్చించిన ధన
మంతయు మనకొఱకే కదా! ఆర్తత్రాణపరాయణులగు మీ
రతని మొఱ వినియు నూరకుండుటకుఁ గారణ మేమి?

చ. దినకరవంశదీపకులు దీనజనావను లంచు లోకముల్
ఘనముగఁ బాటుమాటలను గాంచవె! నీరదనీరజంబులే
మనమున నమ్మి మొక్కు నమందితభక్తిఁ గొల్చు రామదా
సుని కృపఁ బ్రోవఁజాల విది చోద్యము గాదె! విభుకేశవా!

దానవహననబిరుదమునకు భంగము గల్గించుకొందురా?

శ్రీరా—

మ. రమణీ! భక్తుఁడు రామదాసు చాల సంతాపంబునం బొందుటఁ
బరికించుచునుంటి; నాకునాయు ద్రవ్యాంబొంతో వచ్చింది యా
కరణీ బాల్యదినం చేయఁగలను; వేగఁ నాని రక్షింపఁగాఁ
దెరు వూహించుచు నుంటిఁ, బ్రోతు నిఁక సందేహంబు నేటికిన్!

ఆగోపన్న దీనాలాపములన్నియు నా చెవులఁ బడుచునేయున్నవి.

సీత—అట్లయిన జాగు సేయ నేల? ఈ యాలోచన యెందుకు? పర
మోదారకుండవనుబిరుదము గాపాడుకొనఁదలంచితివేని రామ
దాసుని నేఁడు రక్షింపుము. ధ్రువప్రహ్లాదాదిభక్తులను ధ్రువ
ముగఁ గాపాడిన మహిమయుండవేని, యీతనిని గాపాడుము.
(ఇంచుక యూరకుండి) మనోహరా! ఇంక నాలోచన లోఁ
బని లేదు.

బేహాగ్

మనవి విని వరగుణ - రామదాసునేలఁగఁ జనుమా॥
ఘనచెఱ బాపుము - మనదాసునిమొర వినుమా॥ మన॥
సర్కార్ పైకమీయఁగుమని - హాస్యాను లతి క్రూరులై
తుర్కవజీర్ యురుమతిఁగొని-తిర్గుచుచునుండిరి నాథా॥ మన॥
వాసిగ దాసుని పివిపు దెలకయున్న
భూసురుఁ డాతఁడు మనకై - ప్రాణము వాయును॥ మనవి॥

శ్రీరా—రమణీ! అతఁడు భక్తాగ్రేసరుఁ డనుమాట నాకు సంపూర్తిగఁ దెలియును. కాని యింతవఱకును కొండొక కారణము చేత వానిని రక్షించుట కాలస్యము గావించితిని. లేకున్నచోఁ బరమభక్తుఁడగు నాతఁడింతవఱకు బందిఖానమునఁ గృశించు నవసరము లేకనే యుండును.

సీత—దేవా! కారణ మెఱుఁగవచ్చునా?

శ్రీరా—యోషామణీ! అతఁడు పూర్వజన్మమున దేవలుండను మునియై నన్నుఁ బ్రియారాధించుట నీవెఱిఁగిన దేకదా! అదిగాక యొకనాఁ డొకకీరమును దెచ్చి పంజరమునఁ బెట్టి, దానికి "రామ" యనుశబ్దము నేర్పి ముద్దుగాఁ బెంచెను. దానికి రామనామస్మరణము నేర్పిన కారణమున నీతఁ డీజన్మమున నాకుఁ బరమభక్తుఁడై విలసిల్లెను. శుకమును బంధించిన కారణమున నిన్నాళ్లు చెఱఁ బడవలసివచ్చెను. ఆపాపము నశించినది. ఇఁక నతనికిఁ గారాగృహ విముక్తిఁ గూర్చెద.

సీత—నాథా! అతనికిఁ గారాగారవిముక్తి యెట్లుకూర్చెదరు?

శ్రీరా—రామదాసు తానిషా కొసంగవలసిన పైకమును నేను చెల్లించెదను. నేను లక్ష్మణసమేతంబుగా నీక్షణంబునఁ దానిషాకడ కరిగెదను.

సీత—అతిపాపాత్ముఁడును, దుష్కులసంభూతుఁడును నగు తానీషాకు మీదివ్యసందర్శన మొసంగెదరా?

శ్రీరా—చకితాక్షి. తానిషాను మన మలఁతిగఁ జూడవలదు. సేవకసేవ్యసంబంధమును బట్టి యాతఁడు రామదాసు నట్లుబంధించినాఁడు. అదియుంగాక, రామదాసుఁ శిక్షింపక విడిచినచోఁ దక్కినవారుకూడ నట్లే సేయుదు రని సంశయించి, యితరులకుఁ గొంతభయము గల్గించుటకిట్లు చేసియుండును. అతఁడు

మదీయసందర్శనము చేసికొనుటకు మఱియొకవిశేషమున్నది. ఈతానీషా పూర్వజన్మమున శివానందుఁడను నొకబ్రాహ్మణుఁడై యుండి, గంగానదీతీరమున వసించుచుఁ బరమేశ్వరునిఁ గూర్చి తపము చేయుచుండెను. ఎన్నాళ్ళకును నమ్మహనీయుండు దర్శనమొసంగనందుకువిసిగి క్షీరఘటము నొండు చంద్రమౌళిశిరముపైఁ బడవేయ, నాతఁడు సాక్షాత్కరించి "నీవు బ్రాహ్మణుండవయ్యును కామనుండవైతివి. ఆకారణమున ముందుజన్మమున మ్లేచ్ఛుఁడవై రాజ్యాధికారివై శ్రీహరిసందర్శనమున సమస్తకలుషములఁ బాయుదు" వని యానతిచ్చెను. పరమేశ్వరునివాక్యము సఫలపుటకు నే నిట్లు తానీషాకుదర్శనంబొసంగవలయును.

సీత—జగన్నాటకసూత్రధారు లగు మీచిద్విలాస మెవ్వరికిఁ దెలియును?

శ్రీరా—సతిమణీ! ఇఁక నే నాలసింపరాదు. లక్ష్మణునితో నిట్లే యరిగెద, గాక. నీవు శయనింపుము.

(నిష్క్రమించుచున్)

ఇది చతుర్థాంకము






శ్రీ

రామదాసు.

పంచమాంకము.



రంగము:— తానీషా యంతఃపురము.

(తానీషాయు, భార్యయుఁ బ్రవేశము)

భార్య—నాథా! తొందరగ నన్ను మేల్కొలిపితి రేల? మీ కేమయిన స్వప్నము వచ్చినదా యేమి?

తాని—రమణీ! నీవు తలంచినట్లు నిజముగా స్వప్నమే వచ్చినది.

భార్య—ఎప్పుడును మీ కిది యొకస్వప్నము వచ్చుచునే యుండును.

తానీ—నిజముగా నిప్పుడు నా కొక గొప్పస్వప్నమే వచ్చినది. ఆస్వప్నవృత్తాంతముఁ జెప్పుటకు మేనఁ బులకలు వొడముచున్నవి. ఎవ్వరో యిరువురు సుందరపూరుషు లరుదెంచి, రామదాసు పైకము చెల్లించి రసీదుఁ గొనిపోయిరఁట. కలలోఁ దోఁచిన యాపురుషులు మహానుభావులవలె నున్నారు.

భార్య—ప్రాణేశ్వరా! ఏమి! ఈ వెఱ్ఱిభ్రమ! ధన మొసఁగలేక కారాగృహమునఁ జిక్కిన రామదాసునిమిత్త మెవ్వరు ధన మిచ్చుటకు వత్తురు?

(తలుపు చప్పుడు వినవచ్చును.)

తానీ—ద్వారము తెఱవఁబడిన చప్పుడు వినవచ్చుచున్నది.

[శ్రీరామ లక్ష్మణులు ప్రవేశింతురు.]

శ్రీరా—లక్ష్మణా! భక్తరక్షణమహోద్యోగము వహించి, సప్తప్రాకారములయందుండు రక్షకభటులను దాటి యీతానీషాయంతఃపురమును ప్రవేశించినాము. ఇఁక శీఘ్రముగ మనము తానీషానుజూచి, పైకము చెల్లించి రసీదు పుచ్చుకొని రామదాసు కడకరిగి యతనికి ధైర్య మొసంగవలయును.

లక్ష్మ—అగ్రజా! ఇదిగో! తానీషా శయనమందిరము. కవాటములు బంధింపఁబడియున్నవి.

శ్రీరా—అయిననేమి! తలుపుతీయుమని తానీషాను పిలువుము. మన కిట భయ మేమియున్నది?

లక్ష్మ—(తలుపు దగ్గర కేగి) తానీషా! తానీషా! ద్వారము సత్వరముగఁ దెఱువుము?

తానీ—(తొందరపడుచు) ననో! ఈయర్ధరాత్రి నన్నుఁ బిలుచువారెవరు?

భార్య—ఈయర్ధరాత్రి సమయమునఁ జేయవలసినరాచకార్యము లేమున్నవి? ఈ వచ్చినవారు సప్తద్వారములను దాటి శయన మందిరము నెట్లు సమీపింపఁగలిగిరి. నాకేమో వింతగనున్నది.

శ్రీరా—(తానీషా నుద్దేశించి) తలుపు తీయవేమి! మేము మరల సత్వరముగఁ బోవలయును.

తానీ—ఎవరుమీరు? ఈయర్ధరాత్రిసమయమున నేలవచ్చితిరి?

లక్ష్మ—నీకుఁ బైక మియ్యవలసి వచ్చినాము. ముందు తలుపుదీసి యావల మాటాడుము.

తానీ—(భార్యం జూచి) సతిమణీ! నీవు లోపల కేగుము. వారెవరో రాచకార్యమువిషయమును గూర్చి తొందరగా మాటాడుటకు వచ్చియుందురు.

భార్య—(నిష్క్రమించును.)

దాసీ—(లేచి తలుపుఁ దీయుచు, రామలక్ష్మణులు దాసీవాను ప్రవే శింతురు.)

దాసీ—(ఆశ్చర్యమునందుచుఁ దనలో) ఇట్టి దివ్యమంగళస్వరూపులను మున్నెన్నఁడును జూచియుండలేదు. ద్వారరక్షకభటులను దాఁటి యీయర్ధరాత్రి వీరిచ్చటి కేవిధమున రాఁగలిగిరో కదా!

లక్ష్మ—(నేలపయి వరహాలు గుమ్మరించును.)

దాసీ—(తనలో) వీరిని జూడ నాకు మిగుల యద్భుతము కలుగుచున్నది. నెమ్మదిగా వీరియుదంత మరసెద గాక! (ప్రకాశముగా)

సీ. ఏది దేశము మీది? యెవ్వరంపిన నిట్లు
వచ్చినా? రిచ్చోద భయము లేక
వారిజారాదులకైన నలవి కానట్టి నా
సౌధ కొట్టుల చేరఁజాలినారు?
అర్ధమంతయుఁ జూడ నాశ్చర్యమయ్యెను
భూరిభారము నెట్లు మోసినారు?
భవదీయరూపముల్ పరికింప మాయగా
నాకును దోఁచె మనంబునందు!

తే. గీ. యింతయర్ధరాత్రివేళ యేల మీరు
వచ్చినారు? ధనమిదేల? భళిర! మిమ్ముఁ
గాంచ నాశ్చర్యమెంతయో కలుగుచుండెఁ
దథ్యముగఁ దెల్పుడీమీరు దాచకిపుడు.

శ్రీరా—వీరభటపరిరక్షితమైన ద్వారము లెట్లుదాఁటితిమనియు, నింత ధనము మేమెట్లు మోయఁగల్గితిమనియు నీవు నాశ్చర్యమందుచున్నదా! మాయుదంత మెఱుఁగఁగోరితివి గాన వినుము.

మోహన — అట.

భద్రాద్రిపురమున మేము - బహుదినములనుండి యీపురము
అద్రిజాధిపభక్తిహేంద్రాద్రులకెల్ల
భద్రములొసంగెడి భవ్యనిదానము। భ।

ఇనవంశజాలు మేమిద్దరము - చాలా - దినములనుండియున్నాము
అనిశము రామదాసుని యాజ్ఞచొప్పున
పనులు సేయుచు నింటికొద్దనే యుందుము। భ।

భయిదు చేసినవార్త తెలిసి - యిల్లు - బయలుదేరి మిమ్ముగలసి
పైకము చెల్లించి భక్తుని గావగ
కాశి గొంపోయెడి పనికై వచ్చితిమి। భ।

భక్తుండైన రామదాసుని - యెంతో - వక్తు జేసిరి మందిమేలని
ముక్తి నిదానమా యుక్తి తెలియక యీ
వత్తు వర్ధాపేక్షకై ఘుటుచేసిరి। భ।

మించిన కార్యమే మాదె - యెంతో - వంచన సేయుటలాయె
పంచులన్ని మాకేయించి రసీదు వ్రా
యించి సెలవు నిప్పించండి వేగమె। భ।

రామదాసుని రక్షించు - అతి - ప్రేమతో మాకిప్పగించు
స్వామియా భద్రాద్రినిలయుని కనుఁగొన
రామదాసునిగూడి రయమునఁ బోవలె। భ।

తానీ—(తనలో) వీరిమాటలు మిగుల నాశ్చర్యముగానున్నవి! రామదాసు చేయవలసిన పైక మొసంగి విడిపించుకొనిపోవుటకు వచ్చినారఁట! (ప్రకాశముగా) ధీరులారా! సర్కారుకుఁ జెల్లింపవలసిన పైకము హరించుటచే రామదాసు చెఱయందు బంధింపఁబడినాఁడు.

శ్రీరా—అవును. ఆసంగతి మాకుఁ దెలియును. ఇదిగో మేము పైకము తెచ్చినాము. ఇది మీరు గైకొని మాకు రసీదువ్రాసి యొసంగుఁడు. రామదాసుఁ డీయాలుబిడ్డలతోనికై పరితపించుచు మే మరసిరమ్మని చెప్ప నిట్లువచ్చితిమి. కుశాగ్ర బుద్ధులైనను మీ వేంగిరపాలము.

తానీ—మీ నివాసస్థల మేదియో తెలుపరేమి ?

శ్రీరా—గోదావరీతీరమునందున్న భద్రాచలమని చెప్పియుంటిమిగదా?

తానీ—మీ రెవ్వరిసేవకులు? ఎవ్వరిపంపున నిట్లు వచ్చితిరి.

శ్రీరా—దాససేవకులము, రామదాసు పంపఁగ వచ్చితిమి.

తానీ—మీకుల మేది ?

శ్రీరా—రఘుకులము.

తానీ—మీరిరువురు నేమగుదురు ?

శ్రీరా—అన్నదమ్ములము. రామలక్ష్మణ నామంబుల నొప్పుచున్నాము.

తానీ—ఎన్నితరములనుండి మీరు రామదాసుకొలువు సేయుచున్నారు?

శ్రీరా—తాతముత్తాతలనుండియు.

తానీ—మీ కేజీత మిచ్చెదరు ?

శ్రీరా—జీతముతో మాకుఁ బనిలేదు. ప్రసాదమే.

తానీ—మీ రెందుకువచ్చినారు?

శ్రీరా—రామదాసు చెల్లింపవలసిన పైక మిచ్చుటకని యింతకు ముందే చెప్పితిమిగదా.

తానీ—ధనమంతయుఁ దెచ్చితిరా?

శ్రీరా—తెచ్చితిమి.

తానీ—రండు! ఈయాసనములపైఁ గూర్చుండుఁడు.

శ్రీరా—అయ్యా! మే మిచ్చటఁ గూర్చుండువారము కాము.

తానీ—అట్లు పలికెదరేమి! (ఇంచుక యూరకుండి) పోనిండు. ఆఱు లక్షలు తెచ్చితిరా?

శ్రీరా—అంతపైకము మీ కివ్వఁ జాలఁగలమా! సగ మిచ్చెదము.

తానీ—సరే! తెచ్చినది యొసంగుఁడు. ఆపైన చిత్రము చూచెదరు గాక!

లక్ష్మ—పదివేలుమాత్రమే తెచ్చితిమి!

తానీ—ఏమిది! నాతో హాస్యమాడుచుంటిరా!

శ్రీరా—మేము హాస్యమాడువారము కాము.

తానీ—మీదగ్గఱ నున్న పైక మిచ్చి మీరుకూడ బందిగమును ప్రవేశింపుఁడు

శ్రీరా—మే మట్లు ప్రవేశించువారము కామని తెలియుఁగుము. నీపైక మంతయు నొసంగెదము. (క్రిందనున్న పైకము జూపి) ఇదిగో! పైక మెంచుకొని వెంటనే మాకు రసీదు నిచ్చి పంపుము.

తానీ—ఈయర్ధరాత్రి రసీ దెట్లొసంగుదును?

శ్రీరా—ఉంగరము విడెమందు నద్ది చేరుమాలుపై మోహరు చేసి యిమ్ము.

తానీ—అంతతొందర యేల? ఉదయము రాఁగూడదా?

శ్రీరా—కాదు, కాదు. ఈపని యిప్పుడే జరుగవలయును.

తానీ—(పైకము నెంచుకొని తనలో) ఆహా! ఇదియంతయుఁ జిత్రముగ నున్నది. (చేరుమాలుపై రాముఁడుచెప్పినవిధమున రసీదువ్రాసి యుంగరముతో మోహరుచేసి) ఇదిగో! రసీదు.

శ్రీరా—(పుచ్చుకొని) సరే! ఇఁక మేము పోయెదము. (కొంచెదూరా వలకువచ్చి లక్ష్మణునితో నంతర్ధానమగును.)

తానీ—(చూచి) ఏరీవారు! కన్నుమూసి కన్నుతెఱచునంతలోనే మాయమైరి. అక్కటా! నేను మోసపోయితిని. నిశ్చయముగా వ

మ్మహానుభావులు రామలక్ష్మణు లగుటకు సందియము లేదు. నే నెంతయు నవివేకి నైతిని. (ఎదుటఁ జూచుచు) పతిమాలీ! పతిమాలీ! నిద్రించుచుంటివా ?

(నిష్క్రమించును.)

(తెరవాలును)

రంగము:— చెఱసాల.

[రామదాసు ప్రవేశము]

రామ— (శ్రీరాము నుద్దేశించి) హా! రామచంద్రా! నీవు కఠినాత్ము డవని తెలియక నిన్ను సేవించి నేను మోసపోయితిని. కాకున్నచో.

మ. చెఱసీలనిజిక్కి నీచరణరాజీవంబులే నాకునౌ
శరణంబంచుఁ దలంచియుండఁగఁ గృపన్ రక్షింపరావైతి, వి
పరిభావంబును దీర్పవైతివి చెఱన్ బాపంగలేవైతి నే
కరణిన్ దీనులనేలఁ జాలితివొ మున్ గళ్యాణరామప్రభూ !

నిన్నెందఱో భక్తులు సేవించి కృతార్థులైరని వింటిని. వారి నెట్లు రక్షించితివో !

సీ. పన యింతయును లేని భవదీయఘనమంత్ర
పఠనంబు గిరిజ యేభంగిఁ జేసె ?
అది పరబ్రహ్మ మంచును నిన్ను న
ప్పరమేష్ఠి యేరీతిఁ బ్రస్తుతించె ?
పరమద్రోహిని నిన్నుఁ బతితపావనుఁ డని
ప్రహ్లాదుఁ డేమాడ్కి భక్తిఁ గొలిచె?
పరసతీమణులను భంగపఱచు నిన్ను
భర్తగా నెటు రమ పడయఁ గలిగె?

తే. గీ. ఎంతవెదకిన నీయందు నుంతయేని
సద్గుణము గానిపింపదు; సకలమునులు
దేవతలు నిన్ను దేవాదిదేవునిగను
దలఁచి సేవించుచుండి రో దైవరాయ!

నిన్నుఁ గలనైన మఱువక నీనామస్మరణము చేసినందుల కిట్టింతయుఁ గరుణఁ జూపింపకపోయితివి కదా! ఇఁక నెందాఁక నిన్ను వేఁడుదును? నా కేమిగతి! నన్నిట్లు నీవు కరుణఁజూడవేని, యీ విషము గ్రోలి ప్రాణములఁ బాసి సుఖించెదను. (విషపుగిన్నె ఱల్లపైఁ బెట్టి) అయ్యో! పాషాణముకంటెఁ గఠినమైన హృదయముగల నీవు నేను విషముత్రావి చచ్చెదనన్న జాలిఁబూని రక్షింపవచ్చెదవా! ఏమి నా వెఱ్ఱి!

తే. గీ. సింధుమాలాలు అర్ధాంగి నిర్మలాత్మ
యైనసీతామహాదేవి నడవి కంపి
నట్టి కఠినచిత్తునకు నాయందుఁ గరుణ
వచ్చునా! కేవలము వెఱ్ఱిభ్రాంతి గాక.

తండ్రీ! రఘునందనా! ఇదిగో నా కడసారిప్రార్థన వినుము.

సీ. ప్రహ్లాదు నేల, స్తంభంబునం దుద్భవం
బై పట్టిమాట సత్యంబయేని
కరినాథుఁ గావ మకరినాథుని వయిచి
చక్రంబు పంపుట సత్యమేని
పగవానితమ్మునిఁ బాలించి రాజుగా
నల్పినవాక్యంబు సత్యమేని
రక్షింపవేయన్న ద్రౌపదీసతికి వ
స్త్రంబు లిచ్చినమాట సత్యమేని

తే. గీ. నేఁడు, సంపూర్ణకృపను గాపాడి నన్నుఁ
కెలవిముక్తునిఁ జేయుమా చేయకున్నఁ
గల్గుచుండు నీదుకథ జగంబునందుఁ
జాటెదను సుమ్మ! రఘుకులసార్వభౌమ!

దేవా! ఈమాటకూడ వినుము.

సీ. పక్షపాతమునేల రక్షింపవా నన్ను
రక్షింపకున్న నీరమణితోడు
చెల్లింపవా? పొమ్ము చెల్లింపలేకున్న
సాధ్వి మీతల్లి కౌసల్యతోడు
దయఁ గాపాడవా? కాపాడఁ గనకున్న
మీతమ్ముఁ డైన సౌమిత్రితోడు
యేలవా? నిజభక్తు నేలరాకున్న గు
రుండు తాపసి వసిష్ఠుండుతోడు.

తే. గీ. వేయునేటికి నానలు పెట్టినాఁడ
నీవిధంబున నింక నన్నేలరమ్ము
రావదేని విషముఁ గ్రోలి ప్రాణములను
బాసి సుఖయింతు; శ్రీరామ! భవవిరామ!

తండ్రి! నీవు రక్షించినను, రక్షింపకున్నను నిదియే సమయము. ఇఁక నే నీచెఱయందుఁ గాలము గడపఁజాలను. ఎన్నిదినంబులున్నను దేహికి మరణము ధ్రువమైయున్నది. శరీరపరిత్యాగ మొనర్చి నీ చరణసన్నిధికిఁ జేరెద. (తన్నుద్దేంచి) సకలేంద్రియములారా! మీరొక్కింతయు నిటునటు సంచారము సలుపక యుండుఁడు. పదునాల్గుభువనంబులను కుక్షియందుంచుకొన్న మహానుభావుని, శరణాగతరక్షణబిరుదుఁ బూనినతండ్రిని, సకలామరముని జనవందితపదారవిందుని, లీలామానవదేహుని — నన్ను రక్షిం

పూర్ణ నాహ్లాదయుక్తమలకర్ణిక మధ్యంబున నిలిపి, భక్తిం— గొలిచి యమ్మహాత్ముఁడు రక్షింపకయున్నచోఁ బ్రాణములు విడిచి శాశ్వత సుఖంబులందెద.

(కన్నులు మూసికొనుచున్నాఁడు.)

[శ్రీరామలక్ష్మణులు ప్రవేశించుచున్నారు.]

శ్రీరా — తమ్ముఁడా! రామదాసును జూచితివా! ఈ పరమభక్తుఁడు మననిమిత్తముకదా యిట్టి దురవస్థఁ బొందుచున్నాఁడు — అదిగో! గరళయుతమైన పాత్ర. మనము రక్షింపకయున్నచో దానిం ద్రావి ప్రాణములఁ బాయ నిశ్చయించి, యేకాగ్రస్థితమానసుఁడై నన్ను స్మరించుచున్నాఁడు. ఇఁక నితని రక్షింపవలయును. (నెమ్మదిగా పాత్రియందున్న విషమును నేలపైఁ బారవేసి) రామదాసా! లెమ్ము. లెమ్ము. నేను తానీషాను నీ పైకమంతయు నాకు ముట్టినది. ఇదిగో రసీదు. చేకొనుము, (రసీదు రామదాసుముందుఁ బెట్టి తమ్మునితో, లక్ష్మణా! ఇఁక మన మరుగుదము. రమ్ము.

(తమ్మునితో నిష్క్రమించును)

రామ — (కన్నులు తెఱచిచూచి తనలో) ఏమిది! నేను తానీషాను. నీ పైకము ముట్టినది. రసీదందుకొను మనుపలుకులు వినవచ్చినవే! ఎవరును గనిపించరేమి? (ఎదుటనున్న పాత్రపడియుండుటఁ జూచి) ఇదియేమి! ఇందుగరళ మేమైనది! (ప్రక్కనున్న రసీదుఁ గాంచి) ఇదిగో! (చదివి) పైకము ముట్టినట్లు తానీషా మొహరుగలిగిన రసీదు. ఇది మిగులవింతగనున్నది. ఈ కార్యము నెవ్వరు చేసియుందురు! (ఆలోచించి) భగవంతుండగు శ్రీరామచంద్రమూర్తికన్న నిట్టి యమానుషకృత్యము లొనర్పుమహిమ మెవ్వరికి గలుగును? స్వామీ! నిన్ను నెఱుంగ లేక పోయితిని.

చ. "హరునకు నవ్విభీషణున కద్రిజకుం దిరుమంత్రరాజమై
కరికి నహల్యకున్ ద్రుపదకన్యకు నార్తిహరించుచుట్టమై
పరగినయట్టి నీపతితపావననామము నాదు జిహ్వపై
దిరమున నుండఁజేయఁగదె దాశరథీ! కరుణాపయోనిధీ!

నీమహామహిమయు, మాయయు వర్ణించుటకు బ్రహ్మేంద్రాదులకైనఁ
దరము కాదు.

కల్యాణి—రూపకతాళము.

ఏమయ్య రామ బ్ర - హ్మేంద్రాదులకు నైన -
నీమాయ దెలియవశమా॥ ఏ॥
కామాది విరహితగుణ - ధామ కువలయ దళ-
శ్యామా ననుగన్నతండ్రి రామా॥ ఏ॥
సుతుఁ డనుచు దశరథుఁడు - హితుఁడనుచు సుగ్రీవుఁ
డతిబలుండనుచు గపులు
క్షితినాథుఁ డనుచు భూపతులు గొలిచిరిగాని-
పతిత పావనుఁ డనుచు మతిఁదెలియ లేరైరి॥ ఏ॥
చెలికాఁడనుచుఁ బాండ - వులు విరోధివనుచు
నల జరాసంధాదులు కలహాఁడవని కుచేలుఁడు నెఱింగిరిగాని-
జలజాక్షుఁడని నిన్ను సేవింపలేరైరి॥ ఏ॥
నరుఁడని నరులు తమ - దొరవని యాదవులు-
వరుఁడనుచు గోపసతులు
కరివరద భద్రాద్రి - పురనిలయ రామదాస
పరమాత్ముఁడని నిన్ను భావింపలేరైరి॥ ఏ॥

భటుఁడు—(రామదాసుని జూచి) క్యాఖూబ్! బామ్మన్సాబ్! దిల్మే భోత్ ఖుషీగావుంది. తుమారా హాత్ మే వుంది. అదియెట్టి మియ్యా!

రామ—ఓయీ! సర్కారుకు నేనియ్యవలసిన పైకము ముట్టినట్లు రసీదు.

భటు—క్యా క్యా! పైకం-రసీద్—ఖే లకరూపాయ్ సర్కార్కు-తుం దియేక్యా-రసీద్ కైసీ ఆయే- తుం కబ్ దియే! నిండా ఆశ్చర్యంవుంది.

రామ—నేను తానీషాగారి కొనంగలేను. నేను కన్నుమూసికొని భగవద్ధ్యానముఁ జేసికొనుచుండఁగా—నేను తానీషాను; నీపైకము ముట్టినది. ఇదిగో రసీదు; అని చెప్పియిచ్చుట దానిని పెట్టినారు.

భటు—అరే సర్కార్ ఆయే క్యా! ఇదర్.-దెఖ్ఖావోయ్. మాకు నిద్దర్లో వుండామ్.

రామ—నేనును నాకన్నులతోఁ జూడలేదు.

భటు—నీకీ మంచిరోజ్ వచ్చింది. హల్లా నీయందు వుండాడు.

రామ—ఓయీ! తెల్లవారవచ్చుచున్నది. నన్ను స్నానమునకుఁ దీసి కొనిపోవుదువా?

భటు—అచ్ఛా! ఆవ్. (తలుపుదీసి రామదాసుతో నిష్క్రమించును)

రంగము:—తానీషా యంతఃపురము.

[తానీషా, భార్యయు ప్రవేశింతురు.]

భార్య—నాథా! మరల కొందరగా మేల్కొలిపితిరేమి? మరల నేదైన స్వప్నము వచ్చినదా యేమి! ఈరోజున నిరాగు స్వప్నము మీాద స్వప్నము వచ్చుచున్నట్లున్నది.

తానీ—స్వప్నము కాదు. అంతయు నిజమే.

కన్నడ—ఏకతాళము.

కలనిజమాయెనే - ఓ - కలికిగోవినవే - కలనిజమాయెనే!

కలిదూపునబాలుకే - సొగసైనరాతుకే

లేపునరాలే తారా రామామణీ నమ్ముమిది! కల!
నామదిలోన నరులన గానలే- నేమహిలోన నెఱుంగనివారే! కల!
పురుషులుచూడగ - పురాణపురుషులే
మర్యాద లేదె మహానుభావులే! కల!
దానజవానులే - జాతికబీరులే
వాసవవినుతులే - వారిజనేత్రులే! కల!
భద్రాద్రివాసులే - భవ్యయశోద్భవులే
భద్రాద్రి రామదాస పాలిత చిద్విలాసులే! కల!

రమణి! అవచ్చినది దేవాదిదేవుండగు శ్రీరామచంద్రమూర్తి యని తెలియంగలేకపోయితిని. ద్వారకలములు దలుపుగొట్టినపుడు సామాన్యులని తలంచితిని. వారిచ్చిన పైకముఁ గాంచి మోసా మందితి గాని, భువనరక్షణపరాయణుఁ డగురఘునందనుఁడు లక్ష్మణునితో నిట్లు వచ్చెనని భావించి కనకాసనమిచ్చి పూజింప నైతిని. పరమభక్తాగ్రేసరుఁ డగురామదాసుని రక్షింపఁదలఁచి వచ్చిన యమ్మహానుభావుల పాదములపైఁబడి రక్షింపుఁడని వేఁడు కొననైతిని.(ఇంచుక యూరకుండి) ఇఁక నైన రామదాసుని చెఱ విముక్తునిఁ జేసి నాయపరాధమును సహింపుమని వేఁడుకొందుఁ గాక. (నిష్క్రమించును.)

(తెర వ్రాలును)

—•—

రంగము—చెఱసాల.

[రామదాసు ప్రవేశము.

రామ—(శ్రీరాము నుద్దేశించి) రామచంద్రప్రభో! ఆర్తరక్షణకలా ప్రవీణుఁడవగు నీవు నాయెడలఁ గరుణించి యీమాయయొనర్చితివి. నీమహామాయ గుర్తింపలేక పోయితిని కదా!

[తానీషా ప్రవేశించును]

తానీ—అరే! కోన హై!

భటు—(ప్రవేశించి) సర్కార్!

తానీ—జైల్ ఖాదర్వాజా ఖిడ్కీ ఖోలో రామసేవక్ రామదాస్కా- ఛోడ్ దేనా.

భటు—(తలుపు తీయును.)

తానీ—(భటునిఁ జూచి) ఓ బేడీ నికాల్ దేవ్!

భటు—(రామదాసు సంకెళ్ళు తీసివేయును)

తానీ—(రామదాసునిఁ జూచి)

సౌరాష్ట్రి—ఆది

రామదాసుగారూ రండి - రసీదం గైకొండి। ప్రియముగాను శ్రీరామ
లక్ష్మణులు- నామే ధనమంతయు చెల్లించిరి। రామ।

ఎంతపుణ్యమతివో యీశ్రమ- నెల్ల సహించితివో। యింగలఁడవని
దొఱఁగఁ జేసితి- వంతయుంచకుము కటాక్షముతో। రామ।

తప్పులెన్నఁగాదు ఇఁకని-యప్పుడీరమాకు కుప్పబోసి నా మప్ప
గింపకయె- రెప్పపాటునను తెప్పక పోయె। రామ।

కానకైతిమున్న ఇంతటి-ఘనుఁడవనుచు నిన్ను మానుచలముక్రక
మదిలోనుంచి న - న్మానముగా నను మఱువక ప్రోవుము। రా।

తురకజాతిగనుక నేను-తుచ్ఛబుద్ధినై తీవరహరిభక్తుఁడవని నినుదెలి
యక- పరిపరివిధముల బాధలబెట్టితి। రామ।

రామదాసువనుచు దెలియక-రవ్వచేసినాఁడ। శ్రీమద్భద్రగిరి ధాము
డైన శ్రీ-రామలక్ష్మణులకేమి కటాక్షించిరి। రామ।

మ. అపరాధంబు లనేకశంబులు మదీయంబైన దుర్బుద్ధిచే
విపరీతంబుగఁ జేసినాఁడను భవద్విఖ్యాత కారుణ్యదృ

ష్టిపథంబందున నన్నుఁ బెట్టి యిఁక రక్షింపంగదే దేవ! నే
పతితుండఁ బతితుఁ జేయకుము మహాత్మా! రామదాసాభిధా.

రామదాసుగారూ! నేను మీమహిమ నెఱుంగలేక నజ్ఞానాబ్ధిలోఁ
బడి మిమ్ముఁ జెఱఁబెట్టి మహాపాపముఁ గట్టుకొంటిని. మీరు
నన్ను క్షమించవలయును.

రామ—తానిషా. నీ వెంతయు ధన్యుఁడవు. నన్నుఁ గన్నతండ్రియగు
రామచంద్రమూర్తిని కన్నులారఁ గాంచితివి. నీవు పూర్వభ
వంబున మహాపుణ్యముఁ జేసికొనియుంటివటం చేసి, శ్రీమన్నారా
యణస్వరూపుం డగు రామభద్రుని దివ్యమంగళవిగ్రహసంద
ర్శనభాగ్యము లభించినది.

మ. కలనైనన్ గన శక్తులౌదురె తదాకారంబు వీక్షింప, న
ల్పలినప్రోద్భవముఖ్యదేవతలకైనంగాని; త్వల్లోచనో
త్పలసాఫల్యముఁ బొందఁ గాంచితివి తద్భద్రాయితాస్యేందుమం
డలి; ధన్యుండవు నీవు భూతలములోనన్ మ్లేచ్ఛవంశాగ్రణీ.

నీవుఁగూడ మాదాశరథికి బానిసవైనాఁడవు. (ఇంచుక యూరకుండి)
పాదుషాగారూ! పైకము ముట్టినదని నన్ను రసీదు మరల పు
చ్చుకొనుమని పలుకుచుంటిరే. ఇంతకుమున్నె మీరిటకువచ్చి
రశీదు నొసంగి వెడలితిరి గదా!

తాని—(ఆశ్చర్యముతో) ఏమీ! నేను సెకు రసీదు నొసంగియుంటినా?
ఏది—ఏది!

రామ—(రసీదు చూపించును.)

తాని—(చూచి) ఆహా! ఏమి యీవింత! ఇయ్యది నేను మహానుభావు
లగు రామలక్ష్మణుల కొసంగినదే. ఇది యిక్కడి కెట్లువచ్చినది!
భగవన్మాయ వర్ణనాతీతము. (ఇంచుక యూరకుండి) రామదాసు
గారూ! మీకటాక్షమున నేను శ్రీరాముని దర్శింపఁగంటిని.

రామ—భగవంతుఁడు నీయందుఁ గరుణించినాఁడు.

తానీ—

మ. అనఘా! నిన్నను రామసేవకునిఁగా నార్యుల్ విచారింపకే
ఘనకారాగృహవాసుఁ జేసి యకటా! గారించినాఁడన్, మనం
బున నాదొగ్గుల సైచి రామునిపదంబుల్ నమ్మి భద్రాద్రియం
దున నీ వెప్పటిరీతినుండు మిఁక సంతోషంబు దీపింపఁగన్.

నేటికి నీవు మహాభక్తుఁడవని తెలిసింది. నాయపరాధంబులన్నియు మఱచిపొమ్ము. శ్రీరామచంద్రుఁ డొసంగినపైకము నీవుగై కొనుము.

రామ—పాదుషాగారూ! మీరు నాయెడలఁ జూపుచున్న పరమానురాగమునకు సంతసించితిని. కాని, యొక్కసంగతి మాత్ర మున్నది.

మ. అనఘుండౌ రఘురాముదివ్యచరణధ్యానంబుఁ గావించుచున్
దినముల్ బుచ్చెదఁ గాక, యేలయిపు డర్థిన్ నాకు నుద్యోగముల్
బూనఁ గూర్పంగఁదలంతు రియ్యధికారంబుల్ గూర్చునా, మోక్షమి
చ్చునె! యింకేటికి నాకు దీనివస బంధుద్ధాత్మ మ్లేచ్ఛాగ్రణీ!

ఇఁక నాకట్టిసుఖములతోఁ బనిలేదు. నన్ను క్షమింపుఁడు. మీరిచ్చెద నన్నపైకము శ్రీరాములకొఱకే వినియోగింపుఁడు.

తానీ—రామదాసుగారూ! మీరట్లు చెప్పవలదు. నన్ను మన్నించి మీ రెప్పటివలెనే భద్రాచలమున తహసీల్దారుగ నుండి, యాస్వామికి కైంకర్యాదిసత్కారంబులు చేయుచుండుఁడు. ఈపైకము మీరుగైకొని భగవత్కార్యములకై వినియోగపఱుపుఁడు. ఇదియుఁగాక, భద్రాచలము శ్రీరామునకు మాన్యముగా నొసంగినాఁడను. శ్రీరామానుగ్రహమునకుఁ బాత్రుఁడవై

భద్రాద్రియందుండి సుఖించుము. రామదాసా! ఇంక నేమి కావలయును?

రామ.—ఇఁకఁ గావలసిన దేమున్నది?

మ. వరభద్రాచలవాసుదివ్యపదసేవాలోలుఁడై మావపుల్
స్థిరసౌఖ్యంబులఁ గాంచి, పాపమున వాసిం బాసి. సంసారభీ
కరవారాశిఁ దరింతుగాక; నిజభక్త శ్రేణిన్ రాఘవే
శ్వరుఁ డశ్రాంతము బ్రోచుఁగాక, కరుణావ్యాపార మేపారఁగన్.

(తెర వ్రాలును.)

ఇది పంచమాంకము.

సర్వము సంపూర్ణము.



అనుబంధములు

1. వృద్ధబ్రాహ్మణుఁడు.

పీలు—త్రిశ్రగతి.

అనాథుఁడైతినే। నవా।

అకట నుడివడి బడలి। యనా।

ఏదరిఁ జూడగనిఁక భిక్ష । దిక్కునా కొకరయిన లేరే ।

నాదరిద్రదశఁ జూడగని యాదరించువారు లేరే। గవా।

2. దేవలుఁడు & బ్రాహ్మణుఁడు.

బ్యాగ్—ఆది.

దేవ—ఇటులరగున విప్రవర నీకునీ। వగరు బెదురు లేక కార్యమైన రుకు। ని।

బ్రాహ్మ—కటకటా నాదు గర్భశోకమా । కట జ్వలియించుచునుండ శ్రీరంగ। నీతులను వ్యసించ నెటులోర్తు। స్థితి మాలియుంటి వా ఇటు। కఠినమతి।

దేవ—హారమా భగవదర్పితమే యిది । మా మహాత్మునకు గానీయక నీ । వం మారనరయక భుజించిన భగవ । దపచార మెటు భరియించెదమది। ని।

3. కాసీమా.

కల్యాణి—రూపక.

ఈ రాజ్యభార ము । హీనకార్యము। ఈ।

ధారుణీజనులకు హాని । దగులకఁ

భరించఁగవలయునంటన్నను। సిరా।

నయనశ్రీవణములను గలిగి । నయగతినవయౌవనమును ।
వినుమ చారులవార్తలకర్థము । ఘనతరముగ ।
విమర్శనము గావించుమా॥ సి॥

---

4. సుశీల.

నాదనామక్రియ—ఆది.

ప॥ ఎటుభరియింతురా । యేగతిరా సుత ।

అ॥ ప॥ కటకట నామది గాల్చుచున్నదే॥ నెటు॥

చ॥ కటుతరాయుద్ధనయశంబులంగో। వర్ణిల్లెదవని పలికిన జ్యోత్స్నల।
కలుకులు నేటికనర్థంబులుగా । బరిణమించెనయ్యో నాహత
విధి॥ యె॥

కనుపాపగ విమలగాంచి పెంచి యారా । కాలమునకునిను గంగ
గంగపాలుగా । గనుద దయావిహీనుండను యావిధి । ఘనతరముగ
లిఖియించెనటవ యా॥ యె॥

---

5 గౌరమ్మ.

నాదనామక్రియ—ఆది.

నాదుబ్రాణము తీరిపోయెనా । హా । హా । హా । హా । నేటి॥ నాదు॥
ఆ దయావిహీనుండగు విధియే । యరమరలరయక । చిలుతనినీగతి ।
నిర్దయామతిని । వినుగొనిపోయెను । విశ్వవిధమున । మరతుమురా
సుత॥ నా॥

6. డైలాగ్.

హిం॥ తోడి—రూపకం.

సుశీ—ఓ నాగా । మీదర్శన । మగుట మాకిక కొఱుకగల్గునో కదా॥ ఓ॥

కుమారుడు—ఓ తండ్రీ। మీదర్శన। మగుట నాకెప్పుడు గల్గునో
కదా।

రామ—రమణీ। రమా। రమణునికెవ్వరు। యింకేవాఁడు గలుగును।
యిపుడు। దనరుమనము గాంచు భాగ్యముల్। మదిలో నీ।
విటు చాల। మదరి చిం, తిలనేల। సకలజగద్విధాయకుండు।
శావతారములందాల్చి। యనేక కష్టములను గాంచె।

హుస్సేన్—ఛీ - ఛీ.

యాకూబ్—చలో - జావ్ -

బ్రాహ్మ—సకలభువనపాలనా। శ్రీ। సన్ను గాముగావరా। మా రామ
దాసునేగ మాకొసంగునా। వం, దన। మ। య్యా।
మీకు।

సతీ—ఓ నాథా।

7. రామదాసు.

ఫీలు—ఆది

ద। సీతా। రామస్వామి। నే। జేసిన నేరం బేమి। సీ।

చ। శ్రీమంతా। నవరత్నంబులు చెక్కిన। హేమకిరీటం బడిగితినా।
కోమలముగ నీ కొండలో పువ్వు। నామము నిమ్మని యడిగితినా
కమలేక్షణ నిను సేవించుటకై। ఘనముగ రమ్మని పిలిచితి
గాని। సీతా।

---

8. రామదాసు.

మధ్యమావతి—ఆది.

మాపాపవట్టు శ్రీరామా। జయ। మారుతి సన్నుత నామా। మా।

కోమలతరపల్లవపద । కోదండరామ ఘన । శ్యామలవిగ్రహాబ్జనయన।
సంపూర్ణకామా । రఘురామ । కల్యాణరామచంద్ర॥ మా॥

ఛత్రచామరకరధృత । భరతలక్ష్మణ । శత్రుఘ్నవిభీషణసుగ్రీ
వహనుమముఖాది సేవిత । పాగ్రిదశరథపుత్ర । మణిరంగవల్ల్యాలంకృతనవ
రత్నమంటపే । విచిత్రమణిమయ సింహాసనే । సీతయాసహ సంస్థిత
సుచరిత్ర । పరమపవిత్ర । గురుగుహామిత్రవంశపవిత్ర । వంశసుధాం
బుధిచంద్ర । మేదినీపాల రామచంద్ర॥ మా॥

---

9 రామదాసు

(శ్రీ)రాగం—రూపకం

భజభజరఘుపతినుతనామ । కోదండరామ॥ భ॥

అజరుద్రనుతకీర్తే । టాలంకృతమకుంటిత । చరణకమల
యుగళవిభాకర శ్రీకరలోచన॥ భ॥

శరణాగతశంఖచక్ర శార్ఙ్గదాలంకృతపద । శ్రీవత్సాంకాం
చిత తను । సేవిత సనకసనందన॥ భ॥

---

10 కబీరు.

హిం॥ శ్రీ డి—ఆది

(25 వ పుటలో నిమ్మిద్రిమిం మనవు పాడవలెను

రామభజనకోదియా కమలముఖ॥ రా॥

(1) లాకచాంసే । ఫేకేఫింకా । సుందరసరితనువయా కమల
ముఖ॥ రా॥

(2) ఖాయాపీయా । సుఖసేసోయా । సహిజసూనా కోయా
కమలముఖ॥ రా॥

(3) సోముఖసదన రామనామకే । సోముఖకుదినహింతయాక మలముఖ॥ రా॥

(4) కహాతకబీరా । సున్ భైసాధూ । ఆయా వైసాగాయా కమలముఖ॥ రా॥

1. రామదాసు.

ఖ్యాన్—త్రిశ్రగతి.

మందరధర । మాంగళకర । మాంగళంబురా। మారసుందరా॥జ॥ శ్రీరమేశవో్రవరా । చాపధరణ । సోమహరణదానవేశనాశా । రాజరా । శేశ్వరా । మోకరాత్పరా । శ్రీనివాస జగదీశా । శ్రీరమానాయకా । జగన్నాయకా॥



ప్రతాపరుద్రీయము

(గ్రంథకర్త:—సోమరాజు రామానుజరావుగారు)

ఇందు చెరుముకిలా స్త్రీ ఢిల్లీనుండి తురకలచే నవమానింపఁబడి క్రోధముతో ఓరుగల్లుచేరుట, విద్యానాథకవి ప్రతాపరుద్రమహారాజాదర్శనమునకై బయలుదేరుట, ప్రతాపరుద్రమహారాజు అడవివేటకై చనుదెంచుట, యుగంధరమంత్రి తీర్థయాత్రలకు వెడలునపుడు రాజ్యతంత్రమంతయు తన తమ్ముడగు జనార్దనమంత్రి కప్పగించుట, రాజు మంత్రి, యోగలేనిసమయ మెఱింగి ఢిల్లీనుండి తురకదండు కోటగొట్టుటకై వచ్చుట, అడవియందు ప్రతాపరుద్రుడు, అలసి నిదురించుసమయంబున కరములకు తురకదండు శృంఖలాబద్ధునిఁజేయుట, ప్రతాపరుద్రుడు మేల్కాంచి క్రోధముతో కరములనున్న శృంఖలములను త్రెంచి తురకదండుపై కదలుట, తురకలు అతిచమత్కారపు మాటలచే తప్పించుకొని నమ్మకుండచే రాజును పట్టుకొనుట, జనార్దనమంత్రి రాజును పట్టుదు గన్నభయముచే రేవునందలి డింగీలుగాని బల్లకట్టులు గాని లేకుండ దగ్ధముచేయుట, జనార్దనమంత్రి దూర్తగు ముందనిక డింగిని తురకలు మాల్లాడి అందు రాజు నెక్కించుకొని ఢిల్లీకి గొంపోవుచుండుట, విద్యానాథుడు రాజును గొంపోవు చుండిరని తెలిసి గోనాకలో దూకి రాజున్న పడవనెక్కి రాజుతో సహాస్యముగా సంభాషించుట, యుగంధర జనార్దనమంత్రితో చెప్పుట, యుగంధరుడు ప్రవేశము రాజును తురకలు తీసికొని వెళ్లినందుకు గొంత చింతించి తనకుధైర్యము తెచ్చుకొని చాకలిపేరిగానిని రాజుగాచేయుట, (పేరిగాని తమాషాలు చదివితీరవలెను.) రాజును ఏడు మాసములలో తెచ్చెదనని రాజు విల్లిద్దగ్గర ప్రతిజ్ఞచేసి పిచ్చివానివేషమున ఢిల్లీ ప్రవేశించి "ఢిల్లీసుల్తాన్ పట్టికపోతాన్" అని వెఱ్ఱికేకలు వేయుచు ఊరంతయు తిరుగుట (పిచ్చిమాటలు అద్భుతముగానుండును) చెరుముకిలా స్త్రీ తురకల నవమానింపవలెనని ప్రతిజ్ఞపట్టి రాజుకొరకై తానుకూడా కష్టపడి మారువేషమున క్రోతిమ్ముడనని తురకలకొ ప్రవేశించి తురకలను మోసమున నొకరొకరికి విరోధముపెట్టి వారికి అంతఃకలహములు జనింపజేసి యొకరిచేనొకరిని చంపింపదలచుట, ఢిల్లీలో పిచ్చివాడగు యుగంధరునికేకలు పిచ్చివానిచేయు అల్లరులు పిచ్చివానిచేయు తమాషాలు చూచిన వాశ్చర్యమునజనింపకమానదు. యుగంధరుడు ఢిల్లీప్రవేశించి అనేకమాయోపాయములు పన్ని రత్నపుసరుకుతో తన కోటయందున్న వీరిబట్టి మొదలగువారలను ఢిల్లీరాజగు సుల్తానుదర్శనమునకు రత్నపుసరుకు తీసుకువెళ్లునట్లుచేయుట, సుల్తాను రత్నపుసరుకుచూచి వాశ్చర్యమునొందుట, వర్తకులు మాగోడయం దింతకన్న మంచి సరుకులుగలవని వంచించి సుల్తానును ఓడకు రమ్మనుట, మొదలగునవి యిందుగలవు. వెల 1—4—0

రాణాప్రతాపసింగ్

(గ్రంథకర్త: ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారు.)

ఇందలి కథ మన భారతవర్ష చారిత్రమునకెల్ల నమూల్యాలంకారమై సద్యశము ఏతత్కథానాయకాగ్రణి భారత సామ్రాజ్యములలో మేటి గనిగా చేర్కొనందగు చిత్తూరు మహారాణాయగు రాణా ప్రతాపసింగు, అద్వితీయరాజనీతికోవిదుండగు నక్బరు పాదుషాయంతవాడు తన్ను సాధింపనెంచి ననేకోపాయంబుల ననేకయుక్తుల నెంత ప్రయత్నించినను, తనోర్పి యమూల్యమగు స్వదేశాభిమానమును విడువక వందలాది సమూలకష్టములకు సైతము నాటవికులవలె భార్యాపుత్రాదులతో పర్వతారణ్యములలో నెల్లపుడి సంచరించుచు స్వాతంత్ర్యముని, మహాసైన్యముతో చంద్రవంశపుకులపు హిందూ మహాక్షత్రియ వంశజాయకులను, స్వకీయ మహాబల ప్రభావంబున నోడింపజాలిన కాలదోషి శత్రుబలకమునైన మన్ననలతోపాటు రాజధానియగు నుదయపురమును స్వాధీనము చేసికొని మేవాడ రాజ్యలక్ష్మికి స్వాతంత్ర్యమును కల్పించునటుల చేసి కనకపుత్రప్రతిష్ఠ నొనర్చెనో చేసిన మహానుభావుని చరిత్ర సత్యస్వరూపముగా వర్ణింపబడినది. ప్రతాపసింగు సోదరుండగు సాగరజీ శత్రువులతో కలిసి యుద్ధమునకు వచ్చుట, రాణాశక్తసింగుయొక్క సహోదరవాత్సల్యము, ప్రతాపసింగు ధైర్యశౌర్యములతో, శత్రువుల నోడించుట, అక్బరు-ఆడదానివేషముతో పంపి అమ్ముట—ఇచ్చుట ప్రతి వారికి ఆశ్చర్యము చూపిన నవ్వు రాకమానదు, చిత్రకారిణియొక్క తమాషాలు, సందర్భ కళయును తోగముదిచే యుక్తిలు, మానసింగుయొక్క కుట్రలు, సలీమ్‌యొక్క సరదా, గులామ్‌యొక్క హాస్యరసమైన మాటలు, గణపతులు విహారము, మోహినియొక్క ఉపచారము, సుదతి జయసింహ మోహినీల వివాహముతో చక్కని పద్యరత్నములతో నవరసము లొలికించునట్లుగా రచియింపబడినది. అనేక చోట్ల ప్రదర్శింపబడినది. కొలది ప్రతులు మాత్రమే గలవు త్వరపడుడు.

వెల స్వల్పము 1—0—0 మాత్రము

రసపుత్రవిజయము

(గ్రంథకర్త—ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారు)

వీరరసపుత్ర వీరజ్యోతి హైందవసామ్రాజ్యలక్ష్మీధురంధరుఁడగు నాలం ఘీరుబాదుషా [illegible]గించెనో, ఏ ప్రచండవీరావతారము రాజకీయరంగమున నవ నవాద్భుతములం బ్రదర్శించెనో, ఏ రాజసింహాసనము శాత్రవజనములకు సింహస్వప్నమై [illegible]మేవాడ సార్వభౌముఁడగు రాజసింహుని దివ్యచరిత్ర. ఠాకూర్ దుర్గాదాస్ ఈనా టకమున [illegible] వేషమున స్వాతంత్ర్యసంపాదనము సలిపెను. వీరమాత మహావీరమా తయై నిలచియున్నది; [illegible]—ఏనాటికైనను జన్మమున, రూపనగరా ధీశ్వరుని కన్యా[illegible]తోపాటు భాగ[illegible] ధన్య[illegible]లయ్యెనో—యాక ర్షణగుణవతి, శ్రీ[illegible] సింహాకులపావిత్ర్య[illegible]యై భావించిన మహా మహాకృత్యములు—వీరమహాకృత్యములు—మహాకష్టములు [illegible]; [illegible] ధర్మమ్ము [illegible], అలంఘీరు బాద్షాను పెండ్లి యాడి [illegible]తో ప్రతినబూని రూపనగర[illegible] పెండ్లిచేయ యత్నించి కుదరక తానే రసపుత్రుల చేతులలోఁ జి క్కుట, ఔరంగజేబు సేన [illegible] దిక్కుచెడుట. దుర్గాదాసు ప్రచ్ఛన్నవేషమున, రూపనగర శైలవాటికయందు చెప్పిన జ్యోతిషమున శృంగార రసోదయ మగుచున్నది. [illegible] జన్మధుని [illegible] రాజసింహు నివకమునం దగుటట, [illegible] నానందసాగరమున నోలలాడించును. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] అజితసింహుని [illegible]—[illegible]. వింతలో వింత—[illegible] [illegible] మునివేషముతో వచ్చిన వీరమాతను గాంచి [illegible] రాజసింహునిగా [illegible] శృంగారసంభాషణము చేయుట, [illegible] వచ్చిన రాజసింహుఁగా వీరమాతను పరపురుషునిఁ భ్రమించి [illegible] మిగుల [illegible]. అలంఘీరు [illegible] [illegible]ముల [illegible] కలచి కగు [illegible]—వేరొక దేశభక్తి [illegible]. పద్యములో[illegible]టెలుగు[illegible] [illegible]. ఆంధ్రదేశ రంగస్థలములందంతటను వీరతాండవము సల్పిన మహాచరిత్రవీర నాటకము. ఔరంగజేబు పరిపాలనమంతయు నిందున్నది. చదివి[illegible]. నవరసములం వర్షించు నాటకము. ఇప్పుడిట్టి నాటకరాజమే తెనుగున రచింపఁబడుటలేదు.

వెల 1—0—0

ఆలీబాబా అను

అదృష్టవిజయము

[శ్రీమంతు సోమరాజు రామానుజరావు గారు.]

“అన్యాయార్జితమగు ధనము నారికేళమందలి జలమువలె హరించిపోవు” ననుట కీయాలీబాబా కథ ప్రమాణము. అదృష్టము రెక్కలు విప్పుకొని యెగురుచున్నది. అది ఇచ్ఛానుసారముగ వాలును. వాలినచోట లక్ష్మీ తాండవించుచున్నది. దరిద్రుడగు నదృష్టహీనుడై [illegible] అనంత ధనవంతుడు [illegible] మహారణ్యములందు [illegible], మైరావణ మహాచోరుని యదృష్టము తారుమారైనది; [illegible] మహావిప్లవము [illegible] తెరచినది. [illegible] అనుటతోడనే, గుహాతలుపు [illegible] తెరచుకొనుచున్నది. అందలి రత్నరాసులకు కన్నులు [illegible] మృత్యుదేవి [illegible]; దొంగలచే [illegible] ఖండములుగ [illegible]. [illegible] ధారలంత [illegible] దొంగల [illegible] దృశ్యము [illegible]; [illegible] — [illegible] — [illegible] — [illegible] భావములతో [illegible] యదృష్టము [illegible]! [illegible] మధ్యమున [illegible] 40 [illegible] దొంగలను [illegible]. [illegible] మైరావణుడు [illegible] మంత్రియుం [illegible] — [illegible], మై[illegible] [illegible] మైరావణ [illegible] అదృష్టవంతు [illegible]. [illegible] — [illegible] పాత్ర — [illegible]. [illegible] దాగిన దొంగ [illegible] — [illegible] అదృష్టవంతుల [illegible] — [illegible] హాస్యములతో, [illegible] కథాయుక్తముగను [illegible] మనుచున్నది. [illegible] అనేక పాటలు [illegible]. స్వరములతో నున్న పాటలు. [illegible] నాటక రాజము. [illegible]. వెల 0-12-0

వలయువారు—కురుకూరి సుబ్బారావు, బుక్కుసెల్లర్ భీమడోలు.

ఆంధ్రనాటకములు

నాటకము	రూ.	అ.
ఊర్వశీశాపవిమోచనము [illegible]	1	0
జయచంద్రచంద్రరేఖావిజయము	0	10
[illegible]బకావళి	1	0
గులేబకావళి	1	0
శ్రీకృష్ణవిలాసము	0	12
గర్వభంగము	0	10
శ్రీరామాంజనేయము బు.వి.	1	0
సంపూర్ణభాగవతము శ.రా.	0	12
శ్రీకృష్ణదేవరాయవిజయము	0	12
పాలాఫ్ విజయనగర్	0	12
విజయ[illegible]రము [illegible]	1	0
చిత్ర[illegible] డిటో	0	8
శారదావిజయం కొ.వ.	0	12
చంద్రకాంత డిటో	0	12
మహానంద డిటో	0	12
కబీర్ దాసీయము శ.రా.	0	12
రాధాకృష్ణలీల క.పే.	0	12
స్త్రీసాహసము కొ.కొ.	0	10
సత్యహరిశ్చంద్ర కా.వి.	0	12
సంగీతసావిత్రి ఉ.శా.	1	0
సత్యహరిశ్చంద్ర డిటో	1	0
సంగీత చిత్ర[illegible] డిటో	0	12
సంగీత స్త్రీసాహసము	0	12
[illegible]పుష్పహారము	1	0
కృష్ణరాయబారము	0	12
చిత్రనళీయము	1	4
వృద్ధవివాహం	0	12
రాధాకృష్ణ డిటో	1	0
వరవిక్రయము డిటో	1	0
భక్తతుకారాము శ్యా.వెం.	1	0
[illegible]లత నాటకం [illegible]	0	12
సారంగధర డిటో	0	12
సంపూర్ణ[illegible] రామాయణము [illegible]	1	4
సుమతీ[illegible] బు.కో.	0	12
[illegible]	0	12
లక్ష్మణమూర్ఛ సో.రా.	0	12
[illegible] సో.రా.	0	12
దానవీరకర్ణ డిటో	1	0
సంగీత గులేబకావళి ధ.మా.	1	0
పాండవాజ్ఞాతవాసము [illegible]	0	8
చతురచంద్రహాస డిటో	0	8
[illegible] నారాయణగారు	0	10
తాజ్ మహల్ సో.రా.	1	0
శ్రీరామజననము	0	8
శ్రీరామ ప్రవాసము	0	8
శ్రీరామోద్యోగము	0	8
శ్రీరామ విజయము	0	8
శ్రీరామాశ్వమేధము	0	8
వైదర్భీవిలాసము	0	12
ఆంధ్ర[illegible]ము	0	12
ప్రతాపరుద్రీయము సో.రా.	1	4
[illegible] పరిణయం [illegible]	1	0
సీతాకల్యాణము [illegible]	0	8
సంగీత విష్ణులీల ధ.మా.	1	0
చిత్ర[illegible] [illegible]	1	4
తపతీ సంవరణము [illegible]	0	12
[illegible]పాత్రి [illegible]	1	0
సుగ్రీవ పట్టాభిషేకము సో.రా.	0	12
సీతాకల్యాణము డిటో	0	12
శ్రీరామ జననము డిటో	0	12

దొరుకువారు:— కురుకూరి సుబ్బారావు,

బుక్ సెల్లరు అండ్ పబ్లిషర్, భీమడోలు, పశ్చిమ గోదావరిజిల్లా.

సంపూర్ణ మహాభారతము

ఐదంకముల పౌరాణికనాటకము

[గ్రంథకర్త:—బళ్ళారి-పండిత-శ్రీ. సుబ్రహ్మణ్యశాస్త్రులుగారు]

ఇందు పాంచాలీస్వయంవరము. సభయందు దుర్యోధనుని పరాభవము, కృష్ణసత్యభామల విహారము. కౌరవసభయందు ద్రౌపదీమానసంరక్షణము. అమరావతి నందనవనములో అర్జునునితో శృంగారసంభాషణ చేయ ఊర్వశి అర్జునుని పేడియౌనట్లు శపించుట. ఉత్తరవనవిహారము. ఉత్తరాభిమన్యుల అన్యోన్యసంభాషణ. బృహన్నలా యుత్తరులు గోగణమును మరలించుటకై బయలుదేరుట ఉత్తరుని భయము. అర్జునుని పాశుపతైశ్వర్యము. భీష్మద్రోణాశ్వత్థామాదులనోడించి గోవుల మరలించుట ఉత్తరాభిమన్యుల వివాహము. శ్రీకృష్ణరాయబారము విశ్వరూపసందర్శనము నారదవ్యాసమునీంద్రులసంభాషణ యుద్ధభూమియందు భీష్ముడు చూపిన శౌర్యప్రకటనము. అర్జునునకు శ్రీకృష్ణుడు భగవద్గీత నుపదేశించుట. పాండవులు శిఖండిని ముందుగానిడి భీష్ముని జంపుట. అర్జునుడు బాణములచే భీష్మునకు అంపశయ్య చేర్చుట. బాణముతో పాతాళగంగ రప్పించి భీష్ముని దాహమోవదీర్చుట. (కౌర్యాంతకము) పద్మవ్యూహము ద్రోణుడు పన్నుట. అభిమన్యుడు చిందరవందరలకు ప్రవేశించుట తిరిగి రాలేక యందు చిక్కుకొనుట దుర్యోధనసహసైంధవులు వాగతూరీరములచే యభిమన్యుని యుద్ధమునగ జంపుట. అభిమన్యుని మరణమునకై ఉత్తరవిచారము ధర్మభీమార్జునుల దుఃఖము. అర్జునుడభిమన్యుని మరణమునకు కారకుడైన సైంధవుని చంపెదనని ప్రతిజ్ఞచేయుట. సైంధవుడు దాగుట శ్రీకృష్ణమాయచే సూర్యుని కనబడకుండ జేయుట సైంధవుడు బయటకువచ్చుట అర్జునుడు బాణముచే సైంధవునిం జంపి సైంధవునితండ్రి హస్తమందు సైంధవుని శిరస్సుపడవేయుట. సైంధవునితండ్రి మరణించుట. కర్ణుడు యుద్ధభూమి కరుదెంచుట శల్యుడు మనసు విరుగమాటలం కర్ణుని నిందించి అర్జునుని పొగడుట కర్ణార్జునుల యుద్ధము. కర్ణుని రథము నేలకు క్రుంగుట. అర్జునుడు బాణముచే కర్ణుని గూల్చుట. దుర్యోధనుడు ఒంటరివాడై వైశంపాయనహ్రదమునందు దాగికొనుట పాండవులు వెదుకుచు బయటకు రప్పించి భీమునిచే గదాయుద్ధమున దుర్యోధనుని తొడలు విరుగగొట్టించుట. దుర్యోధనుని పరిభవము కృపాశ్వత్థామాదులు దుర్యోధనుని యోదార్చుట అశ్వత్థామ తన తండ్రియగు ద్రోణుని జంపినందుకు పాండవులను అర్ధరాత్రి చంపుట. గాంధారీ శాపము పాండవులు పట్టణప్రవేశము పట్టాభిషేకమండపము ధర్మజపట్టాభిషేకము మొదలగు విషయములతో నిండియున్నది. వెల 1—4—0

వలయువారు.—

కురుకూరి సుబ్బారావు బుక్‌సెల్లరు
భీమడోలు పశ్చిమగోదావరిజిల్లా.

14974